అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 26-12-2024

సంపుటి : 10 సంచిక : 357 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

యుద్ధాలు వద్దు..శాంతే ముద్దు



పోప్ ఫ్రాన్సిస్ క్రిస్మస్ సందేశం

వాటికన్ : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్ బుధవారం ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చారు. వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బాసిలికా బాల్కనీ నుంచి వేలాది మంది ప్రజలకు ఆయన సంప్రదాయ సందేశాన్ని అందిస్తూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావించారు. మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధానికి స్వస్తి చెప్పేందుకు రెండు దేశాలు చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. 'యుద్ధం కారణంగా అతలాకుతలమవుతున్న ఉక్రెయిన్‌లో...13లో



దేశంలోనే మెదక్ చర్చికి గుర్తింపు

ఆ స్ఫూర్తితోనే ఉపాధి హామీ చట్టం అమలు

- ఇందిరమ్మ ఇండ్లు దళిత, గిరిజన క్రిస్టియన్లకు అత్యధికం
- మెదక్ చర్చితో గొప్ప అనుబంధం...
- పీసీసీ ప్రెసిడెంట్‌గా వచ్చినప్పుడే చెప్పా సీఎం హోదాలో వస్తానని
- రూ.750 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఏడుపాయలలో ప్రత్యేక పూజలు..మెదక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

వందేండ్ల క్రితం ప్రఖ్యాత మందిరాన్ని నిర్మించడంలో భాగస్వామ్యమైన ప్రజలకు భోజనం పెట్టిన మెదక్ చర్చి దేశంలోనే గొప్పదిగా కీర్తించబడుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఉపాధి హామీ చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని అన్నారు. బుధవారం ఆయన మెదక్ జిల్లాలో పర్యటించారు. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, దామోదర రాజనర్సింహ్మా, ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలను సమర్పించి సీఎం ప్రత్యేక పూజలు చేశారు. రూ.750 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన అక్కడే శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మెదక్ చర్చి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ చర్చి పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వందేండ్ల చరిత్ర కలిగిన మెదక్ చర్చి దేశంలోనే గొప్ప దేవాలయంగా పరిఢవిల్లుతోందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమన్నారు. చర్చి ఖ్యాతిని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. మెదక్ చర్చితో తనకు గొప్ప అనుబంధముందన్నారు. టీపీసీసీ ప్రెసిడెంట్ అయ్యాక ఇక్కడికి వచ్చానని... ఏడాదయ్యాక సీఎం హోదాలో తిరిగి చర్చికి వస్తానని అప్పుడే భక్తులకు మాట ఇచ్చానని గుర్తు చేశారు. మెదక్ చర్చి వందేండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రభువు భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. పేదల ప్రభుత్వం ఉన్నప్పుడే ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దళిత, గిరిజన క్రిస్టియన్లకు అత్యధికంగా ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని హామీ ఇచ్చారు. హెల్త్, ఎడ్యుకేషన్ రంగాల్లో క్రిస్టియన్ మిషనరీలు చేస్తున్న సేవల మాదిరే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదల కోసం సంక్షేమ పథకాల్ని అమలు చేస్తోందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య సేవలందిస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 బోనస్, రూ.21 వేల కోట్ల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ అండగా ఉంటూ అభివృద్ధికి పాటు పడతారని భరోసా ఇచ్చారు.

రూ.750 కోట్లతో అభివృద్ధి పనులు

ఏడుపాయల దర్శనం సందర్భంగా రూ.750 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. మెదక్ ఇందిరా శక్తి భవన నిర్మాణానికి ...13లో

షరతుల పేరిట మోడీ సర్కార్ మొండిచెయ్యి

మూలకు చేరిన మూలధన రుణాలు

రూ.50 వేల కోట్లలో రాష్ట్రానికి ఒక్క పైసా విదల్చని కేంద్రం

- ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా వచ్చేనా?
- రాష్ట్ర ప్రభుత్వ ఎదురు చూపులు







నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్రం వివక్ష వల్ల రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి 'మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు'గా తయారైంది. అసలే పదేండ్ల అప్పులు, వాటి వడ్డీలు, కిస్తీలతో సతమతమవుతున్న రేవంత్ ప్రభుత్వానికి ...మోడీ సర్కారు తీరు మరిన్ని కష్టాలను తెచ్చిపెడుతోంది. బడ్జెట్‌లో నిధులు, గ్రాంట్లు, ఇతర ఆర్థిక సహాయాలకు సంబంధించి తెలంగాణకు రిక్తహస్తం చూపుతున్న కేంద్రం... ఇప్పుడు మూలధన పెట్టుబడి రుణాల (క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లోన్స్) విషయంలోనూ అదే రకమైన వివక్షను కొనసాగిస్తూ రాష్ట్రానికి ఒక్క పైసా విదల్చటం లేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25)లో గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకూ ఉన్న గణాంకాలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లోన్స్ కింద రాష్ట్రాలకు ఇచ్చే రుణాల కోసం 2024-25 బడ్జెట్‌లో కేంద్రం 1.50 లక్షల కోట్లను ప్రతిపాదించింది. ఇందులో ఇప్పటి వరకూ రూ.50,571 కోట్లను విడుదల చేశారు. వీటిని 23 రాష్ట్రాలకు పంపిణీ చేశారు. ఇందులో పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,616 కోట్లు, కర్నాటకకు 2,272 కోట్లు, మహారాష్ట్రకు రూ.2,617 కోట్లు దక్కగా, తెలంగాణకు మాత్రం ఒక్కపైసా ఇవ్వకపోవటం గమనార్హం.

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి సంక్లిష్టంగా ఉన్న ప్రస్తుత తరుణంలో ఇతోధికంగా సాయం చేయటం ద్వారా ఆదుకోవాల్సిన కేంద్రం, అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండటం విస్తుగొలిపే అంశం. ఒకవైపు బీఆర్ఎస్ ఏలుబడిలో చేసిన అప్పుల భారం, మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాల్సి రావటంతో ఖజానాపై పెను భారం పడుతోంది. ఈ తరుణంలో మూలధన రుణాల విషయంలోనూ కేంద్రం కొర్రీలేస్తుండటంతో ఏం చేయాలో అర్థం కావటం లేదని ఆర్థికశాఖ వర్గాలు వాపోతున్నాయి.

షరతులను అమలు చేసినా...

వాస్తవానికి క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లోన్స్ వల్ల రాష్ట్రాలకు అనేక ప్రయోజనాలున్నాయి. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల మాదిరిగా నిర్ణీత కాల వ్యవధిలో, ఎక్కువ వడ్డీతో వీటిని తిరిగి చెల్లించాల్సిన అవసరం ఉండదు. కేంద్రమే రుణాలను ఇస్తుంది కాబట్టి, గరిష్టంగా 50 ఏండ్ల కాల వ్యవధిలో రుణాలను చెల్లించుకునే వెసులుబాటుంది. నామమాత్రపు వడ్డీతో, అదీ పలు మినహాయింపులతో చెల్లించేందుకు అవకాశముండటంతో ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలపై భారం తగ్గుతుంది. ఇన్ని వెసులుబాట్లు ఉన్నాయి కాబట్టే... మూలధన రుణాల కోసం రాష్ట్రాలు ఆశతో ఎదురు చూస్తూ ఉంటాయి. అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ లోన్లు కావాలంటే తాను విధించిన షరతులను రాష్ట్రాలు విధిగా పాటించాలంటూ కేంద్రం గతంలో ఆదేశించింది. నిర్దేశించిన రంగాల్లో సంస్కరణలు ...5లో

ఉచ్చు బిగుస్తోంది

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసులో దాన కిషోర్ వాంగ్మూలం రికార్డు

దీని ఆధారంగానే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు?



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసుకు సంబంధించి రాష్ట్ర మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు నమోదు చేశారు. గతంలో ఫార్ములా-ఈ కార్ రేసింగ్ నిర్వహణకు సంబంధించి హెచ్ఎండీఏకు చెందిన ఐఓబీ ఖాతా నుంచి రూ.54.88 కోట్లను ఎఫ్ఈఓ విదేశీ కంపెనీకి బదిలీ చేశారంటూ ఇందులో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగిందని దాన కిషోర్.. ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఈనెల 19న గత ప్రభుత్వంలోని మునిసిపల్ వ్యవహారాల మంత్రి కేటీఆర్, అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్ అరవింద్‌కుమార్, హెచ్ఎండీఏ సీఈఓ బీఎల్ఎన్ రెడ్డిల పైన ఏసీబీ అధికారులు నాలుగు సెక్షన్ల కింద కేసులను నమోదు చేసిన ...13లో

అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు

ప్రజాస్వామ్యానికి ప్రమాదం

30న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి : వామపక్షపార్టీల విజ్ఞప్తి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర హౌంశాఖా మంత్రి అమిత్‌షా రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని బుధవారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నాయి. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అత్యుత్తమ పదివిలో ఉండి చట్టాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన అమిత్‌షా, అన్ని వర్గాల ప్రజల కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన అంబేద్కర్‌ను కించపరిచే, అగౌరవ పరిచే వ్యాఖ్యలు చేయడం ఆయన హౌదాకు తగదని ఆపార్టీల నేతలతుహితవు పలికారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పోటు సూర్యం, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకిరాములు, ఎస్‌యూసీఐ(సీ) రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ మురహరి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి బీ సురేందర్‌రెడ్డి, సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న ఈ మేరకు బుధవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలు దేశ ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేననీ, ఈ వ్యాఖ్యలపై ఇప్పటికీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పందించలేదని ఆక్షేపించారు. అమిత్‌షా తక్షణమే ...13లో

కజకిస్థాన్‌లో కుప్పకూలిన విమానం



38 మంది మృతి

పక్షి ఢీకొనటం వల్లే ప్రమాదమా..?

బాకు : కజకిస్థాన్ లో ఘోర ప్రమాదం జరిగింది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఓ ప్రయాణికుల విమానం అక్టౌ సమీపంలో కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో 38 మంది చనిపోయినట్టు అధికారవర్గాలు తెలిపాయి. ప్రమాద సమయంలో విమానంలో 67 మంది...13లో

సేంద్రీయ సేద్యంతో చరిత్ర సృష్టించారు



- సేంద్రీయ సాగు రైతులతో ఉప రాష్ట్రపతి ఆత్మీయ సమ్మేళనం
- కొడిపల్లిలో కృషి విజ్ఞాన కేంద్రంలో గవర్నర్, రాష్ట్రమంత్రితో కలిసి పర్యటన
- తునికి చిన్న గ్రామం కాదు..
- నాకు మార్గదర్శకం : జగదీప్ ధన్కర్

వివరాలు 13లో



పుస్తకాల జాతర

తరలొస్తున్న యువత

- నచ్చిన పుస్తకాల కోసం స్టాళ్లలో శోధన
- కథలు, పజిల్స్ పుస్తకాలపై చిన్నారుల ఆసక్తి
- అందుబాటులో అన్ని రకాల పుస్తకాలు
- సందడిగా హైదరాబాద్ బుక్‌ఫెయిర్
- స్ఫూర్తినిచ్చేలా నచ్చిన, మెచ్చిన పుస్తక పరిచయం
- ప్రముఖుల సందర్శనతో పెరుగుతున్న క్రేజ్
- వచ్చే నాలుగు రోజులు మరింత రద్దీ


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ బుక్ ఫెయిర్ 37వ జాతీయ పుస్తక ప్రదర్శన వేలాది మంది సందర్శకులతో జాతరను తలపిస్తోంది. పుస్తకాలతోటలో నచ్చిన బుక్కుల కోసం యువత శోధించడం అడుగడుగునా కనిపించింది. 'చిరిగిన చొక్కా అయిన తొడుక్కోగానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో' అన్న కందుకూరి వీరేశలింగం మహనీయుడి మాటల్ని ఆదర్శంగా తీసుకున్నారో...సమాజంలో వృత్తిపరంగానూ, ఆర్థికపరంగానూ, ఆరోగ్యపరంగానూ వస్తున్న మార్పుల నేపథ్యంలో ఒంటరి జీవన ప్రయాణంలో పుస్తకం తోడు ఉండాలనుకున్నారో ఏమోగానీ ఈ ఏడాది బుక్‌ఫెయిర్‌లో యువత హడావిడి ఎక్కువగా ఉంది. 'నాకు ఆ స్టోరీ బుక్ కొనివాల్సిందే..ఆ పజిల్ కిట్టు ఇప్పించాల్సిందే' అంటూ పిల్లల మారాం..ఆసక్తితో అడుగుతున్నారని తల్లిదండ్రులు కొనివ్వడం ద్వారా కొత్తతరం పుస్తక ప్రియులను, సృజనశీలురులను తయారు చేయడానికి మార్గం చూపే దిక్సూచిగా బుక్‌ఫెయిర్ మారింది. నచ్చిన పుస్తకాలను ఒక పండుగ వాతావరణంలో కొనిపించడంలో బుక్‌ఫెయిర్ విజయవంతమైంది. నవలలు, కథలు, కవితలు, కథల పుస్తకాలు, పోటీ పరీక్షల పుస్తకాలు, ఆధ్యాత్మిక, విప్లవ రచనలు, వ్యవసాయంలో మెళకులపై పుస్తకాలు, ఇలా ...3లో

ఇక రూపాయి పోటు..

అధిక ధరలకు ఆజ్యం | కరెన్సీ రికార్డ్ పతనంతో ప్రజలపై భారాలు

విశ్వగురుగా చెప్పుకొంటున్న ప్రధాని నరేంద్ర మోడీ హయంలో ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ రికార్డ్ పతనాన్ని చవి చూస్తోంది. చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరిపై ప్రత్యక్షంగా.. పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9 పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. వరుస పతనంతో రూపాయి చరిత్రలోనే అత్యంత పేలవ ప్రదర్శనను కనబర్చుతోంది. గడిచిన ఐదేండ్లలో ఈ కరెన్సీ 20 శాతం పైగా పడిపోయింది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అనాలోచిత ఆర్థిక విధానాలతో దేశంలో ఇప్పటికే అధిక ధరలు బెంబేలెత్తిస్తున్న తరుణంలో కరెన్సీ క్షీణత ద్రవ్యోల్బణానికి మరింత ఆజ్యం పోయనుందని హెచ్చరిస్తున్నారు. హెచ్చు ధరలతో ప్రజల ఆదాయం పడిపోనుంది. వస్తువులకు డిమాండ్ తగ్గనుంది.. అంతిమంగా ఇది తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారి తీయనుంది.



- ఎలక్ట్రానిక్, వాహన ఉత్పత్తులు మరింత ప్రియం
- విదేశీ విద్యా, ప్రయాణం కష్టమే
- చమురు మంటే..
- ఐదేండ్లలో రూపీ 20 శాతం పతనం

నవ తెలంగాణ - బిజినెస్ డెస్క్

డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని దీంతో డాలర్లకు డిమాండ్ పెరిగి రూపాయి విలువను మరింత బలహీనపరుస్తుందని ఫారెక్స్ ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో మళ్లీ సుంకాల యుద్ధం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగానే వినపడుతున్నాయి. ఫలితంగా ముందు జాగ్రత్తగా డాలర్ల కొనుగోళ్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు. దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు రూపాయి పరిస్థితుల్ని మరింత దిగజార్చుతున్నాయి. ట్రంప్ గెలుపొందినప్పటి నుంచి డాలర్‌కు డిమాండ్ పెరగడంతో గడిచిన మూడు నెలల్లోనే ఆర్‌బిఐ వద్ద విదేశీ మారకం నిల్వలు 50 బిలియన్ డాలర్లు తరిగిపోయాయి.

దేశీయ కరెన్సీ వరుస పతనం వల్ల ముఖ్యంగా దిగుమతి ఉత్పత్తులు భారంగా మారనున్నాయి. విదేశీ విద్యా, అంతర్జాతీయ ప్రయాణాలు. వాహనాలు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, చమురు, బంగారం, వంటనూనెలు, పప్పు దినుసులు తదితరాల ధరలు మరింత పెరుగుతాయి. విదేశాల్లో చదువుకునే భారతీయ విద్యార్థులు విద్యా, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది. అదానీ కోసం కేంద్రం భారీగా బొగ్గు దిగుమతులకు అనుమతిస్తోన్న విషయం తెలిసిందే. ఈ రంగానికి అధికంగా చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ఆ బొగ్గుతో ఉత్పత్తి చేసిన విద్యుత్ భారం కానుంది. దేశం మొత్తం చమురు వినియోగంలో 85 శాతం దిగుమతుల నుంచి సమకూర్చుకుంటున్నదే.. చమురు దిగుమతులపై భారీగా చెల్లింపులు జరుగుతున్నాయి. దీంతో ...13లో



ఆర్బీఐ ఖజానా.. కేంద్రం భోజ్యం

- ఆర్థిక నిపుణుల అంచనాకు మించి నిధుల మళ్లింపు
- ఈ ఏడాది బంపర్ డివిడెండ్
- 2023-24కుగాను రూ.2.1 లక్షల కోట్లు
- గతం కంటే 140 శాతం అదనం

13లో..

బిజినెస్

కొత్త నియామకాలు 21 శాతం పతనం

- ఏడు నెలల కనిష్టానికి ఉద్యోగ కల్పన
- ఈపీఎఫ్‌ఓ వెల్లడి



న్యూఢిల్లీ : దేశంలో ఉద్యోగ కల్పన అమాంతం పడిపోయిందని స్వయంగా ప్రభుత్వ సంస్థల గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో సంఘటిత రంగంలో కొత్త నియామకాలు 20.8 శాతం క్షీణించి 7.50 లక్షలకు క్షీణించాయని ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంస్థ ఇపిఎఫ్‌ఒ తన నెలవారి డేటాలో వెల్లడించింది. ఇంతక్రితం సెప్టెంబర్‌లో కొత్తగా 9.47 లక్షల నియామకాలు జరిగాయి. అక్టోబర్‌లో ఉపాధి కల్పన భారీగా తగ్గి.. ఏడు నెలల కనిష్టానికి చేరింది. ఇందులోని మొత్తం చందాదారుల్లో 18-25 ఏండ్ల వయస్సు వారు 4,38,700 మందితో 58.5 శాతంగా ఉన్నారు. ఈ వయస్సు వారి నియామకాలు సెప్టెంబర్‌లో 5,67,700 మందితో 59.94 శాతంగా నమోదయ్యింది. సాధారణంగా ఈ వయస్సులో ఉన్న చందాదారులు కార్మిక మార్కెట్‌లో ఫ్రెషర్లుగా ఉండటంతో, నియామకాల పటిష్టతను ప్రతిబింబిస్తుంది. ఈ వర్గంలో ఉద్యోగ కల్పన క్షీణించడం ఆర్థిక వ్యవస్థలో బలహీనతలు, ప్రభుత్వాల విఫల పాలనకు అద్దం పడుతోంది. కొత్తగా ఉద్యోగంలో చేరిన వారిలో 2.09 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం అవకాశాల్లో మహిళల వాటా 27.9 శాతంగా ఉంది. సంఘటిత రంగంలో ఉద్యోగంలో చేరుతున్న వారిలో యువతే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని, అందులో తొలిసారి ఉద్యోగంలో చేరిన వారే ఎక్కువని ఈపీఎఫ్‌ఓ గణంకాలు పేర్కొన్నాయి. అక్టోబర్‌లో నికరంగా చందాదారుల సంఖ్య 5 శాతం తగ్గి 13.4 లక్షలకు పరిమితం కాగా.. ఇంతక్రితం సెప్టెంబర్‌లో 14.1 లక్షలుగా నమోదయ్యింది. అక్టోబర్ నెలలో ఈపీఎఫ్‌ఓ ను వీడి మళ్లీ చేరిన వారి సంఖ్య 12.90 లక్షలుగా ఉంది. కొత్త చందాదారుల సంఖ్య, తిరిగి ఈపీఎఫ్‌ఓ లో చేరిన వారి సంఖ్య, నిష్క్రమించిన వారి సంఖ్యను పరిగణనలోకి తీసుకుని నికర నియామకాలను లెక్కిస్తారు. అత్యధికంగా మహరాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఢిల్లీ, హర్యానా, తెలంగాణ, గుజరాత్ రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో చందాదారులు నమోదయ్యారు. అక్టోబర్‌లో ఎక్కువ ఉపాధి కల్పించిన వాటిలో రోడ్డు మోటార్ ట్రాన్స్‌పోర్ట్, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రయివేటు బ్యాంకు రంగాలు ముందు వరుసలో ఉన్నాయి. దేశంలో పెట్టుబడులు పడిపోవడం ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపిస్తోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఉద్యోగ కల్పనలో తగ్గుదల ఆర్థిక వ్యవస్థలో బలహీనతలకు నిదర్శనమని అభిప్రాయపడుతున్నారు.

బజాజ్ ఫిన్‌సర్వ్ నుంచి ఇఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్

న్యూఢిల్లీ : బజాజ్ ఫిన్‌సర్వ్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా బజాజ్ ఫిన్‌సర్వ్ ఇఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ ఒపెన్ ఎండెడ్ ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్‌లో సెక్షన్80సి కింద ఆదాయపు పన్ను ఆదాను పొందవచ్చని తెలిపింది. ఈ కొత్త ఫండ్ సబ్‌స్క్రిప్షన్ తెరిచామని.. జనవరి 22తో ముగియనుందని ఆ సంస్థ పేర్కొంది. దీంతో పన్ను ఆదా, సంపదను పోగు చేసుకోవడానికి వీలు కల్పిస్తుందని పేర్కొంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.500గా నిర్ణయించింది.

హైదరాబాద్ నివాస అమ్మకాల్లో 12 శాతం తగ్గుదల

- నవంబర్‌లో 5,516 యూనిట్ల విక్రయం
- నైట్‌ఫ్రాంక్ ఇండియా రిపోర్ట్

నవ తెలంగాణ -హైదరాబాద్

నగరంలో నివాస అమ్మకాలు భారీగా తగ్గాయి. ఈ ఏడాది నవంబర్‌లో నివాస రిజిస్ట్రేషన్లు 12 శాతం తగ్గి 5,516 యూనిట్లుగా నమోదయ్యాయని నైట్‌ఫ్రాంక్ ఇండియా మంగళవారం ఓ రిపోర్ట్‌లో తెలిపింది. గతేడాది ఇదే నెలలో 6,268 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. గడిచిన అక్టోబర్ నెల అమ్మకాలు 5,894 యూనిట్లతో పోల్చినా 6 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. విలువ పరంగా ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన నవంబర్‌లో 7 శాతం తగ్గి రూ.3,495 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో రూ.3,741 కోట్ల విలువ చేసే అమ్మకాలు జరిగాయి. ఈ రిపోర్ట్‌లో హైదరాబాద్, మెడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లోని ప్రాంతాలను పరిగణలోకి తీసుకుంది. కాగా.. రూ.1 కోటి పైబడిన విలువ చేసే ప్రాపర్టీల రిజిస్ట్రేషన్లు మాత్రం 12 శాతం నుంచి 14 శాతం వాటాకు పెరగడం విశేషం.

తప్పును సవరించండి

- బీఎస్ఎన్ఎల్‌కు మాజీ ఎంపీ వినోద్ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెల్‌ఫోన్లలో సైబర్ నేరాల అప్రమత్తత పేరుతో వస్తున్న రింగ్‌టోన్లను సవరిం చాలని బీఆర్ఎస్ మాజీ ఎంపీ బి.వినోద్‌కుమార్ బీఎస్ఎన్ఎల్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం బీఎస్ఎన్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్‌కు లేఖ రాశారు. ఇటీవల కాలంలో మొబైల్ నెట్‌వర్క్‌లు ప్రకృతి విపత్తులు మొదలగు వాటి నుంచి ప్రజలను జాగృత పరిచేందుకు రింగ్ టోన్లలో విలువైన సూచనలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇటీవల వినిపిస్తున్న రింగ్‌టోన్ వివాదాస్పదంగా ఉందని అన్నారు. "మీకు పోలీసులు, న్యాయమూర్తులు వీడియో కాల్స్ చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడవచ్చు, అలాంటి కాల్స్ మీకేమైనా వస్తే వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం ఇవ్వండి' అంటూ వినిపిస్తోందని అన్నారు. న్యాయమూర్తులు, పోలీస్ అధికారులను కించపరిచే విధంగా ఉన్న తప్పుడు సమాచారాన్ని సరిచేయాలని కోరారు.

టీఎస్‌యూఈఈయూ జెన్‌కో నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ జెన్‌కోలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వరరావు తెలిపారు. జెన్‌కో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా అంకిరెడ్డి నర్సింహారావు (కేటీపీఎస్) ప్రధాన కార్యదర్శిగా చిలువేరు మల్లయ్య (కేటీపీపీ), ఉపాధ్యక్షులుగా సీహెచ్ సుబ్బారెడ్డి (కేటీపీఎస్), పీ వీరస్వామి(శ్రీశైలం హైడల్), జాయింట్ సెక్రటరీలుగా కే కిరణ్ (కేటీపీపీ), నేతగాని రాజు (కేటీపీఎస్), టీ వెంకటేశ్వర్లు (కేటీపీఎస్), ఏ శివశంకర్‌రెడ్డి (శ్రీశైలం హైడల్), ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఇనుగాల కుమార్ (కేటీపీపీ), కే సత్యనారాయణ (శ్రీశైలం హైడల్), కోశాధికారిగా ఎన్ నవ్యశ్రీ (విద్యుత్ సౌధ) ఎన్నికయ్యారు. త్వరలో యాజమాన్యాన్ని కలిసి పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి, విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరతామని తెలిపారు.

ఎస్సై ఆత్మహత్య..?

మహిళా కానిస్టేబుల్ తో కలిసి చెరువులో దూకినట్టు సమాచారం

నవతెలంగాణ - నిజామాబాద్ డెస్క్

కామారెడ్డి చెరువులో ఎస్సై దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం. మహిళా కానిస్టేబుల్ తో కలిసి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నారని, వీరితోపాటు మరో వ్యక్తి సైతం దూకినట్టు తెలిసింది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువులో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కాగా ఎస్పీ సింధు శర్మ, పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని గజ ఈతగాళ్ల తో గాలింపు చర్యలు చేపడుతున్నారు. భిక్కనూర్ ఎస్సై సాయికుమార్ తో పాటు బీబీ పేట్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న శ్రుతి, మరో కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ ముగ్గురు చెరువులో దూకినట్టు సమాచారం. చెరువు వద్ద ఎస్సై కారు గుర్తించిన పోలీసులు. అదేవిధంగా వారి సెల్‌ఫోన్‌లు, చెప్పులు చెరువు వద్ద ఉన్నాయి. ఆత్మహత్య గల కారణాలను పోలీసులు విచారణ చేపడుతున్నట్టు సమాచారం.







పాప్‌కార్న్‌పై జీఎస్టీనా..?

న్యూఢిల్లీ : జీఎస్టీ కౌన్సిల్ 55వ మీటింగ్‌లో పాప్‌కార్న్‌పై మూడు రకాల పన్ను వేయడంతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై సోషల్ మీడియాలో నెటిజన్లు విరుచుకుపడుతున్నారు. ఇది క్రిస్మస్ సందర్భాన్ని పురస్కరించుకుని 'మేరీ క్రిస్మస్ శాంటా బ్రింగ్స్ గిఫ్ట్' టైటిల్‌తో నెట్టింట చర్చకు దారి తీసింది. 'జింగిల్ టాక్స్, జింగిల్ టాక్స్. క్రిస్మస్‌కి 28 శాతం జీఎస్టీ కట్టి హార్థిక్ శుభకమ్నాయే' అంటూ

నెట్టింట మీమ్స్

మరో నెటిజన్ పోస్టు చేశారు. 'అంటీ లూటింగ్ హస్ అండ్ భక్స్ ఆర్ హ్యాపీ విత్ దట్' అంటూ ఇంకో నెటిజన్ సెటైర్ వేశారు. ప్యాక్ చేస్తే ఒకలా.. చేయకపోతే మరోలా.. షుగర్ కలిస్తే అధిక ట్యాక్స్ అంటూ వేర్వేరు ట్యాక్సులు వేయడంపై పలువురు పోస్టులు పెట్టారు.

సినీ పరిశ్రమ ఏపీకి వెళ్లాలని కాంగ్రెస్ కోరుకుంటున్నది

- రాహుల్ పంచతీర్థాలు తిరగాలి
- కిషన్ రెడ్డి జాతీయ అధ్యక్షుడయితే సంతోషమే : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ నుంచి తెలుగు సినీ పరిశ్రమ ఏపీకి వెళ్లిపోవాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. అంబేద్కర్‌కు కాంగ్రెస్ చేసిన పాపాలు పోవాలంటే రాహుల్‌గాంధీ పంచతీర్థాలు తిరగాలని సూచించారు. అవి ఎక్కడున్నాయో ఆయనకు తెలుసా అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్టీఆర్ ఘాట్ వద్ద కొత్తగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించాలని డిమాండ్ చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో ఆయన మీడియాతో చిట్‌చాట్ చేశారు. అంబేద్కర్ విగ్రహం కేసీఆర్ ఏర్పాటు చేశారని అక్కడకు పోకపోవడం సరిగాద న్నారు. ఆ విగ్రహం ప్రజల డబ్బులతో పెట్టింది కాదా? అని ప్రశ్నించారు.అల్లు అర్జున్‌పై సీఎం స్థాయిలో అసెంబ్లీలో మాట్లాడిన అవసరం లేదన్నారు.

దాని వెనుకున్న మత లబేంటో సీఎం బయటపెట్టాలని సంజయ్ డిమాండ్ చేశారు. సినీ పరిశ్రమ ఏపీకి వెళ్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వస్తుందని ప్రచారం జరుగుతోందని మీడియా ప్రతి నిధులు అడిగిన ప్రశ్నపై స్పందిస్తూ..కిషన్ రెడ్డి జాతీయ అధ్యక్షులైతే సంతోషమేనని చెప్పారు.

పార్లమెంట్ సాక్షిగా.. నిప్పంటించుకుని ఆత్మాహత్యాయత్నం

- 95 శాతం గాయాలతో విషమ పరిస్థితి



న్యూఢిల్లీ : ఏం కష్టమెచ్చిందో ఏమో.. ఒక వ్యక్తి ఏకంగా పార్లమెంట్ ముందే నిప్పు అంటించుకుని ఆత్యాహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు, రైల్వే పోలీసులు అతన్ని ఆస్పత్రికి తరలించారు. 95 శాతం గాయాలైన అతని పరిస్థితి విషమంగా ఉందని రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి వైద్యులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో పార్లమెంట్‌కు ఎదురుగా ఉండే రైల్వే భవన్ సమీపంలోని పార్క్‌లో నిప్పు అంటించుకుని పార్లమెంట్ వైపు పరుగులు తీస్తుండగా ఇతన్ని రక్షించారు. ఆస్పత్రికి తరలించారు.

బాధితుడి వద్ద పాక్షికంగా కాలిపోయిన రెండు పేజీల సూసైడ్ నోట్‌ను గుర్తించారు. ఉత్తరప్రదేశ్‌లోని భాగ్‌పట్‌కు చెందిన జితేంద్రగా బాధితుడ్ని గుర్తించారు. కుటుంబ సమస్యలతో ఈ దారుణానికి పాల్పడినట్టు భావిస్తున్నారు. ప్రస్తుతం పార్లమంట్ సమావేశాలు జరగడం లేదు. శీతాకాల సమావేశాలు ఈ నెల 20తో ముగిసాయి.

సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఒప్పందం

- ఆమోదించిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ

ఐక్యరాజ్య సమితి : సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించే యత్నాల్లో భాగంగా ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ మంగళవారం ఒక ఒప్పందాన్ని ఆమోదించింది. ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల మధ్య గత 20ఏళ్లలో కుదిరిన మొదటి అంతర్జాతీయ క్రిమినల్ జస్టిస్ ఒప్పందమిది. చట్టబద్ధంగా కట్టుబడి వుండే ఈ ఒప్పందం సమాచారం, కమ్యూనికేషన్ సాంకేతికతలను దుర్వినియోగం చేయడం వల్ల తలెత్తే గణనీయమైన ముప్పులను గుర్తించింది. సమాచార సాంకేతికతను దుర్వినియోగం చేయడంతో అనూహ్యమైన రీతిలో, విస్తృత పరిధిలో, చాలా వేగంగా నేర కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయని ఒప్పందం పేర్కొంది. ఇటువంటి నేరాలు ప్రభుత్వాలపై, సంస్థలపై, వ్యక్తులపై కలగచేసే ప్రతికూల ప్రభావాలను ప్రముఖంగా పేర్కొంది. తీవ్రవాదం, మానవ అక్రమ రవాణా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు వంటి వాటి నుండి రక్షించడంపై ప్రధానంగా దృష్టి పెట్టింది. సైబర్ నేరాల బాధితులు పెరిగిపోతున్నారని ఈ ఒప్పంద పత్రం ఆందోళన వ్యక్తం చేసింది. సభ్య దేశాల మధ్య అవసరమైన సాంకేతిక సహకారం అందించుకోవాల్సిన, సహకరించుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది. వచ్చే ఏడాది హనోయ్‌లో జరిగే కార్యక్రమంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి. 90రోజుల్లోగా అమల్లోకి వస్తుందని యుఎన్ పత్రికా ప్రకటన పేర్కొంది. సురక్షితమైన సైబర్ స్పేస్‌ను ఈ ఒప్పందం పెంపొందిస్తుందని, అన్ని దేశాలు ఇందులో చేరాలని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి గుటెరస్ పిలుపిచ్చారు.

ధన్యవాదాలతో సరి

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన
- ప్రత్యేక సాయం చేయండి
- ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులతో భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో ధన్యవాదాలతో సరిపెట్టుకున్నారు. బుధవారం ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్, కుమార స్వామిలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి మద్దతుగా నిలిచారని తెలిపారు. ప్రధాని నివాసంలో ఆయనతో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. 45 నిమిషాల పాటు జరిగిన ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, ఆర్థిక అంశాలు, సమస్యలు వంటి అంశాలపై చర్చించారు. పోలవరం, అమరావతి పనులు మళ్లీ ప్రారంభించిన విషయాన్ని ప్రధాని మోడికి వివరించారు. పనులు వేగంగా సాగేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఏపీకి కీలకమైన ఆ రెండు ప్రాజెక్టులు గాడిన పెట్టడానికి ఆర్థిక సాయం చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. 94 కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి గత ప్రభుత్వం నిధులు దారి మళ్లించిన విషయాన్ని, దానివల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో 74 పథకాలను తిరిగి ప్రారంభించామని అన్నారుఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని ప్రధాని మోడీకి సీఎం చంద్రబాబు వివరించారు. ఆ ప్రాజెక్టుకు అవసరమైన ముడి ఖనిజం సరఫరా అయ్యేలా చేడాలని ప్రధానిని కోరారు.

నిరుద్యోగులపై పన్ను భారం తగదు

ఉద్యోగ దరఖాస్తులపై కేంద్రం జీఎస్టీని ఉపసంహరించుకోవాలి : డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులపై పన్నుల భారాలు మోపడం తగదనీ, ఉద్యోగ నియామకాల దరఖాస్తులపై జీఎస్టీని వసూలు చేయడాన్ని ఉపసంహరించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరింది. ఈ మేరకు డీవైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చాతకాని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక దరఖాస్తు ఫారాలపై జీఎస్టీని వసూలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అన్ని వస్తువులపైన పన్నుల భారాలను మోపుతున్న కేంద్ర ప్రభుత్వం ఆఖరికి నిరుద్యోగ యువతను కూడా వదలట్లేదని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిపిస్తున్నారనీ, కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉద్యోగాలకు దూరం చేసేవిధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడం, అప్పుడప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లపై దరఖాస్తులకు జీఎస్టీని విధించడం దుర్మార్గమని తెలిపారు. అగ్నివీర్‌తో సహా మిగిలిన ఉద్యోగ నియామకాల దరఖాస్తు ఫారాలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నదని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కళ్యాణ్ సింగ్ సూపర్ స్పెషాలిటీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లోని పలు ఉద్యోగ ఖాళీల భర్తీకి జారీ చేసిన నోటిఫికేషన్ దరఖాస్తు ఫీజుతోపాటు దానిపై 18 శాతం జీఎస్టీని చెల్లించాలంటూ నోటిఫికేషన్ జారీ చేసిందని వివరించారు. అందులో అన్ రిజర్వ్‌డ్, ఓబీసీ కేటగిరీల వారికి రూ.1000, ఎస్సీ/ ఎస్టీలకు రూ.600 దరఖాస్తు ఫీజు ఉండగా దానిపై 18 శాతం జీఎస్టీ కట్టాలని ఉందని తెలిపారు. నిరుద్యోగ యువతపై అదనపు భారాలు మోపిన జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలనీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలంటే 18 శాతం జీఎస్టీని విధించడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఇందిరా హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ

దేశం మొత్తాన్ని ఆమె జైలుగా మార్చారు :కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తన హయాంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వాజ్ పేయి జయంతిని నిర్వహించారు. బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి బీజేపీ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో కిషన్‌రెడ్డితో పాటు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా వాజ్‌పేయి జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. బతికున్నన్ని రోజులు అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని విమర్శించారు. నేటి యువతకు వాజ్ పేయి జీవితం ఆదర్శమన్నారు. పాస్ పోర్టు సులభంగా వచ్చేలా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కొనియాడారు. ఐక్యరాజ్యసమితిలో మొదటిసారిగా హిందీలో ప్రసంగించి భారతదేశ ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న రాహుల్ గాంధీ మాత్రం విదేశాలకు వెళ్లి భారతదేశంపై విషం కక్కుతున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషన్, న్యాయస్థానాలు, రక్షణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన మాట్లాడుతున్నారన్నారు. రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ..ప్రస్తుతం రాజకీయాల్లో నాయకులు ఎప్పటికప్పుడు రంగులు మారుస్తున్నారని విమర్శించారు. వాజ్‌పేయి విలువలతో కూడిన ఒక అజాత శత్రువు అని కొనియాడారు. రాజకీయాల కంటే దేశమే ముఖ్యమని నమ్మిన వ్యక్తి అని కీర్తించారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను అవమానిపరిచిన కాంగ్రెస్ ఇవాళ రాజ్యాంగంపై మొసలి కన్నీరు కారుస్తోందని చురకలంటించారు. రాబోయే రోజుల్లో రేవంత్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

వాజ్‌పేయిలాగే పీవీని కూడా గౌరవించాం : మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని, ప్రజాస్వామ్య విలువలను హత్యచేసిందని మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ విమర్శించారు. వాజ్ పేయికి పీవీ నరసింహారావుతో ఉన్న పరస్పర గౌరవం వెలకట్టలేనిదన్నారు. వాజ్‌పేయినిలాగే పీవీని కూడా బీజేపీ గౌరవిస్తున్నదని చెప్పారు. కార్గిల్‌యుద్ధం సమయంలో వాజ్‌పేయి పోషించిన పాత్రను వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి భారతదేశం అణ్వస్త్ర దేశంగా గుర్తింపు పొంది ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని గుర్తుచేశారు. 370 ఆర్టికల్ రద్దును బీజేపీ అగ్రనేతలు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ, వాజ్ పేయి సంకల్పిస్తే.. మోడీ దాన్ని పూర్తిచేశారన్నారు.

ఎలా బయటపడదాం?

- అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలపై పక్షాల భేటీలో చర్చ
- ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలి : ఎన్డీఏ పక్షాలకు అమిత్ షా నిర్దేశం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఈ అంశం నుంచి ఎలా బయటపడదామని ఎన్డీఏ పక్షాలు సమాలోచన చేశాయి. సమావేశంలో బీహార్‌లోని జేడీయూ, హెచ్ఏఎం వంటి పార్టీలు అమిత్ షాను బహిరంగంగా ప్రశ్నించకపోయినా, లోలోపల మాత్రం విముఖత వ్యక్తం చేశాయి. అయితే ఈ అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని ఎన్డీఏ పక్షాలను అమిత్ షా నిర్దేశించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, టీడీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జేడీయూ నేత, కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ అధ్యక్షురాలు, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నాయకుడు జితన్ రామ్ మాంఝీ, రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భరత్ ధర్మ జనసేన అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లి తదితరులు పాల్గొన్నారు. రాజకీయ వ్యూహాల చుట్టూ చర్చలు జరిగినట్టు తెలుస్తోంది. ఎన్డీఏలో సమన్వయాన్ని బలోపేతం చేయడంపై కూడా చర్చలు జరిగాయి. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యల విషయంలో కాంగ్రెస్, ఇతర పార్టీలు చేస్తున్న ఆందోళన నుంచి బయటపడాలని, ప్రభుత్వ సానుకూల విధానాలు, చొరవలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని ఎన్డీఏ నాయకులకు అమిత్ షా సూచించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్లమెంటు ఉభయ సభలలో రాజ్యాంగ దినోత్సవం రోజున జరిగిన నిర్మాణాత్మక చర్చల ప్రాముఖ్యతను ఈ సమావేశం నొక్కిచెప్పింది. వాజ్‌పేయి జయంతి సందర్భంగా భవిష్యత్ సమావేశాలను ఏర్పాటు చేయడంతో ఆయన వారసత్వాన్ని స్మరించుకోవాలని కూటమి నిర్ణయించింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలో ఏ విధంగా ముందుకు తీసుకుని వెళ్లాలనే అంశాలపై చర్చించినట్టు సమాచారం. ఈ సమావేశంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్, వక్ఫ్ బోర్డ్ అంశాలు చర్చకు రాలేదని నేతలు పేర్కొన్నారు.

కేజీబీవీలకు ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను విరమించుకోవాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగులు, సీఆర్టీల సమస్యలను పరిష్కరించాలి
- సమ్మె విరమణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి : టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సమ్మె చేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయుల స్థానంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను ప్రభుత్వం విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత పదిహేడు రోజులుగా సమ్మె చేస్తున్న కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో అత్యధికంగా శ్రమదోపిడీకి గురౌతున్నది ఈ ఉద్యోగులేనని తెలిపారు. చేస్తున్న పనికి సమానమైన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం వారు పనిచేస్తున్న పోస్టు మూల వేతనం ఇవ్వాలని మాత్రమే వారు కోరుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలనీ, మొదటి పీఆర్సీ సిఫారసు మేరకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సెలవులు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. న్యాయమైన సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదనీ, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోవటం లేదని వారు ఆవేదన చెందుతున్నారని వివరించారు. ఆ క్రమంలోనే ఉద్యోగులు స్వచ్ఛందంగా నిరవధిక సమ్మెకు దిగారని గుర్తు చేశారు. కేజీబీవీ, యూఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల్లో పిల్లలకు విద్యాబోధన కుంటుపడిందని తెలిపారు. శుక్రవారం నుంచి సమ్మెను ఉధృతం చేస్తామని వారు ప్రకటించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా చర్చలు జరిపి, సమస్యలు పరిష్కరించి సమ్మె విరమణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

బాలికను వెంటాడి.. లైంగికదాడికి యత్నం

- నలుగురు నిందితులపై పోక్సో కేసు, అరెస్ట్

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఓ బాలికను నలుగురు యువకులు వెంబడించి లైంగికదాడికి యత్నించిన ఘటన హైదరాబాద్ బోరబండలో వెలుగుచూసింది. బోరబండ సీఐ వీరశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన 17 ఏండ్ల బాలిక బోరబండలోని దగ్గరి బంధువుల వద్ద ఉంటూ మాదాపూర్‌లోని ఒక హోటల్‌లో వంట మనిషిగా పనిచేస్తోంది. మంగళవారం వేతనం కోసం మాదాపూర్‌కు హోటల్‌కు వెళ్ళింది. తిరిగి అక్కడి నుంచి బోరబండ వచ్చే క్రమంలో అదే హోటల్‌లో కుక్‌గా పనిచేసే బీహార్‌కు చెందిన 18 ఏండ్ల యువకుడితో కలిసి రాత్రి 10:40 గంటలకు ఆటో ఎక్కింది. ఆటో బోరబండ వస్తుండగా దారిలో సంత ప్రాంతం వద్ద నలుగురు యువకులు ఆటోను అడ్డగించారు. వారిలో ఇద్దరు ఆటో ఎక్కారు. ఒకడు బాలికను వేధిస్తూ అసభ్యంగా ప్రవర్తించాడు. మిగతావారు బైక్‌పై ఆటోను వెంబడించారు. ఇది గమనించిన యువకుడు, ఆటో డ్రైవర్ హెచ్చరించినప్పటికీ లెక్కచేయలేదు. ఆటో డ్రైవర్‌పై దాడి చేశాడు. అయినా ఆటోడ్రైవర్ బాలికను ఇంటి వద్ద దింపి వెళ్లిపోయాడు. అయినా నిందితులు ఇంట్లోకి చొరబడి బాలికను వేధించసాగారు. బంధువులు 100 నెంబర్‌కు ఫోన్ చేయడంతో బోరబండ పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై బిఎన్ఎస్ పోక్సో యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రెండు బైకులు, ఒక కత్తి, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బాలిక నుంచి వివరాలు రికార్డు చేయడం కోసం భరోసా కేంద్రానికి తరలించినట్టు సీఐ తెలిపారు.

XILINX ఇండియా టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నమోదిత కార్యాలయం: అక్షేప్ బ్లాక్ 2ఏ &2బి, పార్సెల్-4, అంతస్తు15, రాయదుర్గ్, సలార్‌పురియా సత్వ నాలెడ్జ్ సిటీ, సర్వే నెం.83/1, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500081

కంపెనీ షేర్ క్యాపిటల్ తగ్గింపు నోటీసు
(కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 66 ప్రకారం సి.పి.నెం.21/66/హెచ్‌బిడి/2024)

గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్టీ), హైదరాబాద్ బెంచ్ దీని డిసెంబరు 4, 2024 నాటి ఉత్తర్వు ఆధారంగా, దిగువ పేర్కొన్న మినిట్స్‌ను ఆమోదించడం ద్వారా 'షేర్ క్యాపిటల్ తగ్గింపు'ను ఆమోదించింది:

-XILINX ఇండియా టెక్నాలజీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్, ఇక నుంచి రూ.5,00,00,000/- (రూపాయలు ఐదు కోట్లు) ఒక్కొక్కటి రూ.10 (పది రూపాయలు) 50,00,000 (యాభై లక్షలు) ఈక్విటీ షేర్‌లుగా విభజించబడింది, రూ.20,31,93,640/- (రూపాయలు ఇరవైకోట్ల ముప్పైఒక లక్షల తొంభైమూడువేల ఆరు వందల నలభై మాత్రమే) ఒక్కొక్కటి రూ.10 (పది రూపాయలు) 2,03, 19,364 (రెండు కోట్ల మూడులక్షల పంతొమ్మిది వేల మూడు వందల అరవై నాలుగు) ఈక్విటీ షేర్లుగా విభజించబడింది. ఈ నిమిషంలో నమోదు చేయబడినటేదీ నాటికి ఒక్కొక్కటి రూ.10(పది రూపాయలు) 50,00,000(యాభై లక్షలు) ఈక్విటీ షేర్లు జారీ చేయబడ్డాయి మరియు అవి పూర్తిగా చెల్లించబడినట్లు పరిగణించబడతాయి మరియు మిగిలిన ఒక్కొక్కటి 10 (పది రూపాయలు) 1,53,19,364 (ఒక కోటి యాభై-మూడు లక్షల పంతొమ్మిది వేల మూడు వందల అరవై నాలుగు) ఈక్విటీ షేర్లు ఆరిపోయినవి.

తేది.4 డిసెంబర్, 2024నాటి ఉత్తర్వు ఆధారంగా సి.పి.నెం.21/66/హెచ్‌బిడి/2024లోని ఆమోదించిన ఎన్‌సిఎల్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రకటన ప్రచురించబడింది.
తేదీ: 26.12.2024

సం/-
రవి గణపతిరామన్,
డైరెక్టర్
(డిఐఎన్: 10064989)



మనుస్మృతి మానవాళికి మరణం లాంటిది

- ప్రమాదాన్ని ముందే పసిగట్టిన అంబేద్కర్
- ఆయనను కించపరిచిన అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించాలి : వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, ప్రొఫెసర్ రతన్‌లాల్
- మనుస్మృతి ప్రతుల దహనం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మనుస్మృతి మానవాళికి మరణం లాంటిదని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ అన్నారు. దీని ప్రమాదాన్ని అంబేద్కర్ ముందే గుర్తించారని, అందుకనే 1927 డిసెంబర్ 25న మనుస్మృతి ప్రతులను దహనం చేశారని తెలిపారు. డిసెంబర్ 25న దేశ వ్యాప్తంగా మనుస్మృతి దహనం కార్యక్రమం సందర్భంగా బుధవారం నాడిక్కడ జరిగిన సభలో వ్యకాస జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, ప్రొఫెసర్ రతన్‌లాల్ ప్రసంగించారు. ఆనాడే అంబేద్కర్ మనుస్మృతి, కుల వ్యవస్థను చట్టబద్ధత చేసిన అత్యంత ప్రమాదకర అంశాన్ని గుర్తించార్నారు. మనుస్మృతి సామాజిక తరగతులకే కాదని, మొత్తం సమాజ వినాశనానికే దారి తీస్తుందని పేర్కొన్నారు. 97 ఏండ్ల క్రితం మనుస్మృతిని దహనం చేసి దాని ప్రమాదాన్ని ముందు తరాలు మేల్కొనేటట్టు చేశారన్నారు. అందుకే రాజ్యాంగంలో లౌకికతత్యం, సామాజిక న్యాయం బలోపేతం, అంటరానితనం నిషేధానికి ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. మహిళల సమానత్వాన్ని కోరుకున్నారని, ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. మతోన్మాదాన్ని ఆయన జీవితాంతం వ్యతిరేకించారని, మైనార్టీ మతోన్మాదానికీ కూడా మద్దతు ఇవ్వలేదని అన్నారు. అయితే మైనార్టీల రక్షణకు రాజ్యాంగంలో చర్యలు పొందిపరిచారని తెలిపారు. ప్రస్తుత రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని ముందుకు తెస్తున్నారని, అమిత్ షా ఇటీవల అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలే అందుకు నిదర్శనమని అన్నారు. ఆర్ఎస్ఎస్, హిందుత్వ వాదులు రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నాయని దుయ్యబట్టారు. అందుకు అంబేద్కర్ అడ్డుగా ఉన్నారని, బరితెగించిన అమిత్ షా నిండు సభలో అంబేద్కర్‌ని అవమానించారని విమర్శించారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను మంత్రివర్గం నుంచి తొలగించేవరకు పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎంఎం నేత నత్తు ప్రసాద్, ఏఐఎడబ్ల్యుయూ నేత విక్రమ్ సింగ్, ఏఐకెఎస్ నేత కృష్ణ ప్రసాద్, బీకేఎంయూ నేత నిర్మల్ తదితరులు పాల్గొన్నారు.

అక్కడ గౌరవం...ఇక్కడ ధ్వంసమా?

- ఇదో డ్రామా : మోడీపై మండిపడిన కేరళ బిషప్
- క్రిస్మస్ తొట్టిని వీహెచ్‌పీ కార్యకర్తలు ధ్వంసం చేయడంపై ఆగ్రహం



తిరువనంతపురం : కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా (సీబీసీఐ) న్యూఢిల్లీలో నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కావడాన్ని కేరళలోని మలంకర ఆర్థడాక్స్ సిరియన్ చర్చి సీనియర్ బిషప్ యుహానన్ మెలెటియస్ ఆక్షేపించారు. దీనిని ఆయన ఓ 'నాటకం'గా అభివర్ణించారు. వీహెచ్‌పీ కార్యకర్తలు పాలక్కడ్‌లో క్రిస్టమస్ తొట్టిని (క్రీస్తు జననాన్ని సూచించే చిహ్నం) ధ్వంసం చేసిన ఉదంతాన్ని ఆయన ప్రస్తావించారు. పాలక్కడ్‌లో క్రిస్టమస్ తొట్టిని ధ్వంసం చేసిన సమయంలోనే దేశ రాజధానిలో దానిని మోడీ గౌరవించారని, ఇది నాటకం కాక మరేమిటని ఎత్తిపొడిచారు. ఈ మేరకు ఆయన ఫేస్‌బుక్‌లో మోడీపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'అక్కడేమో బిషప్పులను సత్కరించారు. క్రిస్టమస్ తొట్లను గౌరవించారు. ఇక్కడేమో వాటిని ధ్వంసం చేశారు' అని మెలెటియస్ ఫేస్‌బుక్ పోస్టులో మండిపడ్డారు. అనంతరం ఆయన ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ సీబీసీఐ కార్యాలయానికి మోడీ వెళ్లడం ఓ డ్రామా అని వ్యాఖ్యానించారు. వీహెచ్‌పీ కార్యకర్తలు ఒక పాఠశాలలో క్రిస్టమస్ వేడుకలను అడ్డుకున్నారని, పాలక్కడ్ జిల్లాలోని మరో పాఠశాలలో క్రీస్తు జననానికి గుర్తుగా విద్యార్థులు ఏర్పాటు చేసిన తొట్టిని ధ్వంసం చేశారని ఆరోపించారు. కాగా ఈ ఘటనపై తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో వీహెచ్‌పీ పాలక్కడ్ జిల్లా కార్యదర్శి కె.అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి వి.సుషాసనన్, పంచాయతీ అధ్యక్షుడు కె.వెలయూధన్‌లను పోలీసులు అరెస్ట్ చేసి కస్టడీకి పంపారు.

దారిమళ్లుతున్న స్థానిక నిధులు

వినియోగంలో రాష్ట్రాల ఉదాశీనత

- విడుదలలోనూ జాప్యం
- కుంటుపడుతున్న అభివృద్ధి పనులు
- నిగ్గు తేల్చిన పార్లమెంటరీ కమిటీ



లోపించిన పారదర్శకత, జవాబుదారీతనం

న్యూఢిల్లీ : దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పంచాయతీరాజ్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న గ్రాంట్లను రాష్ట్రాలు సరిగా వినియోగించడం లేదు. గ్రాంట్ల నిర్వహణ, నిధుల వినియోగం, ఆర్థిక వివరాల సమర్పణ, రికార్డుల నిర్వహణ వంటి విషయాలలో అనేక లోపాలు కన్పిస్తున్నాయని పార్లమెంటరీ కమిటీ తేల్చింది. ఈ మేరకు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు నివేదిక అందజేసింది. కేంద్రం అందజేస్తున్న నిధులను రాష్ట్రాలు ప్రాధాన్యత లేని రంగాలకు దారిమళ్లిస్తున్నాయని, నిధుల వినియోగంలో పారదర్శకత లోపించిందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిపై ఏర్పాటు చేసిన స్టాండింగ్ కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. కమిటీ ఇటీవల తన నివేదికను పార్లమెంటుకు సమర్పించింది.

పదిహేనవ ఆర్థిక సంఘం (2021-26) సిఫార్సుల మేరకు పంచాయతీరాజ్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా కేంద్రం నుండి గ్రాంట్లు పొందుతున్నాయి. ఈ గ్రాంట్ల కాలపరిమితి 2026 మార్చి 31తో ముగుస్తుంది.

నిధులు వాడని రాష్ట్రాలు ఇవే

పంచాయతీరాజ్ సంస్థలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, వాటర్ రీసైక్లింగ్ వంటి మౌలిక సేవల కోసం కేంద్రం ఇస్తున్న గ్రాంట్లను ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, గుజరాత్, రాజస్థాన్, తమిళనాడు రాష్ట్రాలు ఉపయోగించలేదని కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలకా నేతృత్వంలోని కమిటీ గుర్తించింది. దేశంలో అత్యధికంగా 59,889 పంచాయతీరాజ్ సంస్థలు ఉన్న ఉత్తరప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల కోసం కేంద్రం విడుదల చేసిన గ్రాంట్లలో సుమారు 45 శాతం నిధులను ఖర్చు చేయలేదు (ఈ సంవత్సరం నవంబర్ 21 నాటికి).

'ఉత్తరప్రదేశ్ ప్రారంభ నిల్వ రూ.3,607.82 కోట్లు. అదనపు కేటాయింపు రూ.3,705.35 కోట్లు. దీంతో అందుబాటులో ఉన్న మొత్తం నిధులు రూ.7,313.17 కోట్లు. అయితే ఇందులో కేవలం రూ.4,030.53 కోట్లను మాత్రమే వినియోగించారు. రూ.3,282.65 కోట్లను ఉపయోగించలేదు' అని కమిటీ తెలిపింది. అదే విధంగా మహారాష్ట్రకు రూ.7,276.28 కోట్లు కేటాయిస్తే రూ.5,023.68 కోట్లు ఉపయోగించలేదు. మౌలిక అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు కేటాయించిన నిధులను సైతం అనేక రాష్ట్రాలు ఖర్చు చేయలేదు. మహారాష్ట్ర, తమిళనాడు, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వద్ద ఈ తరహా నిధులు రూ.1,900 కోట్ల నుండి రూ.3,643 కోట్ల వరకూ ఖర్చు పెట్టకుండా వాటి ఖజానాలో అలాగే ఉండిపోయాయి.

కేటాయించిన నిధులను సరిగా వినియోగించకపోవడం వల్ల సకాలంలో స్థానిక అభివృద్ధి పనులు చేపట్టడం సాధ్యపడడం లేదు. బలహీనమైన,

కమిటీ ఏం చెప్పింది?

తప్పుడు ప్రణాళికా వ్యవస్థలను కలిగిన రాష్ట్రాలు నిధులను సరిగా వినియోగించడం లేదు. ఫలితంగా కేటాయించిన నిధులలో అధిక భాగం ఆయా రాష్ట్రాల ఖజానాలలో మూలుగుతోంది. నిధుల కేటాయింపులో అసమానతలు, నిధుల విడుదలలో జాప్యం, నిధుల వినియోగంలో పారదర్శకత-జవాబుదారీతనం లోపించడం, ప్రాధాన్యేతర రంగాలపై దృష్టి సారించడం వంటి లోపాలను కమిటీ ఎత్తిచూపింది. మౌలిక సదుపాయాల కోసం కాకుండా ఇతర అవసరాలకు కేటాయించిన నిధులను మధ్యప్రదేశ్ ప్రభుత్వం సాధారణ పరిపాలనా ఖర్చులకు వెచ్చించింది. బీహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు ఈ తరహా నిధులను విడుదల చేయడంలో కేంద్రం నెలల తరబడి జాప్యం చేస్తోందని నివేదిక తెలిపింది.

తెలంగాణలోనూ...

మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఒడిషా, గుజరాత్ వంటి రాష్ట్రాలలో నిధుల వినియోగంలో పారదర్శకత కొరవడింది. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తెలంగాణలో నిధులను దారిమళ్లించడంపై కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ రాష్ట్రాలలో తాగునీరు, పారిశుధ్యం వంటి అత్యవసర సేవల కోసం కేటాయించిన నిధులను ఇతర ప్రయోజనాల కోసం వినియోగించారు. తెలంగాణలో జరిపిన తనిఖీలో 12,129 వ్యయ రికార్డులు సమర్పించలేదని తేలింది.

పుస్తకాల జాతర



(మొదటిపేజీ తరువాయి)

అన్ని రకాల రచనలు ఒకే చోటకు చేర్చి పుస్తక ప్రియులకు అందించడంలోనూ పుస్తక ప్రదర్శన సఫలీకృతమైంది. పుస్తకాలు అమ్మడం, కొనుక్కోవడం వరకే కాకుండా ఆత్మీయ పలకరింపులకు కేంద్రబిందువైంది. ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల్లో ఉండే కవులు, రచయితల ఆత్మీయ కలయికకు వేదికగా నిలుస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన క్రమంలో సెల్‌ఫోన్, కంప్యూటర్, వాట్సాప్, ఎక్స్, టెలిగ్రామ్ వంటి సోషల్‌మీడియా వేదికలకే పరిమితమవుతూ అలా చూసిపోదామని బుక్‌ఫెయిర్‌ను చూసిపోదామని వచ్చిన యువతలో పుస్తకం చదవకపోతే ఏదో కోల్పోతున్నామనే భావన కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఉద్యోగ, పని ఒత్తిళ్ల నుంచి తేరుకుని ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండటానికి సరైన మాత్ర పుస్తకం అనే విషయాన్ని గ్రహించి యువతీయుకులు పెద్ద ఎత్తున పుస్తకాలు కొనుగోలు చేస్తున్నారు. దానికి ప్రత్యక్ష ఉదహరణ సామాజిక చైతన్యం కల్పించే స్పార్టకస్, కమ్యూనిస్టు ప్రణాళిక, అమ్మ, దాశరథి, కాళోజీ రచనలు, మహనీయుల జీవిత చరిత్రలు, నవలా పుస్తకాలను యువత ఎక్కువ కొనుగోలుచేయడమే. ఢిల్లీ నుంచి వచ్చి ఇక్కడ ఏర్పాటు చేసిన వామపక్ష సాహిత్యకేంద్రంలో రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు పుస్తకాలు అమ్ముడు పోతున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అదే సమయంలో ఆధ్యాత్మిక స్టాళ్లల్లో పుస్తకాల అమ్మకాలు బాగానే కనిపించాయి. క్లాసు రూమ్ పుస్తకాలకే పరిమితం చేయడం వల్ల పిల్లల్లో వస్తున్న మానసిక రుగ్మతలు, సామాజిక స్పృహ లోపించడం వంటి పరిణామాల నేపథ్యంలో తమ పిల్లలను పఠన ప్రియులుగా మార్చాలనే ఉద్దేశంతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను బుక్‌ఫెయిర్‌కు తీసుకొచ్చి నచ్చిన పుస్తకాలను కొనిపిస్తున్నారు. పిల్లలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్న జాబితాలో కథల పుస్తకాలు, మహనీయుల జీవితచరిత్రలు, మానసిక ఉల్లాసం పొందేందుకు దోహదపడే పజిల్ గేమ్స్ కిట్స్ ఉంటున్నాయి. ఏసీ గదుల్లో బంధీ అయ్యి ఎంజాయ్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తారనే ప్రచారాన్ని తిప్పికొడుతూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైతం స్టాళ్లల్లో వేల రూపాయలు పెట్టి పుస్తకాలను కొనుగోలు చేయడం కనిపించింది.

స్ఫూర్తిదాయకంగా నచ్చిన..మెచ్చిన పుస్తక పరిచయం..ఆకట్టుకుంటున్న పిల్లల కళారూపాలు

రాజకీయ ప్రముఖులు, ఐఏఎస్ ఆఫీసర్లు, ప్రముఖ రచయితలు, కవులు ప్రతి రోజూ పది నిమిషాల చొప్పున తాము మెచ్చిన, తమను ప్రభావితం చేసిన పుస్తకాలను పరిచయం చేయడం స్ఫూర్తిదాయకంగా ఉంది. పదినిమిషాల్లో ఒక పుస్తకాన్ని పరిచయం చేయడం కత్తిమీద సాము లాంటిదే. కానీ, తమకున్న తక్కువ సమయంలో తమను పుస్తకాలు ఏవిధంగా ప్రభావితం చేసాయో చెబుతూ అంతిమంగా యువత మెదళ్లలో పుస్తకం ఒక విజ్ఞాన భాండాగారం అనే ముద్ర వేస్తున్నారు. బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో చిన్నపిల్లలు ప్రతిరోజూ ప్రదర్శిస్తున్న కళారూపాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. అదే సమయంలో యువ కళాకారులకు వేదికను అందించడంలో బుక్‌ఫెయిర్ ప్రయత్నం బాగుందనే చర్చ వినిపిస్తున్నది. అనేక మంది రచయితల పుస్తకాల ఆవిష్కరణలకు తోపుడుబండి సాధిక్ వేదిక నిలయమవుతున్నది. సెలబ్రిటిక్‌గా పుస్తకాన్ని ప్రమోట్ చేయడంలో బుక్‌ఫెయిర్ సక్సెస్ అయిందని చెప్పొచ్చు. మరో నాలుగు రోజులు పాటు సాగే పుస్తక ప్రదర్శనకు పెద్ద ఎత్తున పుస్తక ప్రియులు తరలివచ్చే అవకాశముంది.



నచ్చిన స్పార్టకస్ బుక్ దొరికింది
సాయి, సివిల్ ఇంజినీర్, కొదురుపాక, కరీంనగర్ జిల్లా


కొన్ని పుస్తకాల కోసం చాలా రోజుల నుంచి వెయిట్ చేస్తున్నా. అవి నాకు ఎక్కడా దొరకలేదు. మనస్సుకు నచ్చిన పుస్తకాలు దొరుకుతాయనే గట్టి నమ్మకంతో ఇక్కడకొచ్చా. నాకు నచ్చిన స్పార్టకస్ బుక్ దొరికింది. నాకు సంతృప్తి కలిగింది. మా ఫ్రెండ్ బాగుందని చెబితే ఇదిగో అమ్మడైరీలో కొన్ని పేజీలు పుస్తకాన్ని కొన్నా. ఈ బుక్‌ఫెయిర్ పుస్తకాలు కొనుక్కోవాలనుకునే వారికి గొప్ప అవకాశం.

పుస్తకం చదివితే రిలీఫ్ దొరుకుతుంది
రుషీత్, సాఫ్ట్‌వేర్, హైదరాబాద్



పుస్తకాలు చదవాలనే ఆసక్తి ఉన్నవారికి బుక్‌ఫెయిర్ మంచి అవకాశం. అన్ని పుస్తకాలు ఒకే దగ్గర దొరికే మంచి వేదిక ఇది. కేవలం బుక్స్ కొనడం కోసమే కుటుంబంతో కలిసి వచ్చా. ఈసారి రూ.2 వేలకుపైగా విలువైన పుస్తకాలు కొన్నా. మనస్సు బాగా లేనప్పుడు పుస్తకం చదివితే కాస్త రిలీఫ్ దొరుకుతుంది. రీఫ్రెష్ కావడానికి దోహదపడుతుంది.

'కంచలపై దేహం' పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన 'కంచలపై దేహం', 'తెలంగాణ తొలి తరం కథకులు, కథన రీతులు' పుస్తకాలను నవతెలంగాణ సంపాదకులు ఆర్.సుధాభాస్కర్, ప్రముఖ కవి, రచయిత ఏనుగు నర్సింహారెడ్డి హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో బుధవారం ఆవిష్కరించారు. నవతెలంగాణ బుక్‌హౌస్ సంపాదకులు కే ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ప్రముఖ రచయితలు రూప్‌కుమార్ డబ్బికర్, ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్, నవతెలంగాణ న్యూస్ ఎడిటర్ ఆర్ రమేశ్, మేనేజర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీపీఐ(ఎం) మణిపూర్ రాష్ట్ర కార్యదర్శిగా క్షేత్రమయుం శాంత



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో


సీపీఐ(ఎం) మణిపూర్ రాష్ట్ర కార్యదర్శిగా క్షేత్రమయుం శాంత ఎన్నికయ్యారు. 16 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నికయింది. సీపీఐ(ఎం) మణిపూర్ 20వ రాష్ట్ర మహాసభ ఇంఫాల్‌లో సీతారాం ఏచూరి మెమోరియల్ హాల్‌లో జరిగింది. ఈ మహాసభలో 52 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నేత 101 ఏండ్ల నింతౌజం టోంబా లాల్ జెండాను ఎగురవేశారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు విజ్జూ కృష్ణన్, సుప్రకాష్ తాలూక్దార్ పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి క్షేత్రమయం శాంతా రాజకీయ, నిర్మాణ నివేదికను ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై 11 మంది ప్రతినిధులు చర్చలో పాల్గొన్నారు. నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం 16 మంది సభ్యులతో రాష్ట్ర కమిటీ ఎన్నిక అయింది. రాష్ట్ర కార్యదర్శిగా తిరిగి క్షేత్రమయుం శాంత ఎన్నిక అయ్యారు. రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ, బెదిరింపులకు ప్రయత్నించినప్పటికీ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాష్ట్రంలో సాధారణ స్థితిని తీసుకురావడంలో కేంద్రం,రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయని మహాసభ పేర్కొంది. అంతర్గతంగా నిర్వాసితులైన నలుగురున్న కుటుంబానికి నెలకు రూ. 20 వేలు, రైతులకు పంట నష్టానికి పరిహారం ఇవ్వాలని తీర్మానాలను మహాసభ ఆమోదించింది. మణిపూర్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఎఎఫ్ఎస్‌పీఏని తిరిగి ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం ఆమోదించింది.

సీపీఐ(ఎం) పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శిగా ఎస్. రామచంద్రన్



సీపీఐ(ఎం) పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.రామచంద్రన్ ఎన్నికయ్యారు. పది మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికయింది. సీపీఐ(ఎం) పుదుచ్చేరి రాష్ట్ర 24వ మహాసభ పుదుచ్చేరిలోని సీతారాం ఏచూరి మెమోరియల్ హాల్‌లో జరిగింది. ఈ మహాసభకు ఎన్నికైన 223 మంది ప్రతిని ధులు హాజరయ్యారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు జి.రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. వామపక్ష, ప్రజాస్వామ్య కూటమి ఐక్య పోరాటంతో ఎన్ఆర్ కాంగ్రెస్-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఓడించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. బూర్జువా పార్టీల విధ్వంసక భావజాలాన్ని ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టు పోరాటమే ఏకైక ఆచరణీయ ప్రత్యామ్నా యమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలకు హాని చేస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అణచివేత పెరిగిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఆర్.రాజంగం రాజకీయ, నిర్మాణ నివేదికను మహాసభలో ప్రవేశపెట్టారు. 37 మంది ప్రతినిధులు చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం నూతన కమిటీ మహాసభ ఎన్నుకుంది. రాష్ట్ర నూతన కార్యదర్శిగా ఎస్. రామచంద్రన్‌తో పాటు 10 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకుంది.

సీపీఐ(ఎం) హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా సంజయ్ చౌహాన్



సీపీఐ(ఎం) హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా సంజయ్ చౌహాన్ ఎన్నికయ్యారు. 32 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా, తొమ్మిది మందితో రాష్ట్ర కార్యదర్శి వర్గం ఎన్నికయింది. సీపీఐ(ఎం) హిమాచల్‌ప్రదేశ్ 18వ రాష్ట్ర మహాసభ సిమ్లాలోని కలిబారి హాల్‌లో జరిగింది. సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు సుభాషిణి అలీ, తపన్ సేన్, ఎ. విజయ్ రాఘవన్, కేంద్ర కమిటీ సభ్యుడు విక్రమ్‌సింగ్ సహా సీనియర్ నేతలు ప్రసంగించారు. దేశంలో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య విభజన రేఖను గీసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని విమర్శించారు. దీన్ని తిప్పికొట్టేందుకు పార్టీ బలోపేతం, వామపక్ష ఐక్యత అవసరమని తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఆపిల్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని దుయ్యబట్టారు. ఆపిల్ మార్కెట్‌ను అదానీ హస్తగతం చేసుకున్నారని, అందుకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. మహాసభలో పార్టీ రాజకీయ, నిర్మాణ నివేదికను రాష్ట్ర కార్యదర్శి సంజయ్ చౌహాన్ ప్రవేశపెట్టారు. ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

తెంచుకుంటే తెగిపోతుందా..!

ఆత్మహత్యలకు కారణాలు అనేకం


- మూడు ముళ్లబంధం
- పెటాకుల్లా మారటానికి కారకులెవరు..?



న్యూఢిల్లీ : 'వివాహ సంబంధమైన సమస్యలతో ప్రతి సంవత్సరం సుమారు లక్ష మంది పురుషులు ఆత్మహత్య చేసుకుంటున్నారు'...బెంగళూరు టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య ఘటన తర్వాత పలు టీవీ ఛానల్స్ యాంకర్లు, పురుష హక్కుల కార్యకర్తలు సోషల్ మీడియాలో ఈ తరహాలో పుంఖానుపుంఖాలుగా పోస్టులు పెడుతున్నారు. సుభాష్ మరణం, ఆత్మహత్యకు ముందు ఆయన రాసిన లేఖలపై దేశవ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతోంది. దేశంలో లింగ వివక్ష చట్టాలు అమలవుతున్నాయని ఆరోపిస్తూ పురుష హక్కుల కార్యకర్తలు ప్రచారం మొదలెట్టారు. భర్త, అతని కుటుంబసభ్యుల క్రూరత్వంపై నమోదు చేసే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 85, సెక్షన్ 86లను వారు నిరసించారు. ఫెమినిజం, మహిళా సాధికారత అనేవి మితిమీరిపోయాయని ఆరోపించారు. అసలు మహిళల రక్షణ కోసం ప్రత్యేకించి చట్టాలే అవసరం లేదని వాదించారు.

అయితే ప్రభుత్వ గణాంకాలు వీరి వాదనతో ఏకీభవించడం లేదు. లైంగిక దాడులు, పని ప్రదేశంలో, వీధుల్లో జరుగుతున్న లైంగిక వేధింపులు, గృహ హింస...ఇలా ఏ విషయంలో చూసినప్పటికీ దేశంలో మహిళలపై హింస కొనసాగుతూనే ఉన్నదని గణాంకాలు స్పష్టంగా చెబుతున్నాయి. ఆత్మహత్యకు పాల్పడే వారు సామాజిక, సాంస్కృతిక, వ్యవస్థీకృత, ఆర్థిక పరిస్థితులతో ప్రభావితులవుతారు. అయినప్పటికీ ఆత్మహత్యలపై నివేదికలు అందజేసే జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) తరచుగా ఏదో ఒక కారణాన్ని మాత్రమే చూపుతుంటుంది. ఎన్‌సీఆర్‌బీ సమాచారాన్ని కూలంకషంగా పరిశీలిస్తే కీలక అంశాలు వెలుగు చూశాయి.

2015-22 మధ్యకాలంలో...అంటే ఎనిమిది సంవత్సరాలలో సగటున ఏటా 1,01,188 మంది పురుషులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే కాలంలో బలవన్మరణానికి పాల్పడిన మహిళల సంఖ్య ఏటా సగటున 43,314 మాత్రమే. అంటే ప్రతి లక్ష మంది పురుషులకు 14.2 మంది, ప్రతి లక్ష మంది మహిళలకు 6.6 మంది స్త్రీలు ఆత్మహత్య చేసుకున్నారు. పురుషులైనా, మహిళలైన ఆత్మహత్య చేసుకోవడానికి ప్రధాన కారణం కుటుంబ సమస్యలే. దేశంలో జరుగుతున్న ఆత్మహత్యల్లో 23.06 శాతం ఈ కోవలోనివే. అయితే 'కుటుంబ సమస్యలు' అంటే ఏమిటో ఎన్‌సీఆర్‌బీ స్పష్టమైన నిర్వచనం ఇవ్వలేదు. ఎవరికి వారు అర్థం చెప్పుకోవాల్సిందే. ఆత్మహత్యలకు దారి తీస్తున్న మరో ముఖ్య కారణం అనారోగ్యం. 23.05 శాతం ఆత్మహత్యలకు కారణం అనారోగ్యమే. వివాహ సంబంధమైన అంశాలు మూడో స్థానంలో ఉన్నాయి. ఆత్మహత్య చేసుకున్న పురుషుల్లో 3.28 శాతం, మహిళల్లో 9.66 శాతం మంది వివాహ సంబంధమైన సమస్యలతో తనువు చాలించారు. 'వివాహ సంబంధమైన అంశాల'ను ఎన్‌సీఆర్‌బీ ఐదు ఉప కేటగిరీలుగా విభజించింది. అవి...వివాహం కుదరకపోవడం, కట్నం వివాదాలు, వివాహేతర సంబంధాలు, విడాకులు, ఇతర కారణాలు. గత ఎనిమిది సంవత్సరాల కాలంలో వివాహ సంబంధమైన అంశాల కారణంగా 26,588 మంది పురుషులు, 33,480 మంది మహిళలు ప్రాణాలు తీసుకున్నారు.



కట్నానికి సంబంధించిన వివాదాల కారణంగా మహిళల్లో ఎక్కువ మంది అంటే 14,250 మంది ఆత్మహత్య చేసుకుంటే 10,119 మంది 'పెళ్లి కాని ప్రసాదు'లు బలవన్మరణానికి పూనుకున్నారు. అంటే అవివాహితులన్న మాట. 2015-22 మధ్య ఆత్మహత్య చేసుకున్న 8,09,506 మందిలో రైతులు, వ్యవసాయ కార్మికుల వాటా 10 శాతం (81,402). సామాజిక ఆర్థిక పరిస్థితులు, పంట నష్టాల కారణంగా అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకునే పురుషులు ఏ పద్ధతిని అనుసరిస్తారనే విషయంపై ఓ అధ్యయనం జరిగింది. వారు ఎక్కువగా హింసాత్మక, ప్రాణాంతక పద్ధతులు అనుసరిస్తారని ఆ అధ్యయనం తెలిపింది. మహిళలు అంతటి సాహసానికి ఒడికట్టరు. కాబట్టి వారిని ప్రాణాపాయ పరిస్థితులలో కూడా రక్షించే అవకాశం ఉంటుంది. కొందరు పురుషులు తీవ్ర చర్యలకు...అంటే రైలుకు ఎదురుగా నిలబడడం, తుపాకుల వంటి ఆయుధాలను వాడడం వంటివి చేస్తుంటారు. కాబట్టి వారికి కాపాడే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. మహిళలతో పోలిస్తే పురుషులు చాలా తక్కువ సంఖ్యలోనే నిద్రమాత్రలు ఉపయోగించడం, నీటిలో మునగడం, విషం తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. రైలుకు ఎదురుగా వెళ్లి ప్రాణాలు తీసుకుంటున్న వారిలో మహిళలు, పురుషులు 10:61 నిష్పత్తిలో ఉన్నారు. అదే విద్యుదాఘాతంతో ఆత్మహత్య చేసుకుంటున్న వారిలో ఈ నిష్పత్తి 10:35గా ఉంది. ఈ గణాంకాలను పరిశీలిస్తే మహిళల కంటే పురుషులే అత్యంత హింసాత్మక పద్ధతిలో ఆత్మహత్యలకు తలపడుతున్నారని అర్థమవుతోంది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 85 భర్త, అతని బంధువుల క్రూరత్వాన్ని గురించి చెబుతోంది.

సెక్షన్ 86 ఆ క్రూరత్వానికి సంబంధించిన నిర్దిష్ట చర్యను సూచిస్తుంది. భారతీయ న్యాయ సంహిత రాకముందు అమలులో ఉన్న ఐపీసీ 498-ఏ వివాహ సంబంధమైన హింస నుండి మహిళలకు రక్షణ కల్పించేది. ఈ సెక్షన్ కింద ప్రతి సంవత్సరం లక్షకు పైగా కేసులు నమోదయ్యాయి. 2022లో 1,40,019 కేసులు నమోదు కావడం గమనార్హం. అయితే ఈ తరహా కేసుల్లో శిక్షలు పడినవి కేవలం 15.7 శాతం మాత్రమే. ఈ నెల 13న సుప్రీంకోర్టు న్యాయవాది విశాల్ తివారీ అత్యున్నత న్యాయస్థానంలో ఓ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని వేశారు. వరకట్న చట్టాలు, గృహహింస శాసనాలు దుర్వినియోగం అవుతున్నాయని ఆయన ఆ పిటిషన్‌లో ఆరోపించారు. పురుషులపై తప్పుడు కేసులు పెడుతున్నారని తెలిపారు. అతుల్ సుభాష్ ఆత్మహత్యను ఆయన ఉటంకిస్తూ ఈ చట్టాలను అత్యవసరంగా సంస్కరించాల్సిన అవసరం ఉన్నదని కోరారు. మరి సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌పై ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

సంపాదకీయం

చైనాను కవ్విస్తున్న అమెరికా !



డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పదవీ బాధ్యతలు స్వీకరించేందుకు గడువు జనవరి 20వ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అమెరికా ప్రభుత్వం చైనాను రెచ్చగొట్టేందుకు పూనుకుంది. ఒక వైపు పశ్చిమాసియాలో ఎమెన్ మీద దాడులకు దిగుతూ అవసరమైతే ఇరాన్ సంగతి చూస్తామంటూ అమెరికా, ఇజ్రాయెల్ బెదిరింపులకు పాల్పడుతున్నాయి. మరోవైపు చైనాతో గిల్లికజ్జాలకు అమెరికా దిగింది. చైనా మిలిటరీ గురించి అతిశయోక్తులతో నివేదికలను రూపొందించి ఆ సాకుతో తిరుగుబాటు రాష్ట్రమైన తైవాన్‌కు మరిన్ని ఆయుధాలను అందించేందుకు పూనుకుంది. స్వంత చట్టం మేరకు తైవాన్‌లో ఇంధనం నింపుకొనే పేరుతో యుద్ధ విమానాల రాకపోకలకు రంగం సిద్ధం చేస్తున్నది. పక్కనే జపాన్, దక్షిణ కొరియాలో దాని సైనిక స్థావరాలు ఉండగా తైవాన్‌కు రావాలని చూడటం చైనా సహనాన్ని పరీక్షించటం తప్ప మరొకటి కాదు. ఈ పూర్వరంగంలోనే సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతలను కాపాడుకొనే తమ సత్తాను ఎవరూ తక్కువగా అంచనా వేయవద్దని చైనా బుధవారం నాడు హెచ్చరించింది. శాంతియుతంగా విలీనం కావాల్సిన తైవాన్ ప్రాంతాన్ని బెదిరింపులతో సంప్రదింపులకు వచ్చే విధంగా చైనా మిలిటరీని తీర్చిదిద్దుతున్నదని అమెరికా రక్షణశాఖ పెంటగన్ 2024నివేదికలో ఆరోపించింది. దాన్ని సాకుగా చూపి తైవాన్‌కు మరిన్ని ఆయుధాలు అందచేసేందుకు వేసిన ఎత్తుగడ ఇది. అమెరికా జాతీయ రక్షణ అధికార చట్టం ప్రకారం 2025 సంవత్సరంలో తైవాన్‌కు ఆయుధాలు అందించేందుకు గాను పెంటగన్ నివేదికలో చైనా ముప్పు అంటూ ప్రతికూల సమాచారాన్ని చొప్పించారని, తమ అంతర్గత వ్యవహారాల్లో మూడవ పక్ష జోక్యాన్ని సహించేది లేదని చైనా ప్రభుత్వంలోని తైవాన్ వ్యవహారాల శాఖ కార్యాలయం ప్రకటించింది.

> బ్రిటన్ పోర్చుగీసు కౌలు గడువు తీరిన తరువాత చైనాలో అంతర్భాగాలుగా మారిన హాంకాంగ్, మకావు దీవుల్లో మాదిరి తైవాన్‌లో కూడా 2049వరకు ఒకే దేశం రెండు వ్యవస్థలు ఉనికిలో ఉంటాయని చైనా చెబుతున్నది. శృతిమించి వేర్పాటుకు ప్రయత్నిస్తే అవసరమైతే బలప్రయోగం చేయాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేసింది. తైవాన్ సమస్యను అమెరికా తెగేదాకా లాగేందుకు చూస్తున్నది.

ప్రపంచంలో చైనా ఒకే ఒక్కటి ఉంది. తైవాన్ దానిలో భాగం. ఒకే చైనా అన్న అవగాహనను అంగీకరించిన అమెరికా ఆమేరకు తమతో కలసి గతంలో విడుదల చేసిన మూడు ప్రకటనలకు కట్టుబడి ఉండాలని చైనా డిమాండు. అమెరికా చర్యలు దాన్ని ఉల్లంఘించేవిగా ఉన్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం గురించి తప్పుడు సంకేతాలు పంపవద్దు, తైవాన్‌లో అధికారంలో ఉన్న పార్టీ అమెరికా అండచూసుకొని రెచ్చిపోతే తగిన ఫలితం అనుభవించాల్సి ఉంటుందని, విలీన చారిత్రక క్రమాన్ని ఆపలేరని కూడా చైనా హెచ్చరించింది. మిలిటరీని చూపి చైనీయులు బెదిరిస్తున్నారని దానికి ప్రతిగా తైవాన్‌తో కుదుర్చుకున్న రవాణా సేవల ఒప్పందం మేరకు అమెరికా మిలిటరీ విమానాలకు ఇంధనాన్ని తైవాన్‌లో నింపాలని కొందరు అమెరికన్ మిలిటరీ అధికారులు ప్రభుత్వాన్ని కోరారు. అంటే అవసరం లేకపోయినా ఆ సాకుతో తైవాన్‌కు యుద్ధ విమానాల రాకపోకలను నిర్వహించాలని చెప్పటమే. అమెరికా నివేదికల్లో రాసుకున్నదాని ప్రకారం 2022, 23 సంవత్సరాలలో పదిహేను వందల చైనా మిలిటరీ విమానాలు తైవాన్ ప్రాంత గగనతలంలో తిరిగాయట! అదే విధంగా అమెరికా కూడా తైవాన్ స్వాతంత్ర్యం కోరుతున్నవారికి భరోసాగా విమానాలను నడపాలని బహిరంగంగా కోరుతున్నారు. అలా గనక చేస్తే దాన్ని తమ దేశ మిలిటరీ, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంగా పరిగణిస్తామని చైనా స్పష్టం చేసింది.

కమ్యూనిస్టుల నాయకత్వంలో 1949లో ఏర్పడిన జన చైనా పాలనలో తైవాన్ ఎన్నడూ లేదని కొందరు తప్పుదారి పట్టించే వాదనలు చేస్తున్నారు. 1945లోనే చైనా భద్రతా మండలి శాశ్వత సభ్యదేశంగా ఉంది. కమ్యూనిస్టుల తిరుగుబాటు సమయంలో తైవాన్‌లో తిష్టవేసిన చైనా ప్రభుత్వానికే 1970దశకం వరకు ఐరాసలో గుర్తింపు కొనసాగించారు. తరువాత కమ్యూనిస్టు చైనాను అసలైన ప్రతినిధిగా పరిగణించి తైవాన్ కూడా దానిలో అంతర్భాగమే అని ఐరాస గుర్తించింది. అప్పటివరకు ప్రధాన భూభాగంతో సంబంధాలు లేవు గనుక పరస్పరం విశ్వాసం కల్పించి విలీన ప్రక్రియ జరపాలని నిర్ణయించారు. అయితే ఇన్ని దశాబ్దాలు గడచినా అలాంటి పరిస్థితి ఇంకా రాలేదంటూనే, మరోవైపు స్వతంత్ర తైవాన్ కోరుకొనే శక్తులను అమెరికా ఎగదోస్తున్నది. ఆయుధాలు ఇచ్చి తిరుగుబాటుకు సన్నద్ధం చేస్తున్నది. ఆ చర్యలను ఎప్పటికప్పుడు చైనా ఖండిస్తున్నది, శాంతియుతంగా విలీనానికి అనేక ప్రతిపాదనలు చేసింది. బ్రిటన్ పోర్చుగీసు కౌలు గడువు తీరిన తరువాత చైనాలో అంతర్భాగాలుగా మారిన హాంకాంగ్, మకావు దీవుల్లో మాదిరి తైవాన్‌లో కూడా 2049వరకు ఒకే దేశం రెండు వ్యవస్థలు ఉనికిలో ఉంటాయని చైనా చెబుతున్నది.శృతిమించి వేర్పాటుకు ప్రయత్నిస్తే అవసరమైతే బలప్రయోగం చేయాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేసింది. తైవాన్ సమస్యను అమెరికా తెగేదాకా లాగేందుకు చూస్తున్నది.

ప్రజలను శక్తివిహీనులుగా చేయడం..



ప్రభాత్ పట్నాయక్

అన్ని ఫాసిస్టు ప్రభుత్వాలూ ప్రజల్ని శక్తి విహీనులుగా చేయాలనే లక్ష్యంతో పని చేస్తాయి. మోడీ ప్రభుత్వం కూడా ఇందుకు మినహాయింపు కాదు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామాల్లో ప్రతీ ఇంటిలోనూ కనీసం ఒకరికి ఉపాధి కల్పించడానికి, అది ఒక ఏడాదిలో కనీసం 100 రోజులపాటు కల్పించడానికి గ్యారంటీ ఇచ్చింది. ఆ విధంగా ఎందరు కోరితే అందరికీ ఉపాధి కల్పించే పథకం. ఆ విధంగా ఒక పరిమితమైన అర్థంలో ఆ చట్టం ఉపాధి హక్కు కల్పించింది. అందరికీ ఉపాధి కల్పించకపోవచ్చు. ఏడాది పొడవునా ఉపాధి కల్పించలేక పోవచ్చు. అయినప్పటికీ పరిమితంగానైనా అది ఉపాధి హక్కు కల్పించింది. ఇది నయా ఉదారవాద విధానాలకు పొసగని ఒక హక్కు. కాని వామపక్షాల మద్దతు మీద కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఆధారపడక తప్పని పరిస్థితుల్లో ఆ వామపక్షాలు తెచ్చిన ఒత్తిడి ఫలితంగా ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తెచ్చింది. అప్పటి నుంచీ ఏదో ఒక సాకుతో, ఏదో ఒక విధంగా ఆ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలు కొనసాగుతూనే వున్నాయి. ప్రస్తుతం ఫాసిస్టు బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో ఈ ప్రయత్నాలు తారాస్థాయికి చేరాయి. సాక్షాత్తూ ప్రధానమంత్రే ఈ పథకాన్ని వ్యతిరేకించారు.

చాలా ఇతర రాజకీయ పార్టీల మాదిరిగానే బీజేపీ కూడా మహిళల ఓట్లు కొల్లగొట్టడం కోసం వారికి నగదు బదిలీ చేయడాన్ని బలపరుస్తుంది. నిజానికి అటువంటి నగదు బదిలీలే ఇటీవల బీజేపీ కూటమి మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రధాన కారణం. అయితే, అదే బీజేపీ ఉపాధి హామీ పథకాన్ని మాత్రం దెబ్బ తీయడానికి పూనుకుంటోంది. ఈ రెండు పథకాలకూ మధ్య ఉన్న తేడా ఏమిటి? నగదు బదిలీ అనేది లబ్ధిదారుల పట్ల దయతో ఇచ్చేది. ఆ లబ్ధి పొందినవారు కృతజ్ఞతను చూపుతారు. అదే ఉపాధి హామీ పథకం అనేది ఒక హక్కు. దాని వలన లబ్ధి పొందినవారు తాము చేసిన పనికి ప్రతిఫలం పొందుతారు. అందుచేత వారు ఎవరి పట్లా కృతజ్ఞత చూపనవసరం లేదు. ఈ విధమైన హక్కు పౌరుల ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. ఇది బీజేపీకి ఎంతమాత్రమూ నచ్చదు. ఉపాధి హామీ పథకం ఒక విధమైన సాధికారతను కల్పిస్తుంది. అదే నగదు బదిలీ ఎటువంటి సాధికారతనూ కల్పించదు. ఆ నగదు బదిలీని ప్రభుత్వం తనకు తోచినప్పుడు నిలిపివేయవచ్చు. ప్రజల వద్ద ఏ అధికారమూ ఉండడం ఫాసిస్టు శక్తులకు ఎంతమాత్రమూ నచ్చదు. అందుకే ఇప్పుడు ఉపాధి హామీ పథకం మీద దాడి జరుగుతోంది.

ఈ దాడి అయిదు తరహాలుగా జరుగుతోంది. మొదటిది ప్రభుత్వం జాతీయ మొబైల్ పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయాలని పట్టుబడుతోంది. ఆ విధానం ప్రకారం పని చేసిన కూలీ తాము పని చేస్తున్న స్థలంలో పని చేస్తున్న సమయంలో తీసిన ఫోటోలను మొబైల్ ఫోనులో అప్‌లోడ్ చేయాలి. తాము ఆ రోజు పని చేసినట్టు రుజువు చూపడం కోసం ఈ విధంగా చేయాలని కేంద్రం ఆదేశిస్తోంది. అదే విధంగా ఆధార్ కార్డు ప్రాతిపదికన వేతనం చెల్లించే వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇందుకోసం కూలీల బ్యాంక్ అకౌంట్లను ఆధార్ కార్డులకు అనుసంధానం చేయాలి. ఈ రెండు పద్ధతులనూ పాటించడం కూలీలకు చాలా కష్టం. మన గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక ప్రాంతాలు ఇంటర్నెట్‌తో అనుసంధానం కాలేదు.



అందువలన చాలామంది కూలీలు చేసిన పనికి కూలీ పొందే అర్హతను కోల్పోతున్నారు. లిబ్ టెక్ ఇండియా అనే ఒక స్వచ్ఛంద సంస్థ సర్వే ప్రకారం ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్లు అనుసంధానం కానందువలన 6 కోట్ల 70 లక్షల మంది కూలీలు ఉపాధి హామీ పథకానికి అర్హత కోల్పోయారని న్యూస్‌క్లిక్‌లో వార్తా కథనం వచ్చింది.

రెండవది: ఉపాధి హామీ పథకానికి మంజూరు చేసిన నిధులు అవినీతి పాలయ్యాయని ఆరోపిస్తూ కొన్ని రాష్ట్రాలకు కేంద్రం ఉపాధిహామీ నిధులను విడుదల చేయకుండా తొక్కిపెడుతోంది. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలను కేంద్రం లక్ష్యంగా చేసుకుంది. పశ్చిమ బెంగాల్ ఆ విధంగానే ఒక ప్రధాన బాధిత రాష్ట్రంగా ఉంది. ఉపాధి హామీ పథకంలో అవినీతి చోటు చేసుకుంటే దానిని అరికట్టడానికి సోషల్ ఆడిట్ విధానం అనేది ఉంది. అటువంటి సోషల్ ఆడిట్‌ను రాష్ట్రాలు నిర్వహించడం లేదంటూ కేంద్రం రాష్ట్రాలను తప్పుబడుతోంది. ఐతే సోషల్ ఆడిట్ చేసే బృందాలకు వేతనాలను కేంద్రమే చెల్లించాలి. ఆ వేతనాలను కేంద్రం చాలా కాలం నుంచీ చెల్లించడం లేదు. ఒకవేళ వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వానిదే తప్పు అయినా అందుకు శిక్ష కూలీలకు విధించడం ఏ విధంగా సరైనది? ఉపాధి హామీ నిధులు మొత్తంగా కేంద్రమే భరించాలి. ఆ విధంగా చేయకుండా దీన్ని ఒక సాకుగా చూపించి పథకాన్ని నీరుకారుస్తోంది.

వేతన బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించకుండా నిలిపివేయడం మూడవ పద్ధతి. ఇటీవల ఢిల్లీలో ఉపాధి హామీ కూలీల నిరసన ప్రదర్శన జరిగింది. అక్కడకు వచ్చిన కూలీలు తమకు మూడేండ్ల క్రితం నాటి వేతనాలను ఇప్పుడు చెల్లించారంటూ వాపోయారు. చట్టం ప్రకారం ఒకవేళ కూలీలకు వేతనాల చెల్లింపులో జాప్యం జరిగితే అప్పుడు ఆ కూలీలకు పరిహారం చెల్లించాలని, ఒకవేళ కూలీలకు పని కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించాలని ఉంది. కాని ఇంతవరకూ పరిహారం కాని, నిరుద్యోగ భృతి కాని ఆ కూలీలకు చెల్లించలేదు. ఇది చట్టాన్ని దారుణంగా అతిక్రమించడమే. కాని ఆ అతిక్రమణకు ఇంతవరకూ ఎవరికీ శిక్ష పడనే లేదు. ఎప్పుడైతే వేతనాల చెల్లింపులో విపరీతమైన జాప్యం చోటుచేసుకుంటోందో అప్పుడు ఉపాధి హామీ పనుల పట్ల ఆ కూలీలలో విముఖత పెరుగుతుంది. తద్వారా ఆ పథకం దెబ్బతిని పోతుంది.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి సరిపడా నిధులను కేటాయించకపోవడం నాలుగో పద్ధతి. దాని కారణంగానే కూలీలకు సకాలంలో వేతనాలు అందడం లేదు. ఈ తప్పుడు పద్ధతి నిజానికి యుపిఎ-2 ప్రభుత్వం కాలంలోనే మొదలైంది. అప్పటి ఆర్థికమంత్రి పి.చిదంబరం ఎప్పుడూ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులే చేశారు. దానిని ప్రశ్నించినప్పుడు ఆ పథకం ఎటుదిరిగీ పనులు కోరినవారందరికీ పనులు కల్పించాల్సిందే కనుక బడ్జెట్‌లో కేటాయింపులు చేయకపోయినా, అవసరం మేరకు నిధులు విడుదల చేస్తామనంటూ సమాధానం చెప్పేవారు. ఇందులో ఉన్న ఇబ్బంది ఏమిటంటే, వేతనాలు చెల్లించాల్సి వచ్చేనాటికి నిధులు అయిపోతే మళ్లీ కేటాయించడానికి కొంత సమయం పడుతుంది. దాని కారణంగా వేతనాల చెల్లింపు ఆలస్యం అవుతుంది. దాని పర్యవసానంగా ఉపాధి హామీ పనులకు రావడానికి కూలీలు విముఖత చూపుతారు. ఆ విముఖతను సాకుగా చూపించి తర్వాతి ఏడాది బడ్జెట్‌లో నిధులకు మరింత ఎక్కువ కోతలు పెడతారు. ఈ తప్పుడు విధానాన్ని బీజేపీ పతాక స్థాయికి తీసుకుపోయింది.

2024-25లో ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో రూ.86వేల కోట్లు కేటాయించినట్టు చూపారు. చెల్లించవలసిన వేతన బకాయిలను అందులో నుంచి మినహాయిస్తే ఆ ఏడాది పనుల కోసం మిగిలేది సుమారు రూ.60వేల కోట్లు మాత్రమే. ఇది చాలా తక్కువ. దీని వలన ఈ ఏడాది చెల్లించవలసిన వేతన బకాయిలు ఇంకా ఎక్కువగా పేరుకుపోతాయి. ఇలా వేతన బకాయిలు పెరుగుతూ పోవడం వలన ఉపాధి హామీ పనుల కోసం సిద్ధపడే కూలీల సంఖ్య తగ్గిపోతోంది. కరోనా లాక్‌డౌన్ కాలంలో పట్టణాల నుండి కార్మికులు స్వగ్రామాలకు కాలినడకన తిరుగు ప్రయాణం కట్టారు. తమ తమ గ్రామాల్లో ఆ కాలంలో వారు ఉపాధి హామీ పనులకు పూనుకున్నారు. ఆ ఏడాది ఉపాధి హామీ పనుల కోసం విడుదల చేసిన నిధులు రూ.1,13,000 కోట్లు. ఆ విధంగా ఉపాధి హామీ పథకం వారికి ఆ కాలంలో ప్రాణాధారం అయింది. కోవిడ్ ముప్పు తొలగిపోయిన తర్వాత కూడా గ్రామాల నుండి పట్టణాలకు తిరిగి పోవడం అనేది జరగలేదు. అంటే ఇప్పుడు ఉపాధి హామీకి కోవిడ్ కాలంలో చెల్లించిన మొత్తానికి దరిదాపు సమానంగా కేటాయింపులు ఉండాలి. కాని అందులో సగం మాత్రమే (పాత బకాయిలు పోతే మిగిలినది రూ.60వేల కోట్లే) కేటాయించారు. అంటే ఉపాధి హామీ పనులు చేస్తే కూలీ డబ్బులు ఓ పట్టాన చెల్లించరు అన్న భావన కూలీలలో అంతకంతకూ బలపడేలా కేంద్రం కేటాయింపులు ఉంటున్నాయి. వాస్తవానికి ఉపాధి హామీ కూలీలు డిసెంబర్ 6న ఢిల్లీలో జరిపిన నిరసన కార్యక్రమంలో ఉపాధి హామీ పథకానికి ఏడాదికి రూ.2,50,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీనిని బట్టి ఈ పథకం ఆవశ్యకత ఎంతగా ఉందో స్పష్టం అవుతోంది.

> కరోనా లాక్‌డౌన్ కాలంలో పట్టణాల నుండి కార్మికులు స్వగ్రామాలకు కాలినడకన తిరుగు ప్రయాణం కట్టారు. తమ తమ గ్రామాల్లో ఆ కాలంలో వారు ఉపాధి హామీ పనులకు పూనుకున్నారు. ఆ ఏడాది ఉపాధి హామీ పనుల కోసం విడుదల చేసిన నిధులు రూ.1,13,000 కోట్లు. ఆ విధంగా ఉపాధి హామీ పథకం వారికి ఆ కాలంలో ప్రాణాధారం అయింది. కోవిడ్ ముప్పు తొలగిపోయిన తర్వాత కూడా గ్రామాల నుండి పట్టణాలకు తిరిగి పోవడం అనేది జరగలేదు. అంటే ఇప్పుడు ఉపాధి హామీకి కోవిడ్ కాలంలో చెల్లించిన మొత్తానికి దరిదాపు సమానంగా కేటాయింపులు ఉండాలి. కాని అందులో సగం మాత్రమే (పాత బకాయిలు పోతే మిగిలినది రూ.60వేల కోట్లే) కేటాయించారు. అంటే ఉపాధి హామీ పనులు చేస్తే కూలీ డబ్బులు ఓ పట్టాన చెల్లించరు అన్న భావన కూలీలలో అంతకంతకూ బలపడేలా కేంద్రం కేటాయింపులు ఉంటున్నాయి.

> కేంద్ర ప్రభుత్వమే నియమించిన నిపుణుల కమిటీ కూడా ఇటీవల ఉపాధి హామీలో కనీస వేతనం రూ.375 ఉండాలని సిఫార్సు చేసింది. కాని ఉపాధి హామీ కూలీ వేతనాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చాలా వ్యత్యాసాలతో ఉన్నాయి. ఎక్కడా రూ.375 చొప్పున చెల్లించడం లేదు. హర్యానా, కేరళ, కర్నాటక, పంజాబ్ రాష్ట్రాలలో మాత్రమే రోజు కూలీ ఉపాధి హామీలో రూ.300 కన్నా ఎక్కువ ఉంది. తక్కిన రాష్ట్రాలలో రూ. 200 నుంచి 300 మధ్య మాత్రమే ఉంది. ఈ అతి తక్కువ వేతనాలను సైతం నెలల తరబడి చెల్లించకుండా బకాయిలు పెడుతున్నారు. కూలీలు ఈ పథకం పట్ల విముఖత పెంచుకోడానికే ఇది దారి తీస్తోంది.


కూలీ రేట్లను ఎప్పటికప్పుడు సవరించకుండా అతి తక్కువ స్థాయిలోనే కొనసాగించడం ఐదవ పద్ధతి. గ్రామీణ ప్రాంతాల్లో కనీస స్థాయిలో అందవలసిన పౌష్టికాహారం 2200 కేలరీల శక్తిని ఇచ్చేది అయివుండాలని ప్లానింగ్ కమిషన్ నిర్ధారించింది. ఆ మేరకు ఒక వ్యక్తికి పౌష్టికాహారం అందాలంటే ఒక వ్యక్తికి కనీసం రూ.82 ఖర్చు అవుతుంది. ఒక ఇంట్లో సగటున అయిదుగురు వ్యక్తులు (భార్య, భర్త, ఇద్దరు పిల్లలు, ఒక వృద్ధులు) ఉంటారు. అంటే వారికి కనీస పౌష్టికాహారం అందాలంటే కనీసం రోజు వేతనం రూ.410 ఉండాలి. వాస్తవానికి అంతకన్నా కూడా ఎక్కువ ఉండాలి. ఎందుకంటే తిండి ఖర్చుతోబాటు విద్య, వైద్యం వంటి ఖర్చులు కూడా ఉంటాయి. వాటిని ప్రయివేటీకరించడం వలన ఆ ఖర్చులు సైతం బాగా పెరిగిపోయాయి.

ఈ కేంద్ర ప్రభుత్వమే నియమించిన నిపుణుల కమిటీ కూడా ఇటీవల ఉపాధి హామీలో కనీస వేతనం రూ.375 ఉండాలని సిఫార్సు చేసింది. కాని ఉపాధి హామీ కూలీ వేతనాలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా చాలా వ్యత్యాసాలతో ఉన్నాయి. ఎక్కడా రూ.375 చొప్పున చెల్లించడం లేదు. హర్యానా, కేరళ, కర్నాటక, పంజాబ్ రాష్ట్రాలలో మాత్రమే రోజు కూలీ ఉపాధి హామీలో రూ.300 కన్నా ఎక్కువ ఉంది.తక్కిన రాష్ట్రాలలో రూ. 200 నుంచి 300 మధ్య మాత్రమే ఉంది. ఈ అతి తక్కువ వేతనాలను సైతం నెలల తరబడి చెల్లించకుండా బకాయిలు పెడుతున్నారు. కూలీలు ఈ పథకం పట్ల విముఖత పెంచుకోడానికే ఇది దారి తీస్తోంది.

ఇన్ని విధాలుగా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం హక్కుల ప్రాతిపదికన అమలు జరగవలసిన ఒక పథకాన్ని దెబ్బ తీస్తోంది. స్వాతంత్ర్యానంతర కాలంలో చాలా ప్రభావవంతమైన ఒక చట్టం ద్వారా ఈ పథకం ఉనికిలోకి వచ్చింది. దానిని దెబ్బ తీసి ప్రజలు నగదు బదిలీల కోసం దేబిరించేటట్లు వారిని దిగజార్చుతోంది బిజెపి ప్రభుత్వం. ఫాసిస్టు శక్తులతో నిండిన ఒక ప్రభుత్వం నుంచి ఇంతకన్నా ఏం ఆశించగలం?

(స్వేచ్ఛానుసరణ)

'వెండితెర' వెలుగు శ్యామ్ బెనెగల్



మట్టి మనుషుల జీవిత గాథలతో వెండితెరకు కొత్త సొబగులు అద్దిన శ్యామ్ బెనెగల్ మరణంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో ఒక అధ్యాయం ముగిసింది. కమర్షియల్ హంగులతో ఆకాశపు హద్దులు దాటే బాలీవుడ్ చిత్రాలను నేలకు దించి సామాన్యుల చెంత నిలపడమే కాకుండా, వారి జీవితాలనే వెండి తెరకు నిలువెత్తు కాన్వాస్‌గా మలచిన ఘనత శ్యామ్ బెనెగల్‌ది! అంకుర్, నిశాంత్, మంథన్, భూమిక, సుస్మన్, మండి ఇలా చెప్పుకుంటూ పోతే సామాన్యుడికి పట్టం కట్టిన ఆయన సినిమాలు ఎన్నో! శ్యామ్ పూర్తి పేరు బెనెగళ్ల శ్యామసుందర రావు. కర్నాటకకు చెందిన ఆయన తండ్రి బెనెగళ్ల శ్రీధర్ హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. అలా తెలుగువాడైన శ్యామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. చిన్నతనం నుండి ఆయన సినిమాల మీద, సామాజిక సమస్యల మీద ఆసక్తి చూపేవారు. సినీరంగ ప్రవేశం తరువాత కూడా ఆయన సామాజిక సమస్యలనే తన కథా వస్తువులుగా మార్చుకున్నారు. జిలుగు వెలు గుల బాలీవుడ్ మాయాజాలానికి కొత్త గ్రామర్ నేర్పారు. మానవ సంబంధాల గాథలతో వెండితెరకు కొత్త గ్లామర్‌ను జోడించారు. అందుకే ఆయన సినిమాలు సామాజిక వివక్షలో కూరుకుపోయిన నిస్సహాయులకు గొంతుగా మారాయి. వాటిలో తెలంగాణ ఆత్మ కనిపించింది. అవి గుజరాత్ రైతుల గౌరవ పోరాట వేదికలయ్యాయి. మహిళల, దళితులతోపాటు ఎందరో బాధా సర్పద్రష్టుల గాథలకు దృశ్యరూపమయ్యాయి. వెరసి అసలు, సిసలు భారతీయతను ఆవిష్కరించాయి.

ఫ్రెంచ్, ఇటాలియన్ నియో రియలిస్టిక్ సినిమాలతో స్ఫూర్తి పొందిన శ్యామ్ బెనెగల్ భారతీయ గ్రామీణ జీవితాన్ని తన సినిమా సఅజనకు ఆలంబన చేసుకున్నారు. అప్పటివరకు దఅశ్యరూపం ఇవ్వడానికి ఎవరూ సాహసించని ఫ్యూడల్ వ్యవస్థ వికృత రూపాన్ని, నిర్బంధ వెట్టి చాకిరీని, కులరక్కసి వికృత కోరలను తనదైన శైలిలో శ్యామ్ సినిమాలుగా తీయడం కలకలం రేపింది. ఒక్కసారిగా సామాజిక వాస్తవికతను చర్చనీయాంశం చేసింది. అంకుర్ (1974) చిత్రం ద్వారా షబానా అజ్మీని ఆయన వెండితెరకు పరిచయం చేశారు. తెలంగాణలోని ఫ్యూడల్ పరిస్థితులు, దోఎడీపై తీసిన చిత్రమిది. సినిమా చిత్రీకరణ కూడా తెలంగాణ జిల్లాలోనే ఎక్కువ భాగం సాగింది. ఈ సినిమా జాతీయ ఉత్తమ ద్వితీయ చిత్రంగా ఎంపికైంది. షబానా అజ్మీకి ఉత్తమ నటి పురస్కారం దక్కింది. ఇలా అనంత్ నాగ్, నసీరుద్దీన్ షా, స్మితా పాటిల్, ఓంపురి, కుల్‌భూషణ్ ఖర్బందా, అమ్రీష్ పురి వంటి నటులను కూడా ఆయన తీర్చిదిద్దారు.

గుజరాత్‌లో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిన తీరు గురించి తీసిన సినిమా మంథన్ (1976). ఈ చిత్ర కథ విన్న గుజరాత్ రైతులు దాదాపు ఐదులక్షల మందితలో రెండు రూపాయల వంతున ఈ సినిమాకు పెట్టుబడి పెట్టారు. అలా అంతమంది రైతుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో రూపుదిద్దుకున్న సినిమా బహుశా ఇదొక్కటే కావచ్చు. భూమిక చిత్రంలో మహిళ యొక్క అంతర్గత కల్లోలాన్ని అనితరసాధ్యమన్న రీతిలో శ్యామ్ బెనెగల్ తెరకెక్కించారు. స్మితాపాటిల్‌కు ఈ చిత్రం ద్వారా తొలిసారి జాతీయ అవార్డు లభించింది. సుభాష్ చంద్రబోస్ గురించి 2005లో, బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహ్మాన్ గురించి 2023లో తీసిన సినిమాలు కూడా విమర్శకుల ప్రశంసలు పొందాయి. అదే ఆయన చివరి సినిమా! ఇలా 1970లలో ఆయన చేసిన సినీరంగ ప్రవేశం భారతీయ చలన చిత్ర చరిత్రలో కొత్త అధ్యాయాన్ని నెలకొల్పింది. అప్పటి నుండి సోమవారం సాయంత్రం కన్నుమూసేంత వరకు ఆయనది అదే ఒరవడి.

తనకు తొంభై ఏండ్లు వచ్చాయని, ఆరోగ్యంగానే ఉన్నానని, శరీరం, మనసు సహకరించినంత కాలం సినిమాలు తీయాలన్నదే తన కోరికని ఈ నెల 14వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా ఆయన చెప్పారు. ఈ మాటలు చెప్పి పది రోజులు గడవకుండానే మన మధ్య లేకుండా పోవడం బాధాకరం! అవినీతి, సనాతన ధర్మం, ఆధుని కత, మహిళా విముక్తి తదితర అంశాలను తన రచనలు, సినిమాల ద్వారా శ్యామ్ బెనెగల్ చర్చకు పెట్టి సమాంతర సినిమాకు గుర్తింపు తీసుకువచ్చారు. సమాజం పట్ల ఉన్న నిబద్ధతను ప్రతి సినిమాలోనూ చాటుకున్నారు. భారత చలన చిత్ర రంగానికి సరికొత్త దశను దిశను నిర్దేశించిన పురోగామిగా ఆయనను భావి తరాలు గుర్తుంచుకుంటాయి.

- ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

అంతరిస్తున్న 'దక్కన్' గొర్రెలు- ప్రభుత్వ బాధ్యత



కిల్లె గోపాల్
9490098760

దక్కన్ జాతి గొర్రెలపై పరిశోధన చేసి, ఆ జాతి అంతరించిపోకుండా పరిరక్షించాలన్న దూర దృష్టితోనే 1954లోనే రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి దగ్గరలోని బండమీదిపల్లిలో 353 ఎకరాల భూమిని కేటాయించి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా దక్కన్ జాతి గొర్రెలకు ప్రఖ్యాతి. తెలంగాణలోని వివిధ జిల్లాలో ఈ గొర్రెల జాతి ఉన్నప్పటికీ, సంఖ్యరీత్యా మహబూబ్ నగర్ జిల్లాలో ఎక్కువ. అదేవిధంగా వివిధ వ్యాధులకు సకాలంలో వైద్యమందక, రోగనిరోధక టీకాలు వేయక ప్రతి ఏడాది వేలాది గొర్రెలు చనిపోయేవి. ఇలా జరిగినప్పుడు ఈ జీవాలే జీవనాధారంగా ఉన్న గొల్ల, కురుమ కుటుంబాలు జీవనాధారం కోల్పోయి చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రధానంగా మహబూబ్‌నగర్‌లో సరైన మేత దొరకనందున తెలంగాణ, ఆంధ్రా ప్రాంతంలో వివిధ జిల్లాలకు వేలాదిమంది జీవాలను తీసుకొని వలస వెళ్లేవారు. నేటికీ వేలాదిమంది వలస జీవనం సాగిస్తున్నారు.

దక్కన్ జాతి గొర్రె నుండి తీసే ఉన్నీ, కంబళ్ళు, గొంగళ్ళు నేసి అమ్మేవారు. గొంగళ్ళు వర్షానికి, చలికి రక్షణ కవచంగా ఉపయోగపడేవి. ఒకప్పుడు దేశ రక్షణ చేసే సైనికులు, పోలీసులు డిపార్ట్మెంట్‌కు ఈ గొంగళ్ళు సరఫరా చేసేవారు. ఉన్ని నుండి దారం తీసి కంబళ్ళు, గొంగళ్ళు నేసేది ఒక "కళ". గొర్రెల మంద ద్వారా వచ్చే పేడ (పెంట) భూసారానికి ఉపయోగపడేది. అందుకే రాత్రి గొర్రెల మందలను పొలాలలో ఆపే వారు. రాత్రి పొలాల్లో మంద నివాసం ఉండే ఛోటా దొంగల బెడద కూడా కాపర్లు ఎదుర్కొనేవారు. సుదూర ప్రాంతాలకు వలస వెళ్లే సందర్భంగా జీవాలు రోడ్డు ప్రమాదానికి గురవుతున్నాయి. మహబూబ్‌నగర్ కంబళ్ళు దేశంలోనే ప్రసిద్ధి. గ్రామీణ ప్రాంతాల్లో కురుమలు వేలాదిమంది స్త్రీ, పురుషులు నేత పని ప్రధాన వృత్తిగా ఉండేది. ఈ ఉత్పత్తి వారాంతపు సంతలలో, జాతరలలో అమ్ముకొని జీవనం చేసేవారు. క్రమంగా యాంత్రీకరణ వల్ల ఈ వృత్తి దెబ్బతిన్నది. ఇక్కడ సేకరించే ఉన్ని వివిధ రాష్ట్రాల వ్యాపారస్తులు యంత్రాలపై బ్లాంకెట్లు తయారు చేయించి సైన్యానికి, పోలీసు వారికి అందిస్తున్నారు. ఈ ఉన్నికి ప్రధాన వనరుగా ఉన్న దక్కన్ జాతి గొర్రెలు నేడు అంతరించే దశకు వచ్చాయి.

దక్కన్ జాతి కన్నా నెల్లూరు జాతి గొర్రెలు వేగంగా పెరుగుతాయి. ఎక్కువ మాంసాన్ని ఇస్తాయి. నల్ల జాతి గొర్రె (దక్కన్ గొర్రె) 65 నుండి 67 సెంటీమీటర్లు ఆడ గొర్రె, 62 నుంచి 65 సెంటీమీటర్లు ఎత్తు పెరుగుతుంది. ఈ గొర్రె ఏడాది వయసుకు 23 నుండి 25 కేజీల బరువు పెరుగుతుంది. రెండేళ్లలో గరిష్టంగా 35 నుండి 40 కిలోలు తూగుతుంది. ఇది మాంసం, ఎరువులు, ఉన్ని ఉత్పత్తికి ప్రసిద్ధి. ప్రస్తుతం ఎటు చూసినా నెల్లూరు జాతి గొర్రెలే మనకు కనిపిస్తున్నాయి. దక్కన్‌జాతి గొర్రె, నెల్లూరు గొర్రె మాంసం రుచిలో తేడా ఉంటుంది. ఈ దక్కన్ జాతి గొర్రెలు, అచ్చంపేట (నల్లమల) మేకలు అంతరించిపోకుండా వాటిని సం రక్షించాలన్న ఉద్దేశంతో, వివిధ జీవజాతుల అభివృద్ధికి ప్రభుత్వం పరిశోధనా కేంద్రాన్ని బండమీదిపల్లిలో ఏర్పాటు చేసింది.



పరిశోధనా కేంద్రంపై ప్రభుత్వం తగు దృష్టిపెట్టక, నిధులు కేటాయించక చిన్నచూపు చూడటంతో పాటు ఈ కేంద్రానికి చెందిన భూమి వివిధ సంస్థల పేరిట కేటాయిస్తూ వచ్చింది.షెడ్యూల్డ్ కులాలకు వ్యవసాయ భూములు పంచడానికి 30.16 ఎకరాలు, ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంట్, పాల ఉత్పత్తి కేంద్రానికి 9.04 ఎకరాలు, ద్రవ నత్రజని ప్లాంటుకు 2.20 ఎకరాలు, మహిళా, శిశు సంక్షేమ శాఖకు పదెకరాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోళ్ల మాంసం కార్పొరేషన్‌కు 2-11 ఎకరాలు, తెలుగుబాల మహిళా ప్రాంగణానికి 26 ఎకరాలు, పీజీ కళాశాలకు 26.29 ఎకరాలు, పీడీ ద్వారా 17 ఎకరాలు, వెటర్నరీ హాస్పిటల్ 0.81 ఎకరాలు, బండమీదిపల్లి శ్మశానవాటిక కోసం 1.10 ఎకరాలు, వడ్డెర బస్తీ లేబర్ కాలనీ కోసం 2.91 ఎకరాలు, పాలమూరు యూని వర్సిటీలకు 171.50 ఎకరాలు కేటాయించింది. మిగిలిన 36.23 ఎకరాల నుండి జిల్లా కోర్టు భవనాలకు పదెకరాలు ఇచ్చింది. అదేవిధంగా జాతీయ రహదారి 167 ఇదే ఆవరణ నుండి వెళ్లడం రెండున్నర ఎకరాలు రోడ్డు నిర్మాణమవుతున్నది. దీని వల్ల అదనంగా రెండున్నర ఎకరాలు ఉపయోగం లేకుండా పోతున్నది. ఇలా భూ కేటాయింపు వలన పరిశోధనా కేంద్రం ఉనికికే ముప్పు ఏర్పడింది. భూమి ఇతర సంస్థలకు పంపిణీ చేసి అభివృద్ధికి ఉపయోగించడం మంచి విషయమే. కానీ, దక్కన్ జాతి గొర్రెల పరిశోధనా కేంద్రాన్ని నిర్వీర్యం చేయడం సరికాదు.

కేంద్ర ప్రభుత్వం రూ.3.35 కోట్ల నిధులతో కొత్త ప్రాజెక్టును ఈ పరిశోధన కేంద్రానికి కేటాయించింది. ప్రస్తుత పాలిటెక్నిక్‌తో పాటు వెటర్నరీ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు కూడా తమ పరిశోధనల కోసం ఈ సెంటర్‌కు వస్తుంటారు. గతంలో కోళ్ళ, ఆవులు, గేదెలపై కూడా పరిశోధనలు జరిగేవి. ఈ పరిశోధనా కేంద్రం అభివృద్ధి చేసుకోవడం వల్ల అనేక రకాల జీవజాతులతో పాటు అంతరిస్తున్న పక్షులపై కూడా పరిశోధనలు చేయవచ్చు. తగిన భూమి, నిధులు, సౌకర్యాలు కల్పిస్తే పెరుగుతున్న జనాభాకు సరిపడు మాంసాన్ని అందించే జాతులను కూడా పెంపొందించే పరిశోధనలు చేసే అవకాశం ఉంది. గనుక ఈ కేంద్రం ఎంతో ప్రాధాన్యత కలిగినదిగా గుర్తించాలి.

ఈ పరిశోధనా కేంద్రంలో అంతరించిపోతున్న దక్కన్ జాతి గొర్రెలు 250, నల్లమల్ల అచ్చంపేట మేకలు 150 వరకు ఉన్నవి. వీటికి సరైన మేత ఉత్పత్తి చేయుటకు అవసరమగు భూమి కూడా లేకుండా పోతున్నది. ప్రస్తుతం ఈ జీవాలు ఉండే షెడ్స్‌ను కూడా తొలగిస్తున్నారు. దీంతో కేంద్రం దిక్కులేని అనాథగా మారిపోయింది. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఈ పరిశోధనా కేంద్రానికి అవసరమగు 350 ఎకరాల భూమి కేటాయించి, కేంద్రాన్ని రక్షించుకోవాలని గొర్రెల, మేకల పెంపక దారుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు మెమోరండాలు ఇచ్చినా వారి నుండి సరైన స్పందన లేదు. ప్రస్తుతం దక్కన్‌జాతి గొర్రెలు అంతరించే దశకు చేరుకున్న పరిస్థితుల్లో వాటిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో ఉన్న ఈ పరిశోధనా కేంద్రానికి భూమి కేటాయించి, పరిశోధనా కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

> ఈ పరిశోధనా కేంద్రంలో అంతరించిపోతున్న దక్కన్ జాతి గొర్రెలు 250, నల్లమల్ల అచ్చంపేట మేకలు 150 వరకు ఉన్నవి. వీటికి సరైన మేత ఉత్పత్తి చేయుటకు అవసరమగు భూమి కూడా లేకుండా పోతున్నది. ప్రస్తుతం ఈ జీవాలు ఉండే షెడ్స్‌ను కూడా తొలగిస్తున్నారు. దీంతో కేంద్రం దిక్కులేని అనాథగా మారిపోయింది. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఈ పరిశోధనా కేంద్రానికి అవసరమగు 350 ఎకరాల భూమి కేటాయించి, కేంద్రాన్ని రక్షించుకోవాలని గొర్రెల, మేకల పెంపక దారుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యేకు, అధికారులకు మెమోరండాలు ఇచ్చినా వారి నుండి సరైన స్పందన లేదు.

మనుధర్మాన్ని మళ్లీ తెచ్చేందుకు బీజేపీ కుట్ర

- అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు ఆ కోవలోనివే
- నరనరాల్లో జీర్ణించుకున్న చాతుర్వర్ణ భావజాలాన్ని తుంచేయాలి
- అందుకు మరో సామాజిక, సాంస్కృతిక ఉద్యమం రావాలి
- కవులు, కళాకారులు తమ కళాలకు, గళాలకు పదును పెట్టాలి : ఎస్వీకేలో "మనుస్మృతి-భారత రాజ్యాంగం"పై చర్చాగోష్టిలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

"మనుషుల్ని మనుషులుగా గుర్తించలేని మధ్యయుగాల నాటి మనుధర్మాన్ని మళ్లీ తెచ్చేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, దాని అనుబంధ సంఘాలు కుట్రలు పన్నుతున్నాయి. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు ఆ కోవలోనివే. వాటిని తరిమికొట్టేందుకు మరో సామాజిక, సాంస్కృతిక ఉద్యమం రావాలి" అని వక్తలు అభిప్రాయపడ్డారు. బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో "మనుస్మృతి-భారత రాజ్యాంగం" అనే అంశంపై చర్చాగోష్టి జరిగింది. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో టీపీఎస్కే నాయకులు జి.రాములు మాట్లాడుతూ 26 స్మృతులు, 26 వందలకుపైగా శ్లోకాలు ఉన్న ఈ గ్రంథం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చి, వారిపై బ్రాహ్మణాధిపత్యాన్ని రుద్దిందని ఆందోళన వ్యక్తం చేశారు. " అన్ని వేళ్లు సమానంగా ఉన్నాయా? దేవుడే ఎక్కువ తక్కువలు సృష్టించారు. నుదుటిరాత అంటూ ఇప్పటికీ సామాన్య జనం తమకు తెలియకుండానే మనుధర్మంతో మమేకమై పోయారు" అని అభిప్రాయపడ్డారు. సతీసహగమనం, బాల్యవివాహాలు, చరఖపూజ లాంటి అమానవీయ ఆచారాలను సహజధర్మాలుగా వ్యాపింపజేశారని వ్యాఖ్యానించారు. ఇప్పటికీ ఆ అవశేషాలు అక్కడక్కడా కనిపిస్తున్నాయని గుర్తు చేశారు. చాతుర్వర్ణ వ్యవస్థను మనుషులకు తెలియకుండానే వారి నరనరాల్లో జొప్పించిన ఈ ఆటవిక జీవన విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నాలు ముమ్మరం చేసిందని హెచ్చరించారు. మనుషుల జీవనవిధానంతో పెనవేసుకుపోయిన ఈ భావజా లాన్ని పారదోలేందుకు మరో సామాజిక, సాంస్కృతిక ఉద్యమానికి కవులు, కళాకారులు తమ కళాలకు, గళాలకు పదును పెట్టాలని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ "మనుధర్మ శాస్త్రంలో ధర్మం లేదు. అణచివేత ఉంది. అవమానం ఉంది. అలాంటి ఫ్యూడల్ సంస్కృతిని తిరిగి తెచ్చేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి" అని పేర్కొన్నారు.

తమకు పూర్తి స్థాయిలో అధికారం ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ లాంటి బీజేపీ నేతలు బహిరంగంగా అంటున్నారని గుర్తు చేశారు. వీరిని కట్టడి చేయకపోతే దేశాన్ని తిరిగి చాతుర్వర్ణ వ్యవస్థలోకి తీసుకుపోతారని హెచ్చరించారు. ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ మాట్లాడుతూ పూలే, సాహు, అంబేద్కర్ తదితర సామాజిక ఉద్యమకారులు మనుధర్మ శాస్త్రాన్ని ఎదురించి వందేండ్ల కిందనే అట్టడుగు వర్గాల ప్రజలకు హక్కులు సాధించారని పేర్కొన్నారు. 1927 డిసెంబర్ 25న మనుధర్మాన్ని తగలబెట్టడం ద్వారా ప్రజలకు ఓ కొత్త సందేశాన్ని అందించారని గుర్తు చేశారు. ఒకప్పుడు కనీస హక్కులు కూడా లేని దళితులు, బీసీలకు గౌరవంగా జీవించే హక్కును కల్పించిన రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా తిరిగి అలాంటి ధర్మాన్ని తెచ్చే ప్రయత్నాలు చేస్తున్న వర్గాల నుంచి దేశాన్ని కాపాడాల్సిన అవసరముందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్, అవాజ్ రాష్ట్ర అధ్యక్షులు అబ్బాస్, టీపీఎస్కే నాయకులు బిక్షమయ్య, డీవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్, నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శ్యాంబెనగల్‌కు సంతాపం

భారతీయ చలన చిత్ర రంగంలో అభ్యుదయ, సామాజిక చిత్రాల ఆద్యుడు శ్యాంబెనగల్ మృతి పట్ల సమావేశం సంతాపం ప్రకటించింది. హైదరాబాద్‌తో ఆయనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. ఆయన తీసిన మొదటి సినిమా 'అంకూర్' తెలంగాణలోని భూస్వామ్య, దోపిడీ, అణచివేతలను కండ్లకు కట్టిందని కొనియాడారు. నిషాంత్, అనుగ్రహం సినిమాలు ఆ కోవలోని వేనని గుర్తు చేశారు. బౌలి గూమ్ గయా సినిమా ద్వారా అవినీతి, లంచగొండి తనాన్ని మరో కోణంలో చూపించారని అన్నారు. భారతీయ సినిమా రంగానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని సమావేశం అభిప్రాయపడింది.

ఈ బడ్జెట్ సమావేశాల్లోనే..
ఆశాలకు 18వేల కనీస వేతనం అమలు చేయాలి

- ఆశాలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్
- నల్లగొండలో ఆశావర్కర్లు భారీ ప్రదర్శన



నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని లేదంటే ఆశాలు సమ్మెకు సిద్ధమవుతారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 31తేది వరకు నిర్వహించే రాష్ట్ర బస్సుజాతా బుధవారం నల్లగొండ జిల్లాకేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా జాతాకు బతుకమ్మలు బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్ నుండి సుభాష్ విగ్రహం, మైసయ్య విగ్రహం మీదుగా పెద గడియారం వరకు ఆశావర్కర్ల భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో డి. మహేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం రూ.18వేలు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకత్వంలో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నాతాధికారులకు ,ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించలేదని అన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్య క్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీంలో భాగంగా 19 ఏండ్ల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు అని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఎన్‌హెచ్‌ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గించుకుంటూ వస్తోందన్నారు. బస్సు జాతాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, రాష్ట్ర కోశాధికారి గంగమని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.సునిత, ఎస్.పద్మ, ఎం.బాలమణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారా యణ, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు దండంపల్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి, కుమ్మరి శంకర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, దయానంద్, అద్దంకి నరసింహ, బిమగాని గణేష్, పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ' ఉద్యోగుల గోడు

పే స్కేల్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 4వేల మంది ఎదురుచూపు



- ఎస్ఆర్డీఎస్ ఉద్యోగుల పై ప్రభుత్వ నిర్లక్ష్యం
- 2006లో నియమితులైనా నేటికీ ఎదురుచూపు
- సీఎం, మంత్రులకు సమస్యలపై ఉద్యోగుల వినతులు

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలోని ఉపాధి హామీ పథకం సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న 3,876 మంది ఉద్యోగుల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. కంప్యూటర్ ఆపరేటర్స్, టెక్నికల్ అసిస్టెంట్లకు పే స్కేల్ అమలు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. 2006లో నియమితులైనా ఇప్పటివరకు వారికి గ్రేడ్ పెంచలేదు. ఫిట్ మెంట్, అలవెన్స్, ఇంక్రిమెంట్, పే మ్యాట్రిక్స్ వంటివేవీ అమలు చేయట్లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లా సెలెక్షన్ కమిటీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ పాయింట్స్, ప్రభుత్వ నియమ నిబంధనలకనుగుణంగా విద్యార్హతలు కలిగి రాత పరీక్ష ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమితులయ్యారు. 2008లో వీరికి హెచ్ఆర్ పాలసీ అమలు చేశారు. గ్రామీణ అభివృద్ధి శాఖలో సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సర్వీసెస్ (ఎస్ఆర్డీఎస్)ను నెలకొల్పి ఫిక్స్ డ్ టేన్యూర్ ఎంప్లాయిస్ గా 19 ఏండ్లుగా కొనసాగిస్తున్నారు.

ఉద్యోగ భద్రత లేక విలవిల...

గ్రామీణ అభివృద్ధి శాఖలో పని చేస్తున్న ఐకేపీ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిన సెర్ప్ సొసైటీ ద్వారా నియమించారు. వీరికీ 2008 నుంచే హెచ్ఆర్ పాలసీ అమలు చేస్తున్నారు. గత ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించింది. ఇదే గ్రామీణాభివృద్ధి శాఖలో పనిచేస్తున్న ఉపాధి హామీ ఎస్ఆర్డీఎస్ ఉద్యోగులకు మాత్రం పే స్కేల్ ఇవ్వకపోవడంతో తీరని ఆవేదనలో ఉన్నారు. మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ముఖ్యమంత్రికి వినతిపత్రాలు ఇస్తున్నారు.

ఏండ్లుగా ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆందోళనలు చేపడుతోంది. లక్షలాది మంది నిరుపేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ ఉద్యోగులకే ఉద్యోగ భద్రత కరువై తీరని వేదనలో ఉన్నారు.

మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నా ముందుకు సాగని పే స్కేల్..

ఉమ్మడి రాష్ట్రంలో 2013లో ఉపాధి హామీ చట్టంలోని అన్ని కేడర్ల ఎస్ఆర్ డీఎస్ ఉద్యోగులను పే మ్యాట్రిక్స్ చేసి గ్రేడ్ పెంచారు. కానీ కంప్యూటర్ ఆపరేటర్లు, సాంకేతిక సహాయకులకు పే మాట్రిక్స్, గ్రేడ్స్, ప్రమోషన్స్ ఇప్పటివరకు ఇవ్వలేదు. దీనిపై పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఉద్యోగులు విన్నవించారు. దీనిపై బోర్డు మీటింగ్ పెట్టి ఎస్ఆర్డీఎస్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. కానీ ఇప్పటివరకు అమలు కాకపోవడం పై విమర్శలు వస్తున్నాయి.

గ్రామీణాభివద్ధిలో ఎస్ఆర్డీఎస్ ఉద్యోగుల కీలక పాత్ర

గ్రామీణ అభివృద్ధిలో ఎస్ఆర్డీఎస్ ఉద్యోగులు కీలకపాత్ర వహిస్తున్నారు. ప్రజాపాలన, కుల గణన తదితర విధుల్లో భాగస్వాములయ్యారు. తెలంగాణ ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వం ప్రకటించిన 23 అంశాల్లో దాదాపు పది నుంచి 15 అంశాల వరకు ఉపాధి హామీ ఉద్యోగుల ప్రమేయం ఉన్నది. గ్రామాల్లో కీలకంగా ఉన్న పారిశుధ్య పనులు, మరుగుదొడ్ల నిర్మాణం, భూమి అభివృద్ధి పనులు, హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్, మల్టీ లెవెల్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలు, అంగన్‌వాడీ బిల్డింగ్‌ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం వంటి వాటిలో ఉపాధి హామీ సిబ్బంది పాత్ర కీలకంగా ఉంది. కాబట్టి సంబంధిత ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేసి ఆదుకోవాల్సిందిగా ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించాలి..



తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివద్ధి కంప్యూటర్ ఆపరేటర్స్ అసోషియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్.

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ రాష్ట్ర ప్రభుత్వం భరోసానిస్తూ పేస్కేల్ ప్రకటించాలి. వారి కుటుంబాలకు భద్రత కల్పించాలి. కరోనా కాలంలో సైతం ప్రాణాలను పణంగా పెట్టి కూలీలకు పని కల్పించారు. కరోనా ప్రభావం ను పేదలపై పడకుండా చూడటంలో ఉపాధి హామీ సిబ్బంది పని చేశారు. గ్రామాల అభివద్ధి, పేదల జీవితాల్లో వెలుగులు నింపడంలో కీలకంగా పనిచేస్తున్న ఉపాధి హామీ ఉద్యోగులందరికీ ప్రభుత్వం పే స్కేల్ ప్రకటించి ఆదుకోవాలి.

-ఎండీ జలీల్ ఖాన్

మూలకు చేరిన మూలధన రుణాలు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావాలంటూ అది సూచించింది. ముఖ్యంగా గృహ నిర్మాణం, పాత వాహనాలు, అంబులెన్సులను తొలగించేందుకు ప్రోత్సాహకాలనివ్వటం, పోలీస్ సిబ్బందికి క్వార్టర్లు నిర్మించటం, పంచాయతీలు, పురపాలక సంఘాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు అనేవి ఇందులో కీలకంగా ఉన్నాయి. వీటికనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు అంశాలను అమలు చేసేందుకు ముందుకొచ్చింది. ఈనెల రెండున పాత వాటి స్థానంలో 200 కొత్త అంబులెన్సులను సీఎం రేవంత్ ప్రారంభించారు. పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చెందించేందుకు వీలుగా రాష్ట్రంలో 25 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాబోయే రోజుల్లో కేంద్రం సూచించిన మరికొన్ని అంశాలను అమలు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా కేంద్రం మాత్రం మూలధన రుణాల విషయంలో రాష్ట్రాన్ని పట్టించుకోకపోవటం గమనార్హం.

మూలధన రుణాలను అత్యధికంగా పొందిన రాష్ట్రాలు...

రాష్ట్రం	పొందిన రుణం (రూ.కోట్లలో)
1) ఉత్తర ప్రదేశ్	7,007
2) మధ్యప్రదేశ్	5,074
3) బీహార్	5,408
4) రాజస్థాన్	4,552
5) పశ్చిమబెంగాల్	4,416
6) అసోం	3,181
7) ఒడిశా	3,085
8) మహారాష్ట్ర	2,617
9) ఆంధ్రప్రదేశ్	2,616
10) కర్నాటక	2,272

సీఎం గారూ.. వారి ఆవేదనను అర్థం చేసుకోండి

- 'ఎక్స్'లో హరీశ్‌రావు కామెంట్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్‌లో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీసులు నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్లిన సీఎం, టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 15రోజులుగా ఆందోళన చేస్తున్న వారి ఆవేదనను అర్థం చేసుకోవాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తామని రేవంత్ రెడ్డి చెప్పిన మాటను హరీశ్‌రావు ఈసందర్భంగా గుర్తుచేశారు. వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ఉలుకు లేదు, పలుకు లేదని విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న విధంగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని ఆరోపించారు. ఇప్పుడు రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది హేయమైన చర్య అని విమర్శించారు.

'విద్య' రాజకీయ ఎజెండాగా మారాలి

ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, టీచర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి

- సర్కారు బడుల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చూడాలి
- కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలి
- పీఆర్సీ అమలు, డీఏలు, పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- సీపీఎస్ రద్దు చేసి హామీని నిలబెట్టుకోవాలి
- డిటెన్షన్ విధానం అమలును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించొద్దు
- ఎన్‌ఈపీ-2020ని కేంద్రం రద్దు చేయాలి

సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తాం : నవతెలంగాణతో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య

రాష్ట్రంలో విద్యారంగం రాజకీయ ఎజెండాగా మారాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య అన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. అవసరమైన నిధుల కేటాయింపుతోపాటు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను కల్పించాలని కోరారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. కామన్ స్కూల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రెండో పీఆర్సీని అమలు చేయాలనీ, పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించాలనీ, వివిధ రకాల బిల్లులను ఇవ్వాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. నో డిటెన్షన్ విధానాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడం వల్ల విద్యార్థులకు నష్టం కలుగుతుందనీ, డ్రాపౌట్లు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిటెన్షన్ విధానం అమలును రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించొద్దని కోరారు. జాతీయ నూతన విద్యావిధానం (ఎన్‌ఈపీ-2020)ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగం, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో చర్చించి ఉద్యమ కార్యాచరణను రూపొందించి ప్రకటిస్తామని చెప్పారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ఆరో మహాసభలు ఈనెల 28,29,30 తేదీల్లో నల్లగొండ పట్టణంలో జరుగుతున్న సందర్భంగా నవతెలంగాణ ప్రతినిధి బొల్లె జగదీశ్వర్‌కు జంగయ్య పత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

ముఖాముఖి



విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమానికి టీఎస్‌యూటీఎఫ్ చేసిన ఉద్యమాలు, వాటి ఫలితాల గురించి వివరించండి?

విద్యారంగం, ఉపాధ్యాయులు, ఉద్యోగుల సంక్షేమానికి టీఎస్‌యూటీఎఫ్ స్వతంత్రంగా, యూఎస్‌పీసీ, ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఐక్యఉద్యమాలు నిర్వహించాం. దీర్ఘకాలికంగా చేసిన పోరాటాల ఫలితంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరిగాయి. ఆర్థికపరమైన అంశాలపై పోరాటం చేసినా సాధించకోలేదు. పీఆర్సీ కమిటీ వేసినా నివేదికను ఇంకా ప్రభుత్వానికి ఇవ్వలేదు. పెండింగ్‌లో డీఏలున్నాయి. వివిధ రకాల బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. సీపీఎస్‌ను రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దాన్ని ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. ఈ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ఉద్యమాలు నిర్మిస్తాం

బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యారంగం అభివృద్ధి కోసం చేపట్టిన విధానాలు ఎలా ఉన్నాయంటారు?

బీఆర్ఎస్ పాలనలో విద్యారంగం నాశనమైంది. కాంగ్రెస్ వచ్చాక ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టింది. కానీ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఆశాజనకంగా లేదు. పర్యవేక్షణ వ్యవస్థ లేదు. కామన్ సర్వీస్ రూల్స్ ఇవ్వాలన్న డిమాండ్ దీర్ఘకాలికంగా ఉన్నది. బీఆర్ఎస్ దాన్ని చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. 33 జిల్లాలుంటే 12 జిల్లాలకే డీఈవో పోస్టులున్నాయి. 21 జిల్లాల్లో డీఈవో పోస్టులే లేవు. ఆ పోస్టులను మంజూరు చేయాలి. డిప్యూటీఈవో పోస్టులు 66 ఉన్నాయి. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక డిప్యూటీ ఈవో పోస్టు ఉండాలి. రాష్ట్రంలో 620 మండలాలుంటే 539 మండలాలకే ఎంఈవో పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. 21 డీఈవో, 53 డిప్యూటీఈవో, 81 ఎంఈవో పోస్టులను మంజూరు చేసి వాటిని భర్తీ చేయాలి. కామన్ సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలి. రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతుల కొరత ఉన్నది. భవనాలు, మరుగుదొడ్లు, ఆటస్థలం, వంటగది, తాగునీరు వంటి సమస్యలున్నాయి. బోధనేతర సిబ్బంది లేరు. అటెండర్, వాచ్‌మెన్, స్వీపర్, స్వచ్ఛ కార్మికులు, క్లర్క్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండాలి. ఈ పనుల భారమంతా ఉపాధ్యాయులపై పడుతున్నది. దీంతో బోధన దెబ్బతింటున్నది. పట్టణాలు, నగరాలకు వలస పెరిగింది. అక్కడ ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలతో ప్రయివేటు విద్యారంగం పెరిగింది. తెలంగాణ వచ్చినపుడు ప్రభుత్వ పాఠశాలల్లో 30 లక్షల మంది, ప్రయివేటు బడుల్లో 30 లక్షల మంది చదివారు. ఇప్పుడు ప్రభుత్వ స్కూళ్లలో 25 లక్షలు, ప్రయివేటు పాఠశాలల్లో 35 లక్షలకు పెరిగారు. ఐదు లక్షల మంది ప్రభుత్వ బడుల్లో తగ్గి ప్రయివేటు చేరారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి. ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలి. విద్య రాజకీయ ఎజెండాగా మారాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగడంతోపాటు మౌలిక వసతులు మెరుగవుతాయి. ప్రభుత్వ విద్యాసంస్థలు, గురుకులాల్లో తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించొద్దు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలను పెంపొందించాలి.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఈ ఏడాది కాలంలో అమలయ్యాయా?, ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలేంటీ?

ఉద్యోగుల సమస్యలకు సంబంధించి అనేక హామీలను కాంగ్రెస్ ఇచ్చింది. అందులో కొన్ని మాత్రమే అమలయ్యాయి. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టింది. ఉద్యోగుల బదిలీలు చేసింది. కానీ డీఏలు పూర్తిగా ప్రకటించలేదు. పీఆర్సీని అమలు చేయలేదు. వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సీపీఎస్‌ను రద్దు చేయలేదు. 317 జీవో బాధితుల్లో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం జరగలేదు. మార్చి 31 వరకు ఆ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరతాం. ఆ తర్వాత టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్వతంత్రంగా, ఇతర ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తాం.

ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చెలాయిస్తున్నది. ఎన్ఈపీ అమలుపై ఏమంటారు?

నూతన జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ-2020)ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. అది విద్యారంగానికి ఉపయోగం కాదు. నష్టమైన విషయాలున్నాయి. విద్యా కేంద్రీకరణ, ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ, మతీకరణకు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం నిబంధనలను రూపొందించింది. సిలబస్‌ను పూర్తిగా కేంద్రమే రూపల్పన చేస్తుంది. దీంతో స్థానిక అంశాలకు ప్రాధాన్యత ఉండదు. సిలబస్‌ను రూపొందించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఇవ్వాలి. ఎన్‌ఈపీ-2020 సమాఖ్య వ్యవస్థకు విఘాతం. కేంద్రం విధానాల వల్ల పేద విద్యార్థులకు విద్య మరింత దూరమవుతుంది. విద్యార్థులకు అన్ని మతాలూ సమానమే అన్న భావనను కల్పించాలి. మనుషులంతా ఒక్కటే అనేది ఉండాలి. కరికులమ్‌ను మార్చి ఒక మతానికి అనుకూలంగా ఉండేలా రూపొందించడాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఎన్‌ఈపీలో రిజర్వేషన్ల ప్రస్తావన లేదు. బడ్జెట్ గురించి చెప్పలేదు. అందుకే ఎన్‌ఈపీ-2020ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

నో డిటెన్షన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. దానివల్ల కలిగే నష్టమేంటీ?

డిటెన్షన్ విధానం అమలైతే విద్యార్థులకు తీవ్రంగా నష్టం కలుగుతుంది. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల చదువు ఒకే విధంగా లేదు. సౌకర్యాలు కూడా ఒకే విధంగా లేవు. చదువులో అంతరాలున్నాయి. ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థి ఐదో తరగతిలో డిటెన్షన్ అయితే డ్రాపౌట్‌గా మారే ప్రమాదముంది. దాని వల్ల చదువుకే దూరమయ్యే అవకాశమున్నది. నో డిటెన్షన్ విధానాన్ని తేవాలి. రాష్ట్ర ప్రభుత్వం డిటెన్షన్ విధానం అమలును అంగీకరించొద్దు.

టీఎస్‌యూటీఎఫ్ మహాసభలకు ముఖ్యఅతిథులుగా ఎవరెవరు వస్తున్నారు?

ఈనెల 28న ఉపాధ్యాయుల మహాప్రదర్శన ఉంటుంది. వేలాది మంది హాజరవుతారు. ప్రారంభ సభకు ముఖ్యఅతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితోపాటు విద్యా కమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి, ఆ జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ పాత్రికేయులు కె శ్రీనివాస్, ప్రముఖ మీడియా విశ్లేషకులు ప్రొఫెసర్ కె నాగేశ్వర్, జేఎన్‌యూ విద్యార్థి సంఘం పూర్వ అధ్యక్షులు అయిషీ ఘోష్ పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ వస్తారు. ఈనెల 29,30 తేదీల్లో ప్రతినిధుల సభ జరుగుతుంది. 600 మంది ప్రతినిధులు, పరిశీలకులు, ఆహ్వానితులు హాజరవుతారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆరో మహాసభల్లో ఏయే అంశాలు చర్చిస్తారు. భవిష్యత్ కార్యాచరణ గురించి వివరించండి?

పీఆర్సీ, డీఏలు, పెండింగ్ బిల్లులపై చర్చిస్తాం. సీపీఎస్ రద్దు, 317 జీవో బాధితులు న్యాయం చేసే అంశాలపై చర్చ ఉంటుంది. ప్రభుత్వ విద్యారంగం బలోపేతంపై ప్రధానంగా చర్చిస్తాం. విద్యార్థుల నమోదు పెరగడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో చర్చ చేపడతాం. పర్యవేక్షణ వ్యవస్థ, మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల పనివిధానంపైనా చర్చిస్తాం. టీచర్లను బోధనకే వినియోగించాలి. ప్రభుత్వ విద్యారంగంలో లోపాలను చర్చించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందజేస్తాం.

అగ్రవర్ణ అధ్యాపకులే అధికం

ఐఐటీ, ఐఐఎంలలో 80 శాతానికి పైగా వారే | ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు 20 శాతం కంటే తక్కువే

- నియామక ప్రక్రియలో రిజర్వేషన్లకు తూట్లు
- నష్టపోతున్న అట్టడుగువర్గాల అభ్యర్థులు
- ఆర్టీఐ సమాధానంతో బహిర్గతం
- మేధావులు, సామాజికవేత్తలు, విద్యావేత్తల ఆందోళన



న్యూఢిల్లీ : భారత్‌లోని ప్రతిష్టాత్మక ఉన్నత విద్యాసంస్థలైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్(ఐఐఎం)లలో అగ్రవర్ణాలకు చెందిన అధ్యాపకుల రాజ్యమే నడుస్తున్నది. దేశంలో పలు రాష్ట్రాల్లో ఉన్న ఈ విద్యాసంస్థల్లో అధ్యాపకులుగా ఈ వర్గాలకు చెందినవారే 80 శాతానికి పైగా ఉన్నారు. ఇక సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు చెందిన అధ్యాపకుల సంఖ్య మాత్రం 20 శాతం కంటే తక్కువగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. ఈ విద్యాసంస్థల్లో ఫ్యాకల్టీ నియామక ప్రక్రియలో రిజర్వేషన్ అమలు ఉల్లంఘన ఫలితంగా ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఓబీసీఎస్ఏ) జాతీయ అధ్యక్షుడు జి కిరణ్ కుమార్ దాఖలు చేసిన సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) దరఖాస్తుకు.. దేశవ్యాప్తంగా సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాల నుంచి వచ్చిన సమాధానం ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది.

దీని ప్రకారం.. ఐఐఎం ఇండోర్‌లో 97 శాతానికి పైగా అధ్యాపకులు జనరల్ విభాగం(అన్‌రిజర్వ్‌డ్ కేటగిరి)కి చెందినవారే కావటం గమనార్హం. ఇక్కడ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రొఫెసర్లు లేకపోవటం గమనార్హం. ఇక, ఐఐటీ బొంబాయిలో 91 శాతం మంది ఫ్యాకల్టీ అగ్రవర్ణాలకు చెందినవారే ఉన్నారు. ఇక్కడ ఎస్టీ అధ్యాపకుల సంఖ్య 0.88 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరం.

ఐఐటీ పాట్నా మాత్రం ఓకే

2000 ఏడాదికి ముందు ఏర్పాటైన పాత ఐఐటీలలో... అధ్యాపకుల నియామకాలు అగ్రవర్ణాలకు అనుకూలంగా ఉన్నాయనీ, కొత్తవాటిలో ఐఐటీ పాట్నా, ఐఐటీ ఇండోర్‌లలో కొంత వరకు సమతుల్య ఫ్యాకల్టీ కూర్పు ఉన్నదని తెలుస్తున్నది.

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అధ్యాపకులు.. జనరల్ కేటగిరి కంటే ఎక్కువగా ఉన్న ఏకైక సంస్థ ఐఐటీ పాట్నా కావటం గమనార్హం. చాలా ఐఐటీలు ప్రత్యక్ష నియామకం, పదోన్నతుల ద్వారా ఖాళీలను భర్తీ చేయటానికి ఫ్లెక్సీ కేడర్ విధానాన్ని అనుసరిస్తున్నామని వివరించాయి. పోస్టువారీ వివరాలు అందుబాటులో లేవని చెప్పాయి.

భారత్‌లోని 23 ఐఐటీలలో 21 సంస్థల్లో, 14 ఐఐఎంలలో అధ్యాపకుల నియామక ప్రక్రియలో రిజర్వేషన్ల అమలులో ఉల్లంఘనలు విస్తృతంగానే జరుగుతున్నాయని ఆర్టీఐ సమాధానం ద్వారా తెలుస్తున్నది. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4)కి మాత్రమే కాకుండా.. కేంద్రం ద్వారా స్థాపించబడిన, నిర్వహించబడుతున్న, సహాయం పొందిన విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల

రాజ్యాంగం, చట్టం ఉల్లంఘన

కేడర్ రిజర్వేషన్‌ను తప్పనిసరి చేసే కేంద్ర విద్యా సంస్థల (ఉపాధ్యాయుల కేడర్ రిజర్వేషన్) చట్టం, 2019కి కూడా విరుద్ధంగా ఉన్నది."ఆర్టీఐ సమాచారం కూడా.. అట్టడుగు వర్గాలకు చెందిన అధ్యాపకులు ఎగ్జిక్యూటివ్ పోస్టులైన అసోసియేట్ ప్రొఫెసర్ లేదా ప్రొఫెసర్ పోస్టులలో కాకుండా ప్రధానంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులలో నియమించబడ్డారు" అని కిరణ్ కుమార్ అన్నారు.

ఖాళీలన్నీ జనరల్ కేటగిరిలోనే దర్శనం

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫ్యాకల్టీ సీనియర్ పోస్టులకు నియామకాలు జరగటం లేదని ఐఐటీ బాంబేకు చెందిన పీహెచ్‌డీ విద్యార్థి ప్రణవ్ అన్నారు. "వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులను సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు, ప్రొఫెసర్లతో కూడిన కమిటీ పరిశీలిస్తుంది. అయినప్పటికీ.. కాన్పూర్, రోపర్, మండి, జమ్మూ, గాంధీనగర్, ధర్వాడ్, భిలాయ్, పాలక్కాడ్‌లతో సహా చాలా ఐఐటీలలో ఎస్సీ లేదా ఎస్టీ వర్గాలకు చెందిన ప్రొఫెసర్లు లేరు. అట్టడుగు వర్గాలకు చెందిన అధ్యాపకుల నియామకాలు తక్కువస్థాయిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గానూ, మధ్యస్థాయి అసోసియేట్ ప్రొఫెసర్‌గానూ చాలా అరుదుగా ఉంటాయి" అని ఆయన చెప్పారు. అణగారిన వర్గాలకు ప్రాతినిధ్యం ఇంత తక్కువ ఉన్నప్పటికీ.. చాలా ఖాళీలు ఇప్పటికీ జనరల్ కేటగిరిలోనే ఉండటం గమనార్హం. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కేటగిరీలకు చెందిన ఖాళీలు ప్రధానంగా నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులలో ఉంటున్నాయి.

పది ఐఐఎంలలో అట్టడుగు వర్గాల నుంచి 20 శాతం లోపే..

దేశవ్యాప్తంగా ఐఐఎంలలోనూ పరిస్థితులు మెరుగ్గా లేవే. పది ఐఐఎంలలో రిజర్వ్‌డ్ కేటగిరిల నుంచి 20 శాతం కంటే తక్కువ మంది అధ్యాపకులుగా ఉన్నారు. కలకత్తా, లక్నో, ఇండోర్, ఉదయ్‌పూర్‌లలోని ఐఐఎంలలోని అధ్యాపకుల్లో 90 శాతానికి పైగా జనరల్ కేటగిరి వారే కావటం గమనార్హం. కలకత్తా, ఇండోర్‌లలోని ఐఐఎంలలో ఎస్టీ అధ్యాపకులు లేకపోవటం ఆందోళనకరం. ఐఐఎం బెంగళూరుతో సహా కనీసం నాలుగు ఐఐఎంలలో అధ్యాపకుల సంఖ్యలో 80 శాతానికి పైగా అగ్రవర్ణాలవారే ఉన్నారు. ఇది 2019 చట్టంతో పాటు భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించటమేనని విద్యావేత్తలు, మేధావులు, సామాజిక సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

"ఇలాంటి అసమానతలు రిజర్వేషన్ విధానానికి విరుద్ధంగా ఉండటమే కాకుండా.. విద్యారంగంలోని వైవిధ్యం, అట్టడుగు వర్గాల ఆకాంక్షలను ప్రభావితం చేస్తుంది. వ్యవస్థాగతమైన బహిష్కరణను శాశ్వతం చేస్తాయి" అని ఏఐఓబీసీఎస్‌యూ ఇటీవలే ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది.

ఐఐటీలలో 75 శాతానికి పైగా అగ్రవర్ణాలే..!

భారత్‌లోని ఐఐటీలలో జనరల్ కేటగిరి నుంచే 75 శాతానికి పైగా అధ్యాపకులు ఉన్నారు. భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా భారత ప్రభుత్వం విద్య, ఉద్యోగాలలో అట్టడుగు వర్గాలకు చెందిన వ్యక్తులకు రిజర్వేషన్లను తప్పనిసరి చేసింది. ఈ కోటా ఎస్సీకి 15 శాతం, ఎస్టీకి 7.5 శాతం, ఓబీసీకి 27 శాతం, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం, వికలాంగులకు ఐదు శాతం ఉంటుంది. అయితే, ఈ రిజర్వేషన్ల అమలు అనేది ఉన్నత విద్యాసంస్థల్లో అధ్యాపకుల నియామక ప్రక్రియలో సరిగ్గా అమలు కావటం లేదని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఐఐటీ ఖరగ్‌పూర్, బొంబాయిలలోని అధ్యాపకులలో 90 శాతం కంటే ఎక్కువ మంది జనరల్ కేటగిరి నుంచి ఉన్నారు. అట్టడుగు వర్గాల వారు మాత్రం తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరు ఐఐటీలలో అగ్రవర్ణాల నుంచి అధ్యాపకులు 80 శాతానికి పైగా ఉన్నారు. ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఎస్టీ అధ్యాపకులు 0.003 శాతంగానే ఉన్నారు. ఐఐటీ కాన్పూర్‌లో ఈ సంఖ్య 0.88 శాతంగా ఉన్నది. దేశవ్యాప్తంగా ఏడు ఐఐటీలలో మొత్తం అధ్యాపకుల సంఖ్యలో ఎస్టీ నుంచి ఒక శాతం లోపే ఉండటం గమనార్హం.

గోదావరి జలాలతో ములుగును సస్యశ్యామలం చేస్తాం

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలోని ములుగు పంపు హౌస్ నుంచి జంగాలపల్లి బంజరు చెరువుకు గోదావరి నీటిని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిర్లక్షం వల్ల ములుగు నియోజకవర్గానికి చుక్క నీరివ్వకుండా సిద్ధిపేట, సిరిసిల్లకు నీటిని తరలించుకుపోయారని అన్నారు. రాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్తగూడ, గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి అక్కడ రైతాంగాన్ని ఆదుకుంటామని అన్నారు. రెండు పంటలకు నీళ్లను అందిస్తామని త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదుగా కెనాల్ ద్వారా లక్నవరంకు నీళ్లను పంపింగ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్, రవిచందర్‌తోపాటు అధికారులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

పదేండ్లపాటు క్రిస్మస్ తోఫా ఇచ్చాం

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు
- ప్రపంచంలోనే ఎక్కువమంది నిర్వహించుకునే పండుగ క్రిస్మస్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రపంచంలోనే అతి ఎక్కువమంది నిర్వహించుకునే పండుగ క్రిస్మస్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. సిద్దిపేటలోని సీఎస్ఐ చర్చిలో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటి వారిని ప్రేమించి, వారికి సహాయం చేయడంతోనే జన్మ ధన్యమవుతుందని ఏసు బోధనలో ముఖ్యమైనదని, క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లపాటు క్రిస్మస్ తోఫాను అందించామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని కొనసాగించలేదని, కులమేదైనా, మతమేదైనా దేశమేదైనా అందరూ సమానమేనన్నారు. కొంతమంది వ్యక్తులు కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టి విడదీస్తున్నారని అన్నారు. విజ్ఞులైన వారంతా ఒక్కటిగా ఉండి, దేశ, రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, చర్చి ఫాదర్ ఆంటోనీ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు

27న మాసాబ్‌ట్యాంక్ పోలీస్ స్టేషన్‌కు రావాలని ఆదేశం


ఫైల్

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి హైదరాబాద్ మసాబ్‌ట్యాంక్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27న ఉదయం 10 గంటలకు మాసాబ్‌ట్యాంక్ పోలీస్‌స్టేషన్‌కు రావాలని నోటీసులో పేర్కొన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యేపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో కౌశిక్ రెడ్డితో పాటు 20 మంది అనుచరులను నిందితులుగా పోలీసులు చేర్చారు.

సీఎం రేవంత్ రెడ్డి, ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్ టాప్ చేస్తున్నారంటూ ఈ నెల 4న బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన సమయంలో సీఐతో కౌశిక్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. తన ఫిర్యాదును తీసుకున్న తర్వాతనే వెళ్లాలని పట్టుబట్టారు. అనంతరం బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో ఈనెల 27న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు.

ఆడపిల్లలకు స్కూటీలు ఎక్కడున్నాయి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. మెదక్ చర్చి వంద సంవత్సరాల ఉత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ప్రకటిస్తారని, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ప్రజలు ఆశించారన్నారు. కానీ రేవంత్ రెడ్డి అలాంటి ఆలోచన చేయడం లేదని వ్యాఖ్యానించారు. మహాలక్ష్మీ పథకం కింద నెలకు రూ. 2500 చెల్లించకపోవడంతో ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇప్పటికీ రూ. 30 వేలు బాకీ పడిందని వివరించారు. 18 ఏండ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎక్కడున్నాయని అడిగారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, యాదవరెడ్డి, నేతలు మేడే రాజీవ్ సాగర్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన రాజీవ్‌సాగర్

నవతెలంగాణ-హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మెన్ మేడే రాజీవ్‌సాగర్ మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. కేసీఆర్‌కు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిషప్ నెహేమియా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేసీఆర్‌ను కలిసినవారిలో క్రిస్టియన్ జేసీ నాయకులు సోలోమన్ రాజు, న్యూలైఫ్ చర్చెస్ బిషప్ నెహెమియా, క్యాథలిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లియో లూయిస్ తదితరులున్నారు.

అధ్యయనోత్సవాలకు సిద్ధం

భద్రగిరిలో 21 రోజులపాటు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు : ముక్కోటి ఏర్పాట్లపై ఆలయ ఈవో ఎల్.రమాదేవి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఆధ్వర్యంలో నిర్వహించే ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించబోతున్నట్టు ఆలయ ఈవో రమాదేవి తెలిపారు. ఇక్కడ శ్రీరామనవమితో పాటు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఉన్న ప్రాధాన్యత ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదన్నారు. ఈనెల 31 నుండి జనవరి 20వ తేదీ వరకు జరగనున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల ఏర్పాట్లపై నవతెలంగాణకు ఆమె ప్రత్యేకంగా వివరించారు. ముక్కోటి అధ్యయనోత్సవాలల్లో అత్యంత ప్రాధాన్యత గల స్వామి వారి దశావతారాలు ఈనెల 31 నుండి ప్రారంభం కానున్నట్టు ఆమె తెలిపారు. జనవరి 9న సాయంత్రం నాలుగు గంటలకు గోదావరి నది తీరాన హంస వాహనంపై విహరించే తెప్పోత్సవ కార్యక్రమాన్ని వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది భక్తులు తరలివస్తారని, దీనికి సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వైకుంఠంలోని మహావిష్ణువు 33 కోట్ల మంది దేవతలకు ఏకాదశిరోజు ఉత్తర ద్వారం నుండి దర్శనం ఇస్తారని, దానికోసం 9న అర్ధరాత్రి 12 గంటలకే తహసీల్దారు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 10న ఉదయం ఐదు గంటలకే భక్తులకు దర్శనం కల్పిస్తామని తెలిపారు.

నది తీరాన గిరిజన ఉత్సవాలు

ఈ ప్రాంత గిరిజన సంస్కృతి సంప్రదాయాలు రాష్ట్ర వ్యాప్తంగా తెలిసే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల ఆధారంగా నది తీర ప్రాంతంలో గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేసినట్టు రమాదేవి తెలిపారు. ముక్కోటి అధ్యయనోత్సవానికి సంబంధించిన అన్నిరకాల సేవలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో ఉంచామన్నారు. 250 రూపాయలు టికెట్ నుండి 2000 రూపాయల వరకు వీఐపీ టికెట్లు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే అవకాశాన్ని ప్రారంభించామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో అధ్యయనోత్సవా లను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నా మని రమాదేవి తెలిపారు. మహిళా అధికారినైనప్పటికీ శక్తివంచన లేకుండా రామయ్యకు అవకాశం ఉన్న మేరకు సేవలందిస్తున్నానని, సామాజిక మాధ్య మాలలో అనవసర దుష్ప్రచారం చేసే వాళ్ళకి చిత్తశుద్ధితో అప్పగించిన విధులను నిర్వహించడమే సమాధానంగా భావిస్తున్నానని ఈఓ రమాదేవి స్పష్టం చేశారు.

చరిత్రను ఆసక్తికరంగా రాయటం గొప్ప కళ

ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్



నవతెలంగాణ-ముషీరాబాద్/కల్చరల్

సహజంగా చరిత్ర బోర్ అంశం అని.. అయితే అలాంటి విషయాన్ని ఆసక్తికరంగా చెప్పటం, రాయటం గొప్ప కళ అని ప్రముఖ సినీ దర్శకుడు, రచయిత త్రివిక్రమ్ శ్రీనివాస్ అన్నారు. రెంటల జయదేవ ఫస్ట్ రీల్ సినిమా చరిత్రను ఆసాంతం విసుగు కలుగకుండా కళాత్మకంగా రాశారని అభినందించారు. బుధవారం హైదరాబాద్ ఎన్‌టీఆర్ స్టేడియంలోని 37వ బుక్ ఫెయిర్‌లో బోయి విజయ భారతి వేదికపై ప్రముఖ సినీ రచయిత జర్నలిస్ట్ రెంటాల జయదేవ రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' గ్రంథాన్ని ముఖ్య అతిథిగా త్రివిక్రమ్ శ్రీనివాస్ హాజరై ఆవిష్కరించారు. జయదేవ మొదటి వాక్యంతోనే పాఠకుడిలో ఉత్సుకత పెంచారని చెప్పారు. గత సినిమాలకు చెందిన విశేషాలు పోస్టర్‌లను ఆధారం చేసుకున్నారనీ, మూకీ చిత్రాల కాలంలో గుడారాలు వద్ద వాతావరణం అద్భుతంగా ఆవిష్కరించారన్నారు. ఆయనది కేవలం కాలమిస్ట్ స్థాయి కాదనీ అంతకు మించిన ప్రతిభ ఉన్నవారని, చెప్పే అంశం సాధికారంగా చెప్పే శక్తి ఉన్నవారు అని వివరించారు.

జయదేవ తాను చెప్పే విషయంపై పరిపూర్ణ అవగాహన ఉంటేనే చెబుతారని, అందుకే ఆయన తక్కువ రచనలు చేశారని చెప్పారు. అజ్ఞానం రచయితకు అవసరం అని అప్పుడు ధైర్యంగా తాను అనుకున్నది రాస్తారన్నారు. అధ్యక్షత వహించిన ఎమెస్కో అధినేత విజయ కుమార్ మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్ర గురించిన సమగ్రంగా ఫస్ట్ రీల్ చెబుతుందని తెలిపారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ సృజనాత్మకత సాంకేతికత మిళిత కళా రూపం సినిమా అన్నారు. వేదిక పై ఐఆర్ఎస్ అధికారి కృష్ణ కౌండిన్య, బుక్ ఫెయిర్ కార్యదర్శి వాసు, షేక్ మీరా, చంద్ర శేఖర్ రెడ్డి, రచయిత కుమార్తెలు మహతి, ప్రణతి పాల్గొన్నారు.

మాతా,శిశు సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత

ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రూ.30 లక్షలతో అధునాతన సౌకర్యాలు : మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నవజాత శిశు సంరక్షణలో భాగంగా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు రూ.30 లక్షలతో నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో అధునాతన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం నల్లగొండ జిల్లాకేంద్ర ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కేంద్రంలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఒక్కొక్కటి రూ.90 వేలవిలువ చేసే 15 రైస్ నియోటెక్ వార్మర్లను , రూ.30 వేల విలువ కలిగిన 10 నియో ఫొటోథెరఫీ సింగిల్ సర్ఫేస్ యూనిట్లను, రూ.2లక్షలా 50 వేల విలువ కలిగిన 10 ఆకాష్ సైరింగ్ పంపులను, రూ.4లక్షలా 50వేల విలువ కలిగిన 5 సెల్ కార్ పల్స్ ఆక్సీ మీటర్లను, 5 లక్షల విలువ కలిగిన 2 ట్రాన్స్క్యుటేనియస్ బిలురుబినేటర్లు, 100 మిట్టర్లు,100 బూటీలు, 200 స్వద్దేస్ బ్లాంకెట్లు,4 బబుల్ సిపిఎపి కంప్రెసర్లు, మూడు నియోనటల్ రెస్యూటేషన్ కిట్లు, ఎన్ఐబీపీ నాలుగు యూనిట్లు, 13 లీటర్ల ఆటో క్లావే, 4 రూమ్ టెంపరేచర్ థర్మామీటర్లు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నవజాత శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేశారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద జనాభా కలిగిన జిల్లా నల్లగొండ అని అన్నారు. జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రికి ప్రతిరోజు 1500 మంది అవుట్ పేషెంట్లు, వెయ్యి మందికి పైగా ఇన్ పేషెంట్లు వస్తుంటారని, ,ఇక్కడ ప్రతి నెల 600 డెలివరీలు అవుతాయని చెప్పారు. 12 ఏండ్ల క్రితం తాను ఎంఎల్ఏగా ఉన్న సమయంలో నవజాత శిశు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, తిరిగి మళ్లీ ఇప్పుడు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు రూ.30 లక్షల విలువ కలిగిన అధునాతన పరికరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆస్పత్రిని పూర్తిగా ఉస్మానియా, నీలోఫర్‌లాగా అవసరమైన సౌకర్యాలన్నీ ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే వారం నుండి గురుకులాలను తనిఖీ చేస్తామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నపిల్లల ఐసీయూను 50 పడకలకు నుండి 80 కి పెంచినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందన, ఇన్చార్జి సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆ పథకాల్లేవు

- ఆప్ ప్రకటించిన రెండు పథకాలపై రెండు ప్రభుత్వ విభాగాల పబ్లిక్ నోటీసులు
- పౌరులు అప్రమత్తంగా ఉండాలంటూ పత్రికా ప్రకటనలు
- బీజేపీ ఒత్తిడితోనే ఇదంతా.. : ఆప్
- ప్రజలను మోసం చేస్తున్న ఆప్ : బీజేపీ



న్యూఢిల్లీ : ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నా కొద్దీ.. రాజకీయం మరింత వేడెక్కుతున్నది. ఇక్కడ అధికార ఆప్ ప్రకటించిన రెండు పథకాలు ఇప్పుడు చర్చకు దారి తీస్తున్నాయి. ఆప్, బీజేపీల మధ్య మాటల యుద్ధానికి తెర లేపాయి. ఈ పథకాలేవి లేవనీ, ప్రభుత్వం వీటిని నోటిఫై చేయలేదనీ, తప్పుదారి పట్టించే పథకాల పట్ల జాగ్రత వహించాలంటూ ప్రజలను హెచ్చరిస్తూ ఢిల్లీలోని రెండు ప్రభుత్వ విభాగాలు పత్రికల్లో పబ్లిక్ నోటీసు యాడ్స్ ద్వారా వివరించాయి. ఈ రెండు పథకాలు.. ముఖ్యమంత్రి మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన. వీటి పైనే ఇప్పుడు ఢిల్లీలో చర్చ నడుస్తున్నది. అర్హులైన మహిళలకు నెలకు రూ.2100 అందించే పథకం మహిళా సమ్మాన్ యోజన. దీనికి సంబంధించి నమోదు ప్రక్రియను ఇటీవల ఆప్ అధినేత కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం అతిశీలు ప్రారంభించారు. ఇక, 60 ఏండ్లు పైబడినవారికి ఉచిత ఆరోగ్య సంరక్షణను కల్పించేది సంజీవని యోజన. అయితే, ఈ రెండు పథకాలూ అమలులో లేవనీ, ఈ స్కీమ్‌లకు సంబంధించి ఎవరికీ వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని హెచ్చరిస్తూ ఢిల్లీ ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, మహిళా, శిశు అభివృద్ధి విభాగాలు పబ్లిక్ నోటీసులను ప్రచురించాయి.ఈ రెండు పథకాలను కేజ్రీవాల్ అధికారికంగా ప్రకటించారని ఆప్ అంటున్నది. ద్వేషాన్ని నింపుకొని ఉన్న బీజేపీ ఇప్పుడు మహిళలు, వృద్ధులనూ వ్యతిరేకిస్తున్నదని ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆ పార్టీ ఒత్తిడితోనే ప్రకటనలు వెలువడ్డాయనీ, అధికారులపై చర్యలుంటాయని వివరించారు.ఈ విషయంపై కేజ్రీవాల్ ఎక్స్ వేదికగా స్పందించారు. రెండు పథకాల ప్రకటనతో బీజేపీ విలవిలలాడుతున్నదని వివరించారు. "వారు ఒక కల్పిత కేసులో రానున్న రోజుల్లో అతిశీని అరెస్ట్ చేయాలని ప్లాన్ చేశారు. దానికి ముందు, సీనియర్ ఆప్ నేత ఇండ్లల్లో సోదాలు జరుగుతాయి" అని ట్వీట్‌లో ఆయన పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలను మోసం చేస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని బీజేపీ నాయకులు అన్నారు.

ప్రయివేటు రైలు ఆలస్యానికి పరిహారం బంద్

- ఈ ఏడాది ఫిబ్రవరిలోనే సంబంధిత పథకం నిలుపుదల
- కారణాన్ని వెల్లడించని ఐఆర్‌సీటీసీ
- ఆర్టీఐ సమాధానంతో వెల్లడి



న్యూఢిల్లీ : ప్రయివేటు రైళ్లు ఆలస్యమైనందుకు ప్రయాణికులకు పరిహారం అందించే పథకాన్ని భారత రైల్వే నిలిపివేసింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దీనిని ఆపేసింది. సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ) కింద వార్తా సంస్థ పీటీఐ దాఖలు చేసిన దరఖాస్తుకు స్పందనగా భారత రైల్వేకు చెందిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) నుంచి ఈ సమాచారం అందింది. ఐఆర్‌సీటీసీ ప్రకారం.. ఈ పథకం కింద 2019 అక్టోబర్ 4 నుంచి 2024 వరకు ప్రయాణికులకు రూ.26 లక్షల పరిహారం అందింది. 2023-24లోనే ప్రయాణికులకు రూ.15.65 లక్షల పరిహారం అందించింది. ప్రయివేటు రైళ్ల ఆలస్యం విషయంలో పరిహారాన్ని అందించే పథకం 2024, ఫిబ్రవరి 15 నుంచి నిలిపివేయబడిందని ఐఆర్‌సీటీసీ వివరించింది. అయితే, ఇది నిలిపివేయటానికి గల కారణాన్ని వెల్లడించటానికి నిరాకరించింది. ఇది గోప్యమని పేర్కొనటం గమనార్హం. ఐఆర్‌సీటీసీ రెండు తేజస్ రైళ్లను నడుపుతున్నది. ఒకటి.. న్యూఢిల్లీ నుంచి లక్నో వరకు, ఇంకొకటి.. అహ్మదాబాద్ నుంచి ముంబయికి నడుస్తున్నాయి.

స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

స్కై ఫౌండేషన్ కార్యాలయంలో క్రిస్మస్ కేకును కట్ చేసి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న సంచార జాతులు, నిరాశ్రయుల కుటుంబాల చిన్నారులకు బహుమతులు, వివిధ రకాల తిను బండారాలు, ఆట వస్తువులను అందించి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేస్తూ ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవ సభ్యులు నేహా అఫ్సారి, ఇర్ఫాన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవి ష్కరణ బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎల్లా గౌరీపతిరావు హాజరై డైరీని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షులు పొద్దుటూరు రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి కొల్లూరు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఆర్.మోహన్ రావు, సుదర్శన్, జాయింట్ సెక్రెటరీ వీరబాబు, అడ్వైజర్ క్షీరసాగర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని రక్షించండి

- మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం



నవతెలంగాన-సీటీబ్యూరో


మేడ్చల్ మున్సిపల్ 1వ వార్డు పరిధిలోని శ్రీ శ్రీనివాస నగర్ కాలనీ పార్కు స్థలాన్ని రక్షించాలని కమిషనర్ నాగిరెడ్డికి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం కాలనీవాసులు కౌన్సిలర్ వీరమల్ల మానస శ్రవణ్ తో కలిసి వినతిపత్రం అందించారు. వివరాల్లోకి వెళ్తే.. సర్వే నెంబర్ 74లో శ్రీ శ్రీనివాస నగర్ పేరిట లే అవుట్ చేసి ప్లాట్ నెంబర్ 52ను పార్కు స్థలంగా అప్పటి గ్రామ పంచాయతీకి అప్పజెప్పారు. ఈ స్థలాన్ని అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మానం ద్వారా ఒక ప్రైవేట్ వ్యక్తికి పరిహారం కింద కట్టబెట్టారు. అనంతరం అతను మరొకరికి అమ్ముకున్నాడు. కాగా, మేడ్చల్ గ్రామ పంచాయతీ నుండి మున్సిపల్ గా మారిన సందర్భంలో ఈ తీర్మానాన్ని పంచాయతీ రద్దు చేశారు. సదరు స్థలాన్ని పార్కుగానే మున్సిపల్ రికార్డులో సైతం నమోదు చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటైన తర్వాత కౌన్సిలర్ మానస శ్రవణ్ చొరవతో పార్కు అభివృద్ధికి రూ. 5 లక్షలతో ప్రహరీ, గేటు ఏర్పాటు చేశారు. దీంతో ప్లాటు కొన్న వ్యక్తి కోర్టుకు వెళ్లి పనులను అడ్డుకున్నాడు. అప్పటి నుండి పార్కు స్థలంపై మున్సిపల్, అతని మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. ఇలా ఉండగా కోర్టు నుండి తుది తీర్పు రాకున్నా సోమవారం సదరు వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా పార్కు స్థలంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశాడు. దీంతో కాలనీవాసులు వెంటనే ఈ విషయాన్ని కమిషనర్ నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేసి పార్కు ను ప్రజా ప్రయోజనాలకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు కామిడి ప్రదీప్ రెడ్డి, సామ నర్సింహా రెడ్డి, గడీల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ శర్మ, సంతోష్, ఆనంద్, స్వామి, నవీన్ రెడ్డి ఉన్నారు.

7వ రోజు బుక్ ఫెయిర్‌లో..











ఘనంగా క్రిస్మస్ వేడుకలు





నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

జల్ పల్లి మున్సిపాలిటీలోని శ్రీరాం కాలనీలో గల క్యార్మెల్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్ గిద్యోన్ పర్యవేక్షణలో మంగళవారం రాత్రి క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి చర్చికి చేరుకొని ఆరాధన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చాంద్రాయణ గుట్టలో..

చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం రక్ష పురం కాలనీ బ్యూలా ప్రేయర్ హౌస్, చర్చిలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పాస్టర్ పి జాన్ పర్యవేక్షణలో బుధవారం క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి చర్చికి చేరుకొని ఆరాధన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కేక్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మామిడిపల్లిలో..



మామిడిపల్లి రంగనాయకుల కాలనీ జెరూసలేమ్ కన్వెంట్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. పాస్టర్ మున్ని మోజెస్ నాయక్ పర్యవేక్షణలో మంగళవారం రాత్రి క్యాండిల్ సర్వీస్ నిర్వహించారు. బుధవారం ఉదయం 11 గంటల నుంచి క్రైస్తవ సోదరులు నూతన వస్త్రాలు ధరించి చర్చికి చేరుకొని ఆరాధన చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సందేశాన్ని ఇచ్చారు. అనంతరం కేక్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



నవతెలంగాణ-ధూల్‌పేట్

జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఇల్యాస్ ఖురేషి బుధవారం ఆమె నివాసంలో కలసి సమస్యలపై వివరించి పాత బస్తీలో పర్యటించాలని కోరగా స్పందించిన కవిత త్వరలో పాతబస్తీలో పర్యటిస్తానని సమస్యలపై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారని ఇల్యాస్ ఖురేషి తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ వ్యవస్థాపకులు ఆల్ ఇండియా జాతీయ కార్యదర్శి బి.పురుషోత్తం



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ వ్యవ స్థాపకులు ఆల్ ఇండియా జాతీయ కార్యదర్శి బి. పురుషోత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం చిక్కడపల్లిలోని సూర్య నగర్ పార్టీ రాష్ట్ర సెంటర్ ఆఫీస్ బొద్రమోని బాబయ్య భవన్ జయప్రకాష్ నారాయణ హాల్ నుంచి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను ఇచ్చి మరిచిపోయిందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి దళితులకు ఇచ్చిన హామీల ను అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో కాలం గడిపిం దని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టి న గతి పట్టకుండా ఆరు గ్యారంటీల వాగ్దానాలను అమలు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయా ల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వానికి ఓట్లేసి గెలిపించిన ప్రజానీకానికి ఇచ్చిన ఆరు గ్యారెం టీలను తక్షణమే అమలు చేయాలని తెలం గాణ రాష్ట్ర ప్రజల కలలను నెరవేర్చాలని కోరారు. సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో అన్ని గ్రామాలలో అన్ని కార్పొరేట్ డివిజన్‌లలో పోటీ చేస్తుందని ఎవరి మద్దతు లేకుండానే పోటీలో ఉంటామని సోషలిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాధ్యతలో ఉన్నటువంటి సభ్యులు ప్రజలలో ఉండి వారి సమస్యలు ఎప్పటికి అప్పటికే తెలుసుకోవాలని వెంటనే వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేయాలని సూచించారు.

'యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నూతనంగా యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన జక్కిడి శివ చరణ్ రెడ్డిని ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను బుధవారం ఢిల్లీలో తనను నియమిస్తున్నట్లుగా ప్రకటించడం హర్షనీయమని తెలిపారు. శివ చరణ్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో యూత్ కాంగ్రెస్ అభివృద్ధికి తామంతా పాటు పడతామని అనిష్ కుమార్ తెలిపారు. పార్టీ పట్ల విధేయత, యువతి యువకుల సమస్యల పట్ల అవగాహన ఉన్న నేతను రాష్ట్రానికి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించడం పార్టీ అధినాయకత్వం దూర దృష్టికి సంకేతమన్నారు. ఖైరతాబాద్ జిల్లాలో శివ చరణ్ ఆదేశాల మేరకు పార్టీ పటిష్టతకు సైనికుల్లా తామంతా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అభిషేక్ రెడ్డి, కార్యదర్శి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సదాలక్ష్మి జయంతి వేడుకలు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ టీఎన్.సదాలక్ష్మి 95వ జయంతిని గోషామహల్ నియోజకవర్గం చుడీ బజార్ మాదిగ బందు మిత్ర సంఘం ఆధ్వర్యంలో డాక్టర్.అంబేద్కర్, డాక్టర్.లోహియా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి రమన్ సుమన్ కుమార్ ఆమె సేవలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాలలో మరవలేని సేవలు చేసిన ఉక్కు మనిషిగా పేరుగాంచిన మహిళా అన్నారు. ప్రభుత్వం ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ప్రతిష్టించి, జయంతి ఉత్సవాలు ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.యాదగిరి, అనిల్ కుమార్, సదానంద్, శ్రీహరి, తదితరులున్నారు.

'గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రిని నిర్మించొద్దు'



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఎంతో ఘనమైన చరిత్ర గల గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మా నియా ఆస్పత్రి కొత్త భవనాన్ని నిర్మించాలన్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం బీసీ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ శేఖర్ చారి అన్నారు. బుధవారం అబిడ్స్‌లో ఆయన మాట్లాడుతూ.. గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణ నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. గత కొద్ది రోజులుగా గోషామహల్ పోలీస్‌స్టేడియంలో ఉస్మానియా కొత్త భవ నం నిర్మించవద్దని స్థానిక ప్రజలు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నా ప్రభు త్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఆస్పత్రి ప్రాంగణంలో గల ఖాళీ స్థలంలో ఉస్మానియా ఆస్పత్రి కొత్త భవనం నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గోషామహల్ పోలీస్ స్టేడియంలోనే ఉస్మానియా భవనం నిర్మించాలని చూస్తే స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రజాసంఘాలతో కలిసి అడ్డుకుంటామన్నారు. హైదరాబాద్ కలెక్టరేట్, మున్సిపల్ కార్పొరేషన్ ముందు ధర్నాల నిర్వహిస్తామన్నారు. ఈ విషయంపై నగర ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అవసరమైతే వందలాది మందితో పెద్దఎత్తున అమరమణ నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు.

లోకం మెచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి



- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజా సేవలో జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. బుధవారం మాజీ ప్రధాని వాజ్‌పేయి 100వ జయంతిని పురస్కరించుకుని బంజారాహిల్స్, బసవతారక క్యాన్సర్ ఆస్పత్రిలో వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. చికిత్స పొందుతున్న చిన్నారులకు చెంతకు వెళ్ళి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోని వారికి పండ్లు, పుస్తకాలు ఇతర సామగ్రి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మానవత దృక్పథంతో నడిచే స్వచ్ఛంద సంస్థలు భారతదేశంలో నిస్వార్ధ సేవలు అందిస్తున్న కారణంగా అనేకమందికి వివిధ రకాల సేవలతో పాటు ఆరోగ్య సేవలు సైతం అందుతున్నాయన్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సహకారంతో ఏర్పాటు చేసిన బసవతారకం ఎండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ప్రపంచ దేశాల ఖ్యాతి సంపాదించడంతో పాటు ఇక్కడికి వస్తే క్యాన్సర్ జబ్బు నయమైతుందని ధీమాలో ఉన్నారని చెప్పారు. అనంతరం ఆస్పత్రి సీఈఓ కృష్ణయ్య ఇతర సభ్యులతో కలిసి ఇటలీ వచ్చిన వార్త కథనాల గురించి అడిగి తెలుసుకుని ట్రస్టు ఆసుపత్రిలో మానవతా దృక్పథం అనేది చాలా ముఖ్యమని కఠిన నిర్ణయాలను అవలంబించకుండా మానవతా దృక్పథంతో సేవలందించే ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రికి ఏ అడ్డంకులు రాకుండా చూడాలని ఆదేశించడంతో పాటు ఆసుపత్రిలో జరిగే సేవలు గురించి ఆరా తీస్తూ వివిధ అంశాలను క్షుణ్ణంగా చర్చించి అభిప్రాయాలు పంచుకొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు బంగారు శృతి, డా.గౌతమ్ రావు, పెద్దిరెడ్డి, ప్రేమ్ సింగ్ రాథోడ్ ,ప్రేమ్ రాజ్, భోజిరెడ్డి, బంగారం చంద్రశేఖర్, గడ్డం వెంకటస్వామి, రాంమోహన్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమకు ప్రతీక క్రిస్మస్..

- ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రేమకు ప్రతీక క్రిస్మస్ పండుగ అని చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫీకర్ అలీ అన్నారు. పెట్ల బుర్జ్ పత్మాస్ ప్రేయర్ హౌస్ (చర్చ్) లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సంఘ పెద్దలు బ్రదర్ తిప్పర్తి తిమ్మోతి ఆధ్వర్యంలో బ్రదర్ సల్మాన్ రాజ్ దైవ ఆరాధన, క్రీస్తు పుట్టుక ప్రత్యేక సందేశం వినిపించారు. అనంతరం పాటలు పాడుచు, క్రీస్తును ప్రకటిస్తూ బహిరంగ సువార్త ర్యాలీ నిర్వహించారు. పాపులను రక్షించుటకు యేసు క్రీస్తు పుట్టేనని ఈ మాట నమ్మదగిన పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదని బ్రదర్ తిప్పర్తి తిమ్మోతి అన్నారు. నేనే మార్గం, సత్యం, జీవం అని బైబిల్ లో దేవుడే చెప్పారని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అందరూ కలిసి ప్రేమ, సమాధానం కలిగి పండగ నిర్వహించుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సెంటనరీ మెథడిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

అబిడ్స్ చాపెల్ రోడ్డులోని సెంటనరీ మెథడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి అనిల్ కుమార్, బిషప్ డాక్టర్ ఎంఎ డానియల్, బ్రో సాయి ఏ క్రిస్టోఫర్, పాస్టర్ రేవా జీడి అనిల్ కుమార్, అసోసియేట్ పాస్టర్ రేవా వై, ఎం.భాస్కర్, ఎం.బిషప్, అసోసియేట్ పాస్టర్‌లు రేవా ఎం.జోసఫ్, ఎం.జయపాల్ పాల్గొని ఆరాధన సేవ చేసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ శిరీష రాణి తదితరులు..

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగాన్ని సవరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో రాష్ట్ర బీసీ లెక్చరర్స్ సంఘం సమావేశాన్ని సంఘం అధ్యక్షులు కె.సుదర్శన్ అధ్యక్షత, విటల్ సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బీసీలకు ఉద్యోగ ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు కల్పించాలని ఎస్సీ, ఎస్టీలకు ఉన్న మాదిరిగా బీసీలకు కూడా అట్రాసిటీ ప్రొటెక్షన్ కల్పించాలన్నారు. గత 70 సంవత్సరాల నుండి జరుగుతున్న అన్యాయం గురించి పోరాటడానికి నిర్ణయం తీసుకున్నామని బీసీ విద్యార్థుల యొక్క సంక్షేమ ఉన్నత చదువులకు ప్రోత్సాహం, ఇతర దేశాలలో చదివే పిల్లలకు ప్రోత్సహాకాలు స్కాలర్‌షిప్‌లపై నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బీసీ హాస్టల్ యొక్క నిర్మాణం, నాణ్యత, ఆహారం, ఆరోగ్యం పరిరక్షించడంపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. విద్యార్థి సంక్షేమ ప్రధాన ఏజెండా, ఉపన్యాసకుల ఉపాధ్యాయుల సంక్షేమమే మా రెండవ ఏజెండా.. అధ్యాపకుల సర్వీస్ నిబంధనలను సులభతరం చేయు విధంగా కట్టుబడి ఉండడం - కళాశాలలో పాఠశాలలో అభివృద్ధికి పాటుపడాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్, కోశాధికారి బుడిగే కొండయ్య, ఉపాధ్యక్షులుగా పరుశురాములు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, స్రవంతి, వెంకట రాములు, మోడల్ స్కూల్ ప్రతినిధి జమల పురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి



- ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ సురేష్

నవతెలంగాణ-అంబర్‌పేట

భారతదేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచ వ్యాప్తంగా చాటి చెప్పిన నేత వాజ్ పేయి అని బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ అన్నారు. బుధవారం వాజ్ పేయి శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాంచందర్‌రావుతో కలిసి మాజీ ప్రధాని వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేవైఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషం. దేశ ప్రజలకు స్ఫూర్తి ప్రదాత వాజ్ పేయి. పార్లమెంట్‌లో బలనిరూపణ విషయంలో అనేక మంది ఇతర పార్టీలో ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా, నీతి, నిజాయితీగా వ్యవహరించి పదవిని కోల్పోయిన మహనీయుడు వాజ్ పేయి అని కొనియాడారు. వాజ్ పేయి అడుగుజాడల్లో ఆయన ఆశయాలను అమలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్రమోడీ అని కొనియాడారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు.



నవతెలంగాణ-ముషీరాబాద్

37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో రచయితలు స్టాల్ లో రోహిత్ సాయి రచించిన ప్రియ భారత జననీ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, రచయిత రోహిత్ సాయి, తెలంగాణ పీపీఏఐ సంఘ అధ్యక్షుడు సాగర్ల రఘు, జయశ్రీ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా శతబ్ధి ఉత్సవాల్లో భాగంగా బుధవారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ట్యాంక్ బండ్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్
క్రిస్మస్ పండుగ సందర్భంగా అగపే బాపిస్టు చర్చి సభ్యులు ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత సుధీర్ రెడ్డితో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు కృప ప్రజలందరీపై ఉండాలని, ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘ సెక్రెటరీ శ్రీనివాస్, ఎవానందం, బెంజిమెన్, జోసెఫ్, జైపాల్, జేమ్స్, కేదారి విష్ణు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లాలోని మోయినాబాద్ మండలం మేడిపల్లి గ్రామంలో గల శివాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రవీణ్, రాజు, యాదయ్య, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ- నాగోల్

అమెరికా క్రికెట్ బోర్డు చైర్మెన్‌తో టీడీసీఏ భేటీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
అమెరికా (యూఎస్ఏ) క్రికెట్ బోర్డు చైర్మెన్ పీసీకే వేణురెడ్డితో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్స్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. అమెరికా జాతీయ జట్టులో తెలుగు క్రికెటర్లు, ముఖ్యంగా పాలమూరు జిల్లా మూలాలు గల ఆటగాళ్ల ప్రాతినిధ్యం ఉండటం ఎంతో సంతోషం అని వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ గ్రామీణ క్రికెటర్లలో ఎంతో ప్రతిభ దాగి ఉందనీ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు అవకాశాలు దక్కటం లేదన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యూఎస్ క్రికెట్ బోర్డు ముందుకు రావాలని వేణును వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు టీడీసీఏ ముందుకు రావటం హర్షనీయని వేణురెడ్డి తెలిపారు. సమాన అవకాశాలు, పారదర్శకతతోనే విజయాలు సాధ్యపడతాయన్నారు. టీడీసీఏకు అవసరమైన సహకారం అందించేందుకు ఆలోచన చేస్తామని తెలిపారు. ఈ భేటీలో టీడీసీఏ నాగర్‌కర్నూల్ జిల్లా కన్వీనర్ ఎ.సురేందర్ రెడ్డి ఉన్నారు.

'భారత జాతి గర్వించదగ్గ నేత వాజ్‌పేయి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్
భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి భారత జాతి గర్వించదగిన గొప్ప నేత అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై.. అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ రాజకీయాల్లో నైతిక విలువలకు పట్టం కట్టిన గొప్ప నాయకుడిని కొనియాడారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడారని, ప్రధానిగా సైనిక శక్తిని, రక్షణ రంగాన్ని ఎంతగానో బలోపేతం చేశారని గుర్తు చేశారు.
అదేవిధంగా దేశం అభివృద్ధి చెందాలంటే రోడ్ల కనెక్టివిటీ ద్వారా అభివృద్ధి చెందుతుందని గ్రహించి ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీ పెంచారన్నారు. జాతీయ రహదారుల రూపకల్పనలో తనదైన ముద్ర వేశారని.. ఆయన గొప్పతనం మరువలేనిదన్నారు. తన జీవితాన్ని జాతీయ భావ సిద్ధాంతానికి అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, కార్పొరేటర్ గూడెపు ఇంద్రసేన, నాదర్ గుల్ రైతు సహకార సంఘం బ్యాంక్ మాజీ చైర్మెన్ పెత్తుల పుల్లారెడ్డి, డైరెక్టర్లు తోట ప్రతాప్ రెడ్డి, గిరిరాజు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనం మెచ్చిన నాయకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి
నవతెలంగాణ- నాగోల్
మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జనం మెచ్చిన నాయకుడు అని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల్ అరుణ సురేందర్ నాథ్ యాదవ్ అన్నారు. నాగోల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి 100వ జయంతిని పురస్కరించుకొని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్ర నథ్ యాదవ్, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొత్త అడుగులు వేయడానికి, ప్రయాణం చేయడానికి ఎప్పుడూ భయపడని వ్యక్తిత్వం వాజ్‌పేయి సొంతం అంటూ కొనియాడారు. రాజకీయాలు చేసే వారు చాలా మంది ఉన్నారు కానీ.. సుపరిపాలన అందించే మహానుభావుల సంఖ్య చాలా తక్కువ అని అన్నారు. భారత రాజకీయాలకు మార్గదర్శకుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని కొనియాడారు. అనంతరం మున్సిపల్ మహిళా సిబ్బందిని సన్మానించి..వారికి చీరలు పంపిణీ చేశారు.



పడి పూజలో నాయకులు



నవతెలంగాణ- బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన బరూర్.అశోక్ బుధవారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి హాజరయ్యారు. తర్వాత తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. అనంతరం అశోక్ ఎమ్మెల్యేకు జ్ఞాపికను బహుకరించి, కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న జీఎంఆర్ ఫంక్షన్ హాల్లో గురుస్వామి భీమిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప స్వామి పడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత



నర్సింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమిడి స్వప్న జంగారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలను తిరుపతి రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, మౌనిక రెడ్డి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డి



నవతెలంగాణ-హయత్‌నగర్
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడి ఎన్నికలు ఆగస్టు, సెప్టెంబర్‌లో నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో 2 లక్షల 16 వేల 115 ఓట్ల మెజార్టీతో జక్కిడి శివ చరణ్ రెడ్డి ఘనవిజయం సాధించారు. ఈ మేరకు బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా జక్కిడి శివ చరణ్ రెడ్డిని అధికారికంగా ప్రకటించి.. నియామక పత్రాన్ని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ అందజేశారు.

యువత క్రీడల్లో రాణించాలి

మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్
నేటి సమాజంలో విద్యార్థులతో పాటు యువత క్రీడల్లో రాణించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లో వివిఎస్‌వై బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్



మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, నేటి యువతకు శారీరక శ్రమ లేని కారణంగా అనారోగ్యాల భారిన పడుతున్నారని పేర్కొన్నారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు మనోధైర్యం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ది భాగ్యనగర్ రైతు సహకార సంఘం బ్యాంక్ చైర్మెన్ మర్రి నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్ రెడ్డి, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్టగళ్ల జగన్, నాయకులు బంగారి మురళీమోహన్, వి.మల్లేష్ యాదవ్, వి.కృష్ణ యాదవ్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బుధవారం మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. తర్వాత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి.. కేక్ కట్ చేయించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, ఏనుగు రాంరెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చంపాపేట్





క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 13వ డివిజన్ మల్లాపూర్‌లో ఉన్న బాలాజీ నగర్‌లో సుజన ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్ పాషా, స్టీఫెన్ క్రైస్తవ సోదరులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



యాకుత్‌పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ పరిధిలోని ఫెయిత్ బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ్ డాక్టర్ ఆర్. భీముడు నాయక్, పాస్టర్ అసోసియేట్ రేవ్ ఆర్. మంజుల నాయక్ ఆధ్వర్యంలో బుధవారం

'ప్రధాన రహదారి కూడళ్ల విస్తరణను స్వాగతిస్తున్నాం'



నవతెలంగాణ- బడంగ్‌పేట్
బడంగ్‌పేట్, నాదర్‌గుల్ ప్రధాన రహదారి కూడళ్ల విస్తరణను స్వాగతిస్తున్నామని బీజేపీ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ లోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకట్ రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి నిన్న బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించడం జరిగిందని, అందులో భాగంగా బడంగ్‌పేట్ నుండి నాదర్‌గుల్ ప్రధాన రహదారి కూడళ్ళ విస్తరణ చేయాలని అధికారులను ఆదేశించడాన్ని బీజేపీ పార్టీ పూర్తిగా స్వాగతిస్తుందని, 150 ఫీట్ల రోడ్డును 100 ఫీట్లకు కుదించి, కూడళ్ళ విస్తరణ ఎలా చేస్తారని ప్రశ్నించారు. బడంగ్‌పేట్, నాదర్‌గుల్ ప్రధాన రహదారిపై గల మూడు కూడళ్ళ విస్తరణను మేము స్వాగతిస్తున్నామని, కానీ కార్పొరేషన్‌లో 100 ఫీట్లకు కుదిస్తూ కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిందన్నారు. కార్పొరేషన్‌కు చెందిన కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాల కారణంగా రోడ్డు తగ్గించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతిపాదించిన రోడ్డును ఎలా తీర్మానం చేసి, కుదిస్తారని వెంకట్ రెడ్డి నిలదీశారు. మున్సిపల్ కాలనీ, శ్రీ గాయత్రి హిల్స్, మారుతి నగర్‌లో గల పలు పబ్లిక్ పార్కులను కార్పొరేషన్‌కు చెందిన బడా రాజకీయ నాయకులు కబ్జాలను ప్రోత్సహించి, అక్రమ నిర్మాణాలు చేయడం జరిగిందని ఆరోపించారు. బీజేపీ ఆధ్వర్యంలో పార్కు స్థలాల ఆక్రమణపై ఇప్పటికే హైడ్రాకు ఫిర్యాదు చేయడం జరిగిందని, హైడ్రా ప్రతినిధులు వచ్చి కబ్జా స్థలాలను పరిశీలించడం కూడా జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి పూర్తి సహాయ సహకారాలు అందించి, కబ్జా గురైన ప్రభుత్వ ఓపెన్ స్థలాలు, పార్కులను కాపాడాల్సిందిగా కోరారు. అదే విధంగా ఏడాది పైగా ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణ పనులు ఆగిపోయాయని, దానిని కూడా పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామిడి శూరకర్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా సత్యనారాయణ

నవతెలంగాణ - దిల్ సుఖ్ నగర్
కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే అతి సాధారణమైన కార్యకర్త కూడా అత్యంత కీలకమైన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నిక కావచ్చు అని బుడ్డ సత్యనారాయణ నిరూపించారు. ప్రతిష్టాత్మకమైన మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బుడ్డ సత్యనారాయణ ఇటీవలనే ప్రమాణస్వీకారం చేశారు. అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ జెండా విడువను అని సత్యనారాయణ ప్రమాణం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎన్నో రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్న కూడా ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి క్రమశిక్షణతో కూడిన నిజమైన కాంగ్రెస్ నాయకుడు బుడ్డ సత్యనారాయణ. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అప్పటి అధికార పార్టీకి చెందిన నేతలు ఎన్నో ఒత్తిడులు చేసినప్పటికీ బుడ్డ సత్యనారాయణ కాంగ్రెస్ కండువాను మార్చలేదు. అప్పటి అధికార పార్టీకి చెందిన నేతలు పైసలు, పదవులు ఆశ చూపెట్టిన కూడా బుడ్డ సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు తప్ప మరో పార్టీ మారలేదు. మన్సూరాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న సత్యనారాయణ అంచెలంచెలుగా ఎదిగి నేడు అత్యంత కీలకమైన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఇటీవల ప్రమాణస్వీకారం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎంతో కీలకమైన మన్సురాబాద్ డివిజన్ కు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్నారు. ఆదివాసీ ఎరుకలి గిరిజన సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణ ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. కరుడు గట్టిన కాంగ్రెస్ వాదిగా సత్యనారాయణకు పార్టీలో గుర్తింపు ఉన్నది.
2019 పార్లమెంటు ఎన్నికల్లో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేశారు. నాటి ఎంపీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఎంపీగా విజయం సాధించడంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కీలక పాత్ర పోషించింది. మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కలిపి యాభై వేల ఓట్ల పైగా ఆధిక్యం రాగా ఒక్క ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి యాభై వేల పైగా ఓట్ల ఆధిక్యత వచ్చింది. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి నాటి ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి మెజార్టీ రావడానికి కృషి చేసిన వారిలో బుడ్డ సత్యనారాయణ ఒకరు. కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన రేవంత్ రెడ్డి అనంతరం జరిగిన లోకసభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి పోటీ చేశారు. ఈ ఎన్నిక అటు రేవంత్ రెడ్డికి ఇటు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకం కావడంతో సత్యనారాయణ లాంటి కాంగ్రెస్ నేతలు చాలా సీరియస్‌గా పని చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఎరుకలి సామాజిక వర్గం నుంచి తనకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించడం అదృష్టం అన్నారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అత్యంత వెనుకబడిన ఆదివాసీ గిరిజన ఎరుకలి సామాజిక వర్గం నుంచి డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌కి సత్యనారాయణ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమం లక్ష్యంగా పని చేస్తున్నారని.. ఆ దిశగా మార్కెట్ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. సామాన్య కార్యకర్తగా



రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తనకు హైదరాబాద్ మార్కెట్ కమిటీలో డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. తనకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్ రెడ్డిలకు సత్యనారాయణ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.







బహదూర్ పుర నియోజక వర్గం చందూలాల్ బరాదరి లో పత్మాస్ ప్రేయర్ హౌస్ అధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చారు. క్రీస్తు పుట్టుక లోకమునకు వెలుగు, సమాధాన కర్త అని క్రిస్మస్ ప్రత్యేకతను బ్రదర్ డానియల్ తెలిపారు. నవతెలంగాణ - ధూల్‌పేట్

నవతెలంగాణ

మనుగు తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

9

గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యేకు వీఎంఆర్ సేవా సమితి ఆహ్వానం



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధి హెచ్ఎంటి కాలనీ శ్రీ నల్ల పోచమ్మ గుడి వద్ద వంగవీటి మోహనరంగా వర్ధంతి సందర్భంగా వీఎంఆర్ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కూన శ్రీశైలం గౌడ్‌ను వీఎంఆర్ సేవా సమితి ఆహ్వానించింది. అధ్యక్షులు లింగ రవి, ఉపాధ్యక్షులు వీల్లమూర్తి, ట్రెజరర్ తోట రామ్మోహన్, వెంకట సనక, జగన్మోహన్, కిషోర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..



బెంగళూరు కేక్ కేఫ్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరైన చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుదర్శన్ రెడ్డి నగర్ లో రుద్రేష్ నూతనంగా ఏర్పాటు చేసిన " బెంగళూరు కేక్ కేఫ్ "(ది టేస్టీ బేకరీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరుకుపల్లి సుదర్శన్ రెడ్డి , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి విచ్చేసి బేకరీని బుధవారం ప్రారంభించారు. నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కష్ణ, నర్సింహా రెడ్డి, చక్రి,బాలరాజు, ఎశ్వంత్, నవీన్ రెడ్డి, చిత్తారి, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, నాగదీప్ గౌడ్, వర్మ, ప్రణీత్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

చింతల్ 128 డివిజన్ రంగానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను బుధవారం కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భ శ్రీశైలం గౌడ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ మీ కాలనీ అభివద్ధికి కషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు, ట్రెజరర్ సరోజ, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ, గుమ్మడి రామకష్ణ, మహేష్, పద్మజా రెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



వాజ్‌పేయి జయంతి సందర్భంగా దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ -.కూకట్ పల్లి

అటల్ బీహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ రాఘవేంద్ర నగర్ లో స్వచ్ఛభారత్ నిర్వహించారు. అలాగే పేదలకు 500 దుప్పట్ల పంపిణీ చేశారు. అల్విన్ కాలనీ డివిజన్ లోని రాజేశ్వరి వద్ధాశ్రమంలో, వద్ధులకు పండ్ల పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఎల్ నరేందర్ రెడ్డి, చెన్నమనేని స్రవంతి, కుమార్ యాదవ్, టప్ప రఘు, రాజు, రమేష్, నర్సింగ్ యాదవ్, కమలాకర్ రెడ్డి, నరసింహ చారి, లక్ష్మి, రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఏసు దీవెనలు ప్రతి కుటుంబంపైనా ఉండాలి

- పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి



అందరూ సుఖ సంతోషాలతో ఉండాలనేదే క్రీస్తు బోధనలోని సారాంశం అని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం సభ్యులు పాస్టర్ లు క్రిస్టియన్స్ సోదరుల మధ్య, వివేకానంద నగర్‌లోని ఆయన నివాస కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ జీవితంలోని అశాంతిని, అజ్ఞానాన్ని తొలగించడానికి, సమాజాన్ని అంధకారం నుంచి వెలుగు దిశగా నడిపించడానికి, మూర్ఖుల దురాగతాలను భరించి, అవమానాలను సహించి చివరికి క్రీస్తు సిలువనెక్కారన్నారు. ఆయన జన్మదినం అని, శత్రువును సైతం ప్రేమించమన్న యేసు బోధన, శాంతి సమాజ స్థాపనకు ఉత్తమ మార్గం అన్నారు. కరుణామయుడైన యేసు దీవెనలు మీ ఇంటిల్లిపాదికీ అందాలని కోరుతూ, అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నీరుడి రాజు,మోజెస్,పి ఎల్ ప్రసాద్,రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ,భాస్కర్,బుల్లెట్ రవి,జాన్,గుడ్ల శీను,చంద్రయ్య,దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.



కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-బాలానగర్

బోరబండ గ్రాయత్రినగర్ లోని స్థానిక కష్ణవేడి టాలెంట్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీస్తు జననానికి సంబంధించి చిన్నారులు చేసిన నత్య ధారావాహిక, నాటక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తన్నీరు వేణుగోపాల్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకం : టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

బాలానగర్ : బాలానగర్, ఫతేనగర్ తదితర డివిజన్ల ప్రార్థన మందిరంలో పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రేమ, శాంతి, ఆధ్యాత్మిక చింతనకు ఏసు క్రీస్తు ప్రతీక అని, ఏసు క్రీస్తు శాంతిదూత అని, అందరికీ ఆదర్శప్రాయుడని తెలిపారు ఏసు బోధనలు ప్రపంచ మానవాళికి ఎంతో దోహదం చేస్తున్నాయని,శాంతి సమానత్వం ప్రేమ ఆప్యాయత అనురాగాలు ఈ లోకం మనుగడకు ప్రపంచ మానవుల శ్రేయస్సుకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవారింటి మస్తాన్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి నెల్లి, లంక రాజ్ కుమార్, ఆది రెడ్డి, ఆదినారాయణ, సతీష్ రెడ్డి, పల్లపు వేణు, బొంత రవి కుమార్, అప్పారావు, కష్ణ మూర్తి, మోహన్, జాకిర్, క్రైస్తవ సోదరులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలో కార్పొరేటర్ సతీష్ గౌడ్..



బాలానగర్ : ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ పీస్ టెంపుల్, శివశంకర్ నగర్ కాలనీ లోని జీబియస్ మినిస్ట్రీ లో క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్ సతీష్ గౌడ్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్, పాస్టర్ శాంతి కుమార్, పాస్టర్ జాన్ పాల్,పాపారాయుడు, బాగయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ.

దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్‌లో క్రిస్మస్ పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి నివాసమునకు కౌన్సిలర్, బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నేత శంభీపూర్ క్రిష్ణ విచ్చేసి పాల్గొన్నారు.. అనంతరం రంజిత్ రెడ్డి కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి చిన్నారిని ఆశీర్వదించారు.కౌన్సిలర్లు జోస్సిన్ సుధాకర్ రెడ్డి, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ క్రిస్మస్ శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్ : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను బుధవారం ఆయన నివాసం వద్ద నియోజకవర్గంలోని ప్రజలు, యువజన నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులుకలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అందరం కలిసికట్టుగా ఉంటూ.. కుల మతాలకు అతీతంగా మన నియోజకవర్గ అభివద్ధికి



కృషి చేస్తానని హామీనిచ్చారు.



ప్రేమ, ఆనందం, కరుణలతో కూడిన పండుగే క్రిస్మస్

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ప్రేమ, ఆనందం, కరుణలతో కూడిన పండుగే క్రిస్మస్ అనిఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ అన్నారు. 129-సూరారం డివిజన్ స్కందానగర్ లోని "మరనాత బైబిల్ మిషన్ దేవాలయం" నందు రెవ.తిమోతి రాజు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు ప్రభు దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నాయకులు దొడ్ల ఆంజనేయులు, దొడ్డ శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్

కూకట్ పల్లి : మూసాపేట్ డివిజన్ జనతా నగర్‌లోని న్యూ అపోస్టలిక్ చర్చిలో క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ హాజరై, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం, క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని

యువ నాయకులకు వాజ్‌పేయి జీవితం స్ఫూర్తి దాయకం



కూకట్‌పల్లిలో..

- కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

వాజ్‌పేయి జీవితం యువ నాయకులకు స్ఫూర్తి దాయకమని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా బీజేపీ మూసాపేట్ డివిజన్ ఉపాధ్యక్షులు రవి గౌడ్ ఆధ్వర్యంలో జనతా నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ పాల్గొని వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుపరిపాలన ప్రదాత, స్వచ్ఛమైన రాజకీయాలు నేర్పిన నేత, పేదల సంక్షేమమే తన ధ్యేయమని,అభివద్ధి తన మార్గం అని చాటి చెప్పిన ఘనుడు అటల్ జీ అన్నారు. ఈ దేశంలో ఉన్న మారు మూల ప్రజల చైతన్యం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ, వారికి సరైన రవాణా సౌకర్యం కోసం గ్రామీణ సడక్ యోజన పేరుతో,స్వర్ణ చతుర్భుజి అనే పేరు తో, రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేశారాని గుర్తు చేశారు. వీధి దీపాలు కావచ్చు, నాడు పాకిస్తాన్‌తో కార్గిల్ యుద్ధం సంభవించిన సమయంలో వారు సమయస్ఫూర్తితో సైనికులందర్నీ, ఈ దేశ విశిష్టతపై దాడి జరుగుతున్న విషయాన్ని క్లుప్తంగా వర్ణించి, యుద్ధంలో గెలుపు మార్గాలను సూచించిన విషయాలను గుర్తు చేశారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావు , సీనియర్ నాయకులు మల్లేష్ గౌడ్ , రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ సద్గుణ రెడ్డి , సదానంద్ శైలేష్ , మనోహర్ , ఐలయ్య యాదవ్ , రమేష్ నాయర్ , శోభ రాజన్, తిరుపతి రెడ్డి , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో వారి చిత్రపటానికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత సింహారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వాజ్ పేయ్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. వాజ్ పేయ్ దూరదృష్టి వల్లే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నదన్నారు వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రభాకర్ రెడ్డి,నర్సింహా రెడ్డి, రాజు, అరవింద్, చక్రి, బాలరాజు, ఎశ్వంత్, ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ ఇంకాఈస్ సర్కిల్ లో బీజేపీ అధ్యక్షులు నరేంద్ర చౌదరి అధ్యక్షతన వాజపేయి శత జయంతి సందర్భంగా



నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో

నిర్వహించిన కార్యక్రమంలో పలువురు అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం నేతలు మాట్లాడుతూ నేటితరం రాజకీయ నాయకులు వాజ్‌పేయిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ డా. ఎం.ఆర్.ఎస్ రాజు, జిల్లా కార్యదర్శి ప్రొఫెసర్ చంద్రమౌళి,జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ సుమన్ రావు,ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు మదన్ గౌడ్, సత్యనారాయణ,శివకుమార్ , కార్యదర్శి నల్లమోతు నరేష్ ,మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ గ్రామంలో..



వాజపేయి శత జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ - కూకట్ పల్లి

భారత మాజీ ప్రధాని,భారతరత్న, వాజ్‌పేయిశతజయంతి వేడుకల్లో భాగంగా, కూకట్ పల్లీ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, ఎంపీ ఈటల రాజేందర్ , వడ్డేపల్లి రాజేశ్వరరావులు వాజ్‌పేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం కార్యాలయం ఎదుట నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి దాతలను అభినందించారు. అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదని తెలియజేస్తూ, ఇంత మంచి కార్యక్రమాన్ని చేస్తున్న నిర్వాహకులను అభినందించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్చనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్, డివిజన్ అధ్యక్షులు కూకట్ పల్లీ అసెంబ్లీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధికి యగంధర్ రెడ్డి వితరణ

నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలను సంప్రదించడంతో ఒక్కరొక్కరుగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ధన, వస్తు రూపేణ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజునగర్‌లోని ఆలయానికి బుధవారం కాంగ్రెస్ కూకట్ పల్లి నియోజకవర్గం ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి విచ్చేసి ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.80 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డిని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, మట్టే ప్రసన్న కుమార్, స్వాతి, పలమారి రాజు, విజయ్ కుమార్, రమేష్, వెంకట్ రెడ్డి, దర్శన్, శ్రావణ్ కుమార్, సుజాత, తులసి, సోని, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీల సమగ్రాభివృద్ధి



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 128 - చింతల్ డివిజన్ రంగా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శులు, సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలలో గత పదేండ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో కూడా కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ మండవ రాంప్రసాద్, ట్రెజరర్ సరోజ, జాయింట్ సెక్రెటరీ ఎంపీ సత్యనారాయణ, కమిటీ మెంబర్స్ గుమ్మడి రామకష్ణ, మహేష్, ఆనంద్, సురేందర్, నరసయ్య, ఎల్లప్ప, కేశవ, కరుణాకర్, పద్మజా రెడ్డి, శాంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం 2025 నూతన కాలమానాన్ని ఆవిష్కరణ, , నూతన కమిటీ సభ్యులను పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య హాజరయ్యారు. నియోజికవర్గ నూతన అధ్యక్షులు బురుగు లక్ష్మీనారాయణ ని సన్మానించి నూతన 2025 కాలమానాన్ని ఆవిష్కరించారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, కౌన్సిలర్లు ఎలుగారి సత్యనారాయణ, భరత్ కుమార్, రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కాచిగూడ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, సభ్యులు లక్ష్మీనారాయణ ప్రదీప్, జిల్లా నాయకులు మామిళ్ల శ్రీనివాస్, ప్రధాన సలహాదారు సర్కిల్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి బర్మ ప్రవీణ్, రాజేంద్ర, కోశాధికారి జంగిటి రవి, ఉపాధ్యక్షులు సాయిని శ్రీనివాస్, పుప్పాల భాస్కర్, కొత్తకొండ శ్రీనివాస్, పందిరి యాదగిరి, కుల సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

10

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com



ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్‌లో ఉన్న వివిధ చర్చిల క్రిస్మస్ వేడుకలుల్లో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు కిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ కృపారావు, లక్ష్మి నారాయణ, వెంకటేష్, నరేందర్, శ్రీహరితో పాటు బీఆర్ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

బుక్ ఫెయిర్‌ను సందర్శించిన జానారెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

మాజీ ఎమ్మెల్యే కుందూరు జానారెడ్డి బుధవారం హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు యాకూబ్, సెక్రటరీ ఆర్.వాసు, వైస్ ప్రెసిడెంట్ శోభన్ బాబు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం జానారెడ్డి తనకు కావాల్సిన పుస్తకాలను తానే స్వయంగా ప్రతి స్టాల్‌కి వెళ్లి కొనుగోలు చేశారు. అనంతరం ఆర్గనైజర్లని అభినందించారు.

సకాలంలో ఓయూ డైరీ, క్యాలెండర్స్ విడుదలయ్యేనా..?

- ఈసారి క్యాలెండర్స్, ఇన్వర్మేటిక త్వరలోనే ఆవిష్కరించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు..!
- గతంలో తీవ్రమైన జాప్యం



నవతెలంగాణ-ఓయూ

ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం 108 ఏండ్లకు చేరుకుంటోంది. ఇక ఈ విశ్వవిద్యాలయంకు ఇటు రాష్ట్ర ఉన్నత విద్యామండలిలో అటు విద్యా సంస్థల్లో, విద్యార్థులు, ప్రొఫెసర్స్, ఉద్యోగులు, సిబ్బందితో పాటుగా దేశ విదేశాల్లో ఓయూకు బలమైన ఆలూమిని ఉంది కాబట్టి యూనివర్సిటీ డైరీ, క్యాలెండర్స్‌కు విపరీతమైన అభిమానులు ఉన్నారు. ఇక వీరే కాకుండా అనుబంధ కళాశాలలో కూడా ఎక్కువ సంఖ్యలో డైరీ, క్యాలెండర్ ప్రియులు ఉన్న సంగతి అందరికీ తెలిసిందే.

సకాలంలో విడుదల కాక అసంతృప్తి..

ఇలాంటి ఓయూ డైరీ, క్యాలెండర్స్ గత కొన్ని ఏండ్లుగా సకాలంలో అందుబాటులోకి రాకపోవడంతో పలువురు అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో జనవరి నెల చివరి సమయం, లేదా ఫిబ్రవరి మొదటి వారంలో కూడా అత్యంత జాప్యంతో డైరీ, క్యాలెండర్లు మార్కెట్‌లోకి రావడంతో పలువురు విద్యార్థులు ఓయూ ప్రెస్ వద్ద ఉన్న కౌంటర్స్ వద్దకు వచ్చి డైరీ, క్యాలెండర్స్ కోసం ఎదురు చూసే వారు. ఇలా జాప్యంతో యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా, ఔన్నత్యం కాస్త మసక బారుతోంది. ఇక జాప్యంగా వచ్చినా డైరీ, ఇన్వర్మేటికలో అనేక భాష దోషాలు (అక్షర దోషాలు), కొందరు హోదాలు డిజిగ్నేషన్స్ తప్పులు పడటం, మరికొన్ని ఫోన్ నెంబర్స్ కూడా తప్పులు రావడం జరుగుతోంది. ఇలా గతంలో ఏమరపాటుగా కాకుండా అలవాటుగా మారిపోవడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అఫిలియేటెడ్ కాలేజీలే ముందు..

వాస్తవానికి ఓయూ పరిధిలో పలు ప్రయివేటు, డిగ్రీ, పీజీ, హోటల్ మేనేజ్మెంట్, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ లాంటి (అఫిలియేటెడ్), కళాశాలలకు చెందిన డైరీలు, క్యాలెండర్‌లు డిసెంబర్ నెలలో పంపిణీ చేస్తున్నారు. వాటికి మార్గదర్శనం అయిన ఓయూ మాత్రం ఈ విషయంలో ఎందుకు జాప్యం చేస్తోందో నేటికి అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. ఇక ఇక్కడ ఉందని పలువురు అంటున్నారు. అంత సీనియర్స్ ప్రొఫెసర్స్, అనుభవం కలిగిన అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్స్ ఉన్నా పద దోషాలు, ఫోన్ నెంబర్ల తప్పులు, వివిధ హోదాల తప్పులు ప్రింటింగ్‌లో జరుగుతునే ఉన్నాయి. దీని వలన ఆలస్యం కావడంతో పాటుగా, ఆర్థికంగా కూడా కొంత నష్టం జరుగుతోంది. అయినా గత పాలకులు వీటి నుంచి పాఠాలు నేర్చుకోకపోగా పదే పదే ఇలా పునరావృతం కావడంతో యూనివర్సిటీ ప్రతిష్ట మసక బారుతోంది.

అధిగమించేనా? సకాలంలో విడుదలయ్యేనా?

మరి పైవిషయాలను, గతంలో జరిగిన లోటుపాట్లు, సవరించుకొని ఇలాంటి తప్పిదాలు జరకుండా, యూనివర్సిటీ ధనం వృధా కాకుండా ప్రస్తుత వీసీ, యూనివర్సిటీ అధికారులు ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకుంటారో, యూనివర్సిటీ ప్రతిష్టాత్మకతను ఎంత వరకు పెంపొందిస్తారో వేచి చూడాల్సిందే. ఇప్పటికే యూనివర్సిటీ డైరీలు, క్యాలెండర్స్ సకాలంలో విడుదల చేయాలని ఓయూ వీసీ ప్రొ.కుమార్ ప్రత్యేక చొరవ తీసుకునట్టు తెలిసింది. సకాలంలో డైరీలు, క్యాలెండర్ అందుబాటులో తీసుకు రావాలని ఆదేశించినట్లు సమాచారం. ఇక డైరీ, క్యాలెండర్లను గత ఏడాది ధరలకే విక్రయించనున్నట్టు తెలిసింది.

క్రిస్మస్ వేడుకల్లో డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

తార్నాక, లాలపేట్ లోగోస్ గాస్పల్ చర్చ్‌లో బుధవారం ఏర్పాటు చేసి క్రిస్మస్ వేడుకకు నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ప్రార్థనలో పాల్గొని, క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకి మేరీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని, మనుషుల మధ్య సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే ఈ వేడుకలను అందరూ ఉత్సాహంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ సమాజానికి అనేక ఉపయోగకరమైన కార్యక్రమాలను చేపట్టిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రిస్టియన్ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం, పండుగల సందర్భంగా ప్రత్యేక నిధులు విడుదల చేయడం, పేద క్రిస్టియన్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం వంటి పలు సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ క్రిస్టియన్ సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని డిప్యూటీ మేయర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, క్రిస్టియన్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

డివిజన్ పరిధిలోని అంబర్‌నగర్ బేతను చర్చిలో బుధవారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ పాల్గొన్నారు. వారితో పాటు పాస్టర్ ఎమ్మానుఎల్, సీనియర్ నాయకులు కంది నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమె కేక్ కట్ చేసి పలువురు క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు..

అంబర్‌నగర్ బస్తీలో పోచమ్మ మైసమ్మ ఆలయ ఐదోవ వార్షికోత్సవంలో కార్పొరేటర్ కంది శైలజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

28న పీజేఆర్ 17వ వర్ధంతి.. సీఎంకు ఆహ్వానం



నవతెలంగాణ-బంజారాహిల్స్

మాజీ సీఎల్పీ నాయకులు పి.జనార్ధన్ రెడ్డి 17వ వర్ధంతి 28న ఉదయం 10:00 గంటలకు ఖైరతాబాద్ చౌరస్తాలో గల పీజేఆర్ విగ్రహం వద్ద జరగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ.విజయ రెడ్డి ఆహ్వానించారు.

ప్రకృతి ఒడిలో సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

కాంక్రీట్ జంగిల్‌కు దూరంగా, అటవీ ప్రాంతానికి, ప్రకృతి వనాలకు దగ్గరగా ఈ సారి సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ రైతు నాగరత్నం నాయుడు తెలిపారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ సంక్రాంతి సంబరాల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రామోజీ ఫిలిం సిటీ సమీపంలోని దైరా గ్రామంలో జనవరి 11వ తేదీన సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకల్లో పల్లెదనాన్ని గుర్తుచేసేలా పలు కార్యక్రమాలు, సంక్రాంతి పండుగను తెలియజేసే విధంగా తీర్చిదిద్దబోతున్నట్లు పేర్కొన్నారు. వేడుకల్లో పాల్గొనే వారికి కుండల తయారీ పోటీ, ముగ్గుల పోటీ, టగ్ ఆఫ్ వార్ వంటి వినోదాత్మక క్రీడలు కూడా ఉంటాయని అన్నారు. అదే విధంగా బీడుభూమిలో తాను ఎన్నో ప్రయోగాలు చేసిన పంట పొలాలు, వ్యవసాయ అద్భుతాలను సైతం నగరవాసులకు పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు వ్యవసాయ రంగంలో తాను చేసిన ప్రయోగాలకు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి 437 అవార్డులు లభించినట్లు వెల్లడించారు. నగర వాసులకు ప్రకృతిని కాపాడాలి, ప్రకృతి విలువ, మొక్కల విలువ తెలియజేసేందుకు తాము ఈసార సంక్రాంతి వేడుకలను తన నాగరత్నం నాయుడు వ్యవసాయ క్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. వేడుకలకు రావాలనుకునే వారు వివరాలకు 7032691531 ఈ నెంబర్‌లో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాంబాబు పొన్నాన తదితరులు పాల్గొన్నారు.



రాంగోపాల్‌పేట్ డివిజన్ నల్లగుట్ట పీజీ రోడ్‌లో గల సాయిబాబా మందిరంలో ప్రతి ఏడాది సాయిబాబా భక్త సమాజం ఆధ్వర్యంలో జరిగే సాయి సప్తాహ (పక్షం రోజులపాటు జరిగే సాయినామ సంకీర్తనలు) దైవిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ హాజరయ్యారు. ఏ. సందీప్, స్వప్న, శ్రీధర్, రఘు, జయ్ కిరణ్, ఇతరులు మహాహారతి కార్యక్రమం, ప్రతిరోజు జరిగే అన్న ప్రసాద వితరణ దైవిక కార్యక్రమంలో పాల్గొన్నారు. నవతెలంగాణ-బేగంపేట్

విద్యుద్ఘాతంతో మహిళ మృతి

- తాగు నీరు పట్టుకునేందుకు వెళ్తే ప్రాణం పోయింది
- వాటర్ వర్క్స్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే నిండు ప్రాణం పోయిందంటూ కుటుంబ సభ్యులు ఆరోపణ

నవతెలంగాణ-బేగంపేట్



తాగునీరు పట్టుకునే ప్రయత్నంలో ఓ మహిళ ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధి ఎన్‌బీటీ నగర్‌లో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట ఎన్‌బీటీ నగర్ ఎఫ్ బ్లాక్‌లో సి.విగ్నేష్, అన్నపూర్ణ(42) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కూతుర్లు. సోమవారం ఉదయం నల్లా నీరు వస్తుండటంతో ఆ నీటిని పైకి తోడేందుకు గ్రౌండ్ ఫ్లోర్‌లో తాత్కాలికంగా మోటార్‌ను ఏర్పాటు చేశారు. దాని ద్వారా నీటిని పట్టుకుంటున్నారు. అనంతరం మోటారును తొలగించే క్రమంలో పొరపాటున మోటారుకు విద్యుత్ సరఫరా అవుతున్న ప్లగ్‌ను మర్చిపోయి తీగను తీసే క్రమంలో అన్నపూర్ణ విద్యుద్ఘాతానికి గురైంది. వెంటనే అమెను మెరుగైన వైద్య చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అన్నపూర్ణను పరిశీలించిన డాక్టర్లు అమె అప్పటికే మృతి చెందినట్టు తెలిపారు. ఈ ఘటనపై బేగంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అన్నపూర్ణ భర్త విగ్నేష్ మాట్లాడుతూ.. తాగునీటి సరఫరా సక్రమంగా రావడం లేదని, కొద్ది సమయం మాత్రమే వస్తుండటంతో కింద ఉన్న పంపునకు తాత్కాలికంగా మోటార్‌ను ఏర్పాటు చేసి నీటిని పైకి తోడుకుంటామని అన్నారు. ఈ క్రమంలో తన భార్య విద్యుద్ఘాతానికి గురై మరణించడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు తాగునీటి సరఫరా సక్రమంగా ఇచ్చి ఉంటే తన భార్య ప్రాణాలతో ఉండేదని, వారి నిర్లక్ష్యం కారణంగానే తన భార్య నిండు ప్రాణం పోయిందంటూ విగ్నేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. గడచిన కొన్ని రోజులుగా నీటి సరఫరా సక్రమంగా రావడం లేదనిలో ప్రెజర్‌తో వస్తుందని అన్నారు. తన భార్య మరణంతో ఇద్దరు కుమార్తెలు తాను దిక్కుతోచని స్థితిలో పడిపోయానని అతను వాపోయాడు. తాను పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపాడు.

ఘనంగా రాందాస్ అథవలే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

సేవా కార్యక్రమాల్లోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కేంద్రమంత్రి రాందాస్ అథవాలే జన్మదిన వేడుకలను బేగంపేట్‌లో దేవనార్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అంద విద్యార్థులతో కేక్ కట్ చేసి పాఠశాలల విద్యార్థులకు అందజేశారు. అందులకు ఆపన్న హస్తాన్ని అందిస్తున్న దేవనగర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు పండ్ల, మిఠాయిలను పంపిణీ చేశారు. అనంతరం సోమాజిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పార్టీని ఏర్పాటు చేసి కొనసాగిస్తున్న ఏకైక వ్యక్తి రాందాస్ అథవాలే అని అన్నారు. దేశంలోని బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంటులో గలమేత్తే నాయకుడని తెలిపారు. ఆయన జన్మదినాన్ని అందుల పాఠశాలలో జరుపుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు.

అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

- పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం శ్యామ్, కే.శ్రీనివాస్



నవతెలంగాణ-ఓయూ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పి రాజీనామ చేయాలని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షకార్యదర్శులు గడ్డం శ్యామ్, కే.శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో పీడీఎస్‌యూ ఓయూ నేత ఆసిఫ్ అధ్వర్యంలో మనుస్మృతి దహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడలేని కుల అసమానతల వ్యవస్థ కేవలం భారతదేశంలోనే ఉందని దాని పుట్టుక కారణం మనుస్మృతి అని దానిని అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మనస్మృతి గ్రంధాన్ని దహనం చేశారన్నారు. అంబేద్కర్ ఏ మనువాదంకి వ్యతిరేకంగా పోరాడాడో దాని వారసులే ప్రస్తుతం అధికారంలో ఉన్నారని పేర్కొన్నారు. వీళ్ల భారత రాజ్యాంగం స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని దాంట్లో భాగంగానే రాజ్యాంగ ప్రతిపత్తి గల సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కొన్ని రోజుల క్రితం పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా భారత ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమీత్ షా తన ఒంటి నిండా మనువాద భావజాలాన్ని నింపుకోన్నారని ఆక్షేపించారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ. బీసీ, మైనార్టీల హక్కులు, బాధ్యతల రక్షణకు, వారి ఎదుగుదలకు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే సర్వోన్నతమైనదన్నారు. దాన్ని జీర్ణించుకోలేని మనువాద పాలకులుకుల, మత ఆధిపత్యాన్ని విస్తరింపజేయాలని చూస్తున్నారని వాపోయారు. ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అంబేద్కర్ జయంతిని అంతర్జాతీయ రోజుగా జరుపుతూ.. మేధావిగా కీర్తిస్తుంటే మన దేశ పాలకులు మాత్రం అవమాని స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు ప్రధాన మంత్రి మోదీ, అమిత్ షా క్షమాపణ చెప్పాలని కేంద్ర క్యాబినెట్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్, యూనివర్సిటీ నాయకులు గౌతమ్, సాయి, మధు, మహేష్, పవన్, వినయ్, నవీన్ పాల్గొన్నారు.

అన్నదమ్ముల్లా విడిపోయి.. ఆత్మబంధువుల్లా కలిసుందాం..

- డీ-జేఏసీ చైర్మెన్ ప్రొ.గాలి వినోద్ కుమార్



నవతెలంగాణఓయూ

ఆంధ్రా సినిమా ఇండస్ట్రీ వైజాగ్‌కు వెళ్లితే రెండు తెలుగు రాష్ట్రలు బాగుపడుతాయని డీ-జాక్ చైర్మెన్ ప్రొఫెసర్ గాలి. వినోద్ కుమార్ అన్నారు. బుధవారం తన కార్యలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అన్న తమ్ముల్లా విడిపోయి ఆత్మ బంధువుల్లా కలిసి ఉందాం.. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎం ఆంధ్రా సినిమా పరిశ్రమను ఆహ్వానించిన వెళ్లకుండా హైదరాబాద్‌లో తీస్తావేసి తెలంగాణ వారి అవకాశలను కోళ్లగొట్టోదని 10 ఏండ్ల కామన్ కాపిటల్ సమయం కూడా ముగిసింది కాబట్టి నాలుగు కుటుంబాలు నాలుగు కులాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మద్దతూ ఇచ్చి కేసీఆర్ లాగా ఆంధ్రా తెలంగాణ సినిమా ఇండస్ట్రీకి చెడ్డ పేరు తెవొద్దని, తమిళనాడు తరహా అన్ని వర్గాలకు సినిమా ఇండస్ట్రీలో అవకాశం ఇచ్చి దేశానికి మోడల్‌గా తెలంగాణ సినిమా ఇండస్ట్రీని తీర్చిదిద్దాలని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ సీఎంను కోరారు.

అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఉండాలి



- సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

కనీస వేతనాల సలహా మండలి బోర్డులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, రెండు సంఘాలకే ప్రాధాన్యత ఇవ్వడం చట్ట విరుద్ధమని జూబ్లీహిల్స్ జోన్ సీఐటీయూ నాయకులు అధికారులను తప్పు పట్టారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించినటువంటి కార్మిక సంఘాలన్నీటికి, కనీస వేతనాల సలహా మండలిలో ప్రాతినిధ్యం కల్పించాలని, సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీ మార్బల్ హమాలి కమిటీ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు స్వామి, రాపర్తి అశోక్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన కార్మిక శాఖ మంత్రిని కేటాయించలేదని, ఇప్పుడు వేతనాల మండలంలో పోరాడే సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ సలహా మండల్లో సీఐటీయూ మరి ఇతర కార్మిక సంఘాలను చేర్చాలని, లేనియెడల ప్రగతి భవన్‌ను, కార్మిక సంక్షేమ భవనంను కార్మికులతో కలిసి ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సత్యనారాయణ, వర్ధన్, కురుమయ్య, నవీన్, లాలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

- హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

న్యూబోయిన్‌పల్లిలోని పెద్దతోకట్టలోని శ్రీ దాసాం జనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం బుధ వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కంటో న్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు. శ్రీ దాసాం జనేయ స్వామి ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వాదాలు ఇచ్చి తీర్థప్రసా దాలు అందచేశారు.

స్వాములు భిక్షాటన, రథయాత్ర



నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ పరిధిలోని శ్రీలక్ష్మి గణపతి సాయి ఆయప్ప దేవాలయం ఆధ్వర్యంలో ఈ నెల 27న, 33వ మహా మండల పూజా, అభిషేషం, అన్న సతర్పన కార్యక్రమం పురస్కర నేపధ్యంలో బుధవారం కమిటీ సభ్యులు లాలపేట్, శాంతి నగర్‌లో రథయాత్ర కార్యక్రమం నిర్వహించి, బిక్షటన చేశారు. 27న ఉదయం నుంచి ఆయప్పా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించిన అనంతరం భారీ అన్న సతర్పపన కార్యక్రమం నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు బలరాజ్ గుప్త, చైర్మెన్ పర్మేశ్ గౌడ్, జగన్ ముదిరాజ్, ఎల్ఎల్‌బీ శ్రీనివాస్ గౌడ్, మహేష్, శ్రీనివాస్, రమేష్ గుప్త తోపాటుగా స్వాములు రథ యాత్ర భిక్షాటన కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్వరాజ్‌నగర్‌లో క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎస్.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వరాజ్‌నగర్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ బోరబండ డివిజన్ అధ్యక్షులు కృష్ణమోహన్ పాల్గొన్నారు. ఆయన కేక్ కట్ చేసి, బీఆర్ఎస్ కార్యకర్తలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బోరబండ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పవనం శివ శంకర్ మాల(మీ బొట్టు శివ), బోరబండ బీసీ సెల్ ప్రెసిడెంట్ బైక్ రమేష్, బోరబండ డివిజన్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ మహమ్మద్ సర్దార్, లడ్డు, వసీం, యూసుఫ్ బాయ్, కింగ్ సుధాకర్, సాయిబాబా నగర్ చైర్మెన్ ఏడి మధు, సూర్య కళ, శ్రీలక్ష్మి, రజియా, రెహమత్, మేరీ, చంద్రకళ, ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మ, జమీర్ భాష, ఇర్ఫాన్, ఖలీల్, క్రాంతి కుమార్ చౌదరి, యాదన్న, అమన్ వసీం, నవీన్ కుమార్ పాల్గొన్నారు.



బుక్ ఫెయిర్‌లో కవి సమ్మేళనం

నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా తెలుగు కవుల సమ్మేళనం జరిగింది. దర్భశయనం శ్రీనివాసాచార్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. ఆయన మాట్లాడుతూ... ఈ సాయంకాలం కవులు చదివిన అన్ని కవితలు మార్మికత లేకుండా సూటిగా, సరళంగా ఉన్నాయన్నారు. వీళ్ళంతా కూడా ప్రజల జీవితానికి దగ్గరగా ఉన్న కవితలనే వినిపించారన్నారు. 15 మంది కవులు పలు అంశాలపై హృద్యమైన కవితలను చదివి వినిపించారు. మత సామరస్యం, ప్రకృతి, కుల వివక్ష, లైంగిక స్వేచ్ఛతో పాటు మానవత్వం నిండిన కవితలు ఆకట్టుకున్నాయి. ఆశారాజు, దెంచనాల శ్రీనివాస్, అన్నవరం దేవేందర్, మునాస వెంకట్,ఉదారి నారాయణ, గాజోజు నాగభూషణం, అందోజు పరమాత్మ, ఇబ్రహీం నిర్గుణ్, పొన్నాల బాలయ్య, తైదల అంజయ్య,వనపట్ల సుబ్బయ్య, కొండి మల్లారెడ్డి, గోపగాని రవీందర్, మెట్టా నాగేశ్వరరావు, తండ హరీష్ గౌడ్, రహీమొద్దీన్ , తుల శ్రీని వాస్, బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకూబ్, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి,కోశాధికారి నారాయణ రెడ్డి , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వాన ముసురులోనూ బుక్ ఫెయిర్‌కు తగ్గని జన తాకిడి



నవతెలంగాణ-ముషీరాబాద్

నగరంలో బుధవారం ఉదయం నుంచి ఒకవైపు తుంపర్ల వాన పడుతున్నా కూడా బుక్ ఫెయిర్‌కు సందర్శకుల తాకిడి తగ్గలేదు. ఉదయం నుంచి చిన్న చిన్న వర్షపు చుక్కల్లో సైతం బుక్ ఫెయిర్ యథావిధిగా కొనసాగింది. వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని బుక్ ఫెయిర్ నిర్వహికులు జాగ్రత్తలు తీసుకున్నారు. స్టాల్ నిర్వహకులను ఉదయం 10.30కే ప్రాంగాణంలోకి అనుమతించారు. బుక్స్ తడవకుండా సకాలంలో స్పందించి, జాగ్రత్తలు తీసుకున్నామని అధ్యక్ష, కార్యదర్శులు యాకూబ్ , వాసు తెలిపారు. రెండు వేదికలు జనంతో కిక్కిరిసాయి. సంస్కృతిక కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు యథావిధిగా సాగాయి.

యాసిడ్ తాగి యువతి ఆత్మహత్య



- ప్రేమ పేరుతో వేధింపులే కారణమని యువతి తల్లి ఫిర్యాదు
- మృత దేహంతో పోలీస్ స్టేషన్ ముందు బైఠాయింపు
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్

నవతెలంగాణ - జవహర్‌నగర్

యాసిడ్ తాగి ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొనగంటి హారిక భర్త ధనీషా, కొడుకు రూపేందర్ (14) కుమార్తె పూర్ణిమ (19) ఉన్నారు. న్యూ భవానీ నగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. పూర్ణిమ ఒమేగా మహిళా కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నది. పూర్ణిమ మంగళవారం సాయంత్రం కాలేజీ నుంచి తిరిగి వచ్చాక ట్యూషన్ కు వెళ్లడానికి ఆమె స్నేహితులు ఇంటికి వచ్చారు. అదే సమయంలో ఫోన్ రావడంతో మాట్లాడిన వెంటనే బాత్రూమ్ లో ఉన్న యాసిడ్ ఆమె తాగినట్లు గుర్తించారు. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించి పూర్ణిమ తల్లికి సమాచారం అందించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి పూర్ణిమ చనిపోయింది. నిఖిల్ అనే వ్యక్తి నుంచి ప్రేమ పేరుతో వేధింపులు శృతి మించడంతో మనస్తాపానికి గురై యాసిడ్ తాగిందని అనుమానం ఉన్నట్టు పూర్ణిమ తల్లి హారిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇదిలా ఉండగా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని బుధవారం మృతదేహాన్ని జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చిన బాధిత కుటుంబ సభ్యులు నిరసన చేపట్టారు. యువతీ కుటుంబానికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేయగా.. కేసు నమోదు చేశామని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పార్కు స్థలాన్ని రక్షించండి

- మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ 1వ వార్డు పరిధిలోని శ్రీ శ్రీనివాస నగర్ కాలనీ పార్కు స్థలాన్ని రక్షించాలని కమిషనర్ నాగిరెడ్డికి కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాలనీవాసులు కౌన్సిలర్ వీరమల్ల మానస శ్రవణ్ తో కలిసి వినతిపత్రం అందించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సర్వే నెంబర్ 74లో శ్రీ శ్రీనివాస నగర్ పేరిట లే అవుట్ చేసి ప్లాట్ నెంబర్ 52ను పార్కు స్థలంగా అప్పటి గ్రామ పంచాయతీకి అప్పజెప్పారు. ఈ స్థలాన్ని అప్పటి పంచాయతీ పాలకవర్గం తీర్మానం ద్వారా ఒక ప్రయివేటు వ్యక్తికి పరిహారం కింద కట్టబెట్టారు. అనంతరం అతను మరొకరికి అమ్ముకున్నాడు. కాగా, మేడ్చల్ గ్రామ పంచాయతీ నుంచి మున్సిపల్ గా మారిన సందర్భంలో ఈ తీర్మానాన్ని పంచాయతీ రద్దు చేశారు. సదరు స్థలాన్ని పార్కుగానే మున్సిపల్ రికార్డులో సైతం నమోదు చేశారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పాడ్డాక కౌన్సిలర్ మానస శ్రవణ్ చొరవతో పార్కు అభివృద్ధికి రూ. 5 లక్షలతో ప్రహరీ, గేటు ఏర్పాటు చేశారు. దీంతో ప్లాటు కొన్న వ్యక్తి కోర్టుకు వెళ్లి పనులను అడ్డుకున్నాడు. అప్పటి నుండి పార్కు స్థలంపై మున్సిపల్, అతని మధ్య కోర్టులో



వివాదం నడుస్తోంది. ఇదిలా ఉండగా కోర్టు నుండి తుది తీర్పు రాకున్నా సోమవారం సదరు వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా పార్కు స్థలంలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశాడు. దీంతో కాలనీ వాసులు వెంటనే ఈ విషయాన్ని కమిషనర్ నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే కోర్టులో కౌంటర్ దాఖలు చేసి పార్కును ప్రజా ప్రయోజనాలకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీవాసులు కామిడి ప్రదీప్ రెడ్డి, సామ నర్సింహా రెడ్డి, గడీల శ్రీనివాస్ రెడ్డి, రాజేష్ శర్మ, సంతోష్, ఆనంద్, స్వామి, నవీన్ రెడ్డి ఉన్నారు.

ఉన్నవ లక్ష్మీనారాయణ సామాజిక చైతన్య రచయిత



- తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం

నవతెలంగాణ-కల్చరల్

వందేండ్ల క్రితమే మాల పల్లి నవల రాసి సమాజం లోని రుగ్మతలను ఎండ కట్టిన ఉన్నవ లక్ష్మీ నారాయణ సామాజిక చైతన్య రచయిత అని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా మారుతీ కళా వేదికపై ఉన్నవ లక్ష్మీ నారాయణ సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా వి ఎస్ జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ రచయిత నాళేశ్వరం శంకరం హాజరై మాట్లాడుతూ తెలుగు నవలా సాహిత్యంలో ఉన్నవ లక్ష్మీ నారాయణ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అయన రచయిత గానే కాక గాంధీజీ పిలుపు నందుకొని దళిత దీన జన ఉద్ధరణకు కార్యాచరణ చేపట్టిన మహనీయులు అని వివ రించారు. వేదిక పై తెలంగాణ కవుల సంఘం అధ్యక్షుడు సుతారపు వెంకటనారాయణ, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు ఎస్.బి.రామ్, కవి, వ్యాసకర్త మిద్దె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సారంగీ ఫిలిం అవార్డ్స్ 2024 వేడుక



నవతెలంగాణ-కల్చరల్

" సారంగి సంస్థ ఫిల్మ్ అవార్డ్స్ కార్యక్రమం రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై కన్నుల పండుగగా జరిగింది ముఖ్య అతిథులుగా సినీ దర్శకుడు వేణు ఊడుగుల, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, నంది అవార్డు గ్రహీత, సినీ విమర్శకుడు పొన్నం రవి చంద్ర, నీహారిక రెడ్డి, శ్రీవికాస్, హరి ప్రసాద్, జయంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. సారంగి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాజా ఆఫ్రీది అధ్యక్షతన జరిగిన సభలో సినీదర్శకుడు వేణు ఉడుగుల మాట్లాడుతూ.. నటీనటుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయం అని చెప్పారు. భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్



మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలో అత్యంత సంక్లిష్టమైన వృత్తుల్లో ఒకటి రాజకీయం, రెండోది సినిమా అని అన్నారు. ఈ రెండు రంగాలు కూడా ప్రజలతో ముడిపడి ఉన్నవే అన్నారు. మనకు పెద్ద డ్రీమ్ సినిమా.. వేలాది సంవత్సరాల నుంచి నేలపై ఎన్ని కళలున్నా.. సినిమా ఆ కళలపై రారాజుగా నిలిచిందని సాంస్కృతిక శాఖ సంచాల కుడు మామిడి హరికృష్ణ అన్నారు.

పురస్కార గ్రహీతలు..

నటుడు చైతన్య రావు (ఉత్తమ నటుడు), భావన (ఉత్తమ నటి), వేణు ఎల్దండి (ఉత్తమ దర్శకుడు, బలగం), సినీ గేయరచయిత కాసర్ల శ్యామ్ (ఉత్తమ గేయ రచయిత), చరణ్ అర్జున్ (ఉత్తమ సంగీత దర్శకుడు, విమానం సినిమా), రఘురాం (ఉత్తమ గాయకుడు), జబర్దస్త్ ఫేం రచ్చరవి (ఉత్తమ హాస్యనటుడు), అక్షర కుమార్ (ఉత్తమ తొలి సినిమా దర్శకుడు షరతులు వర్తిస్తాయి),

హరీష్ (పీఆర్వో), దర్శకురాలు మంజుల (ఉత్తమ దర్శకురాలు), మైమ్ మధు (ఉత్తమ సహాయ నటుడు), సినీ విశ్లేషకుడు సంజయ్ కిషోర్ (ఉత్తమ రచయిత), గాయని లగ్గం ఫేం వీహా (ఉత్తమ గాయని), సినిటేరియా ఎండీ వెంకటేశ్వర్లు బులిమోని (ఉత్తమ ఫిలిం బ్రాండింగ్), సర్కార్ నౌకరీ ఫేం శేఖర్ (ఉత్తమ సినిమాటోగ్రఫీ) తో పాటు మరికొందరికీ పురస్కారాలను ప్రదానం చేశారు.

ఎంబీ కృష్ణ యాదవ్ దంపతులకు శుభాకాంక్షల వెల్లువ..

నవతెలంగాణ - చర్లపల్లి

గ్రేటర్ హైదరాబాద్ టీఎన్జీవో అధ్యక్షుడు ఎంబీ కృష్ణ యాదవ్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలువురు వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు, ఉద్యోగులు, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, మొదలగువారు వారికి పూల బొకేను అందజేసి, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి.

- టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జయ సింహారెడ్డి, మదన్‌రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఆరో విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జయ సింహారెడ్డి, మదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మహాసభలను నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందనీ, రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యారంగం, ఉపాధ్యాయుల అభ్యున్నతి కోసం తగిన సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య, చావ రవి హాజరుకానున్నట్టు తెలిపారు. అలాగే "భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది..?" అనే అంశంపై ప్రొఫెసర్ కె.నాగేశ్వర్, "విద్యలో రాజ్యాంగ విలువలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కె.శ్రీనివాస్, "జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్యపై ప్రభావం" అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జేఎన్‌టీయూ జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు. అలాగే సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



చార్మినార్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

- పాల్గొన్న ఎమ్మెల్యే జల్ఫికర్ అలీ..

నవతెలంగాణ - ధూల్‌పేట్

ప్రేమను పంచడమే క్రిస్మస్ అని పాస్టర్ మోహన్ చౌదరి అన్నారు. చార్మినార్ నియోజకవర్గం పాల్కి గార్డెన్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జులిఫికర్ అలీ తో కలిసి ఓల్డ్ సిటీ చర్చెస్ కన్వీనర్ బుర్ర గళ్ళ ఆనందం స్థానిక పాస్టర్లు కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా పాస్టర్ మోహన్ చౌదరి క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు. మజ్లిస్ పార్టీ అన్ని వర్గాలను చేరదీస్తూ ప్రాధాన్యత ఇస్తుందని కులమత బేదాలు చూడదని ఎమ్మెల్యే అన్నారు. పాస్టర్ .బి.ఆనందం, కనాన్ ఫెలోషిప్ ఆరాధన మినిస్ట్రీస్ పురాణపూల్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి సిస్టర్ పి.సంధ్య, బిషప్ కె జె. ఉదయ్ రాయ్, బుషన్, బ్రదర.బి.ధరమ్ రాజ్. పాస్టర్ . జె.బాల్రాజ్ ,పాస్టర్ కె.బాలకిష్టయ్య అలియాస్ క్రిస్టాఫర్, బ్రదర్ .ధనరాజ్ , బ్రదర్ పి.శామ్యూల్ దివాకర్ పాస్టర్ సిస్టర్ పద్మిని, సామాజిక నాయకురాలు పుష్పాంజలి, బహదూర్‌పుర సమన్వయకర్త బి.కాలేబ్ తదితరులు పాల్గొన్నారు.

కండ్లకోయలో రెండు వర్గాల మధ్య సౌండ్ వివాదం

- పోలీసుల నచ్చ.జెప్పడంతో సద్దుమణిగిన గొడవ

నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయలో బుధవారం రెండు వర్గాల మధ్య నెలకొన్న సౌండ్ వివాదం స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. పాటల సౌండ్‌ను తగ్గించాలంటూ ఓ వర్గం మరో వర్గాన్ని కోరడంతో వివాదం మొదలైంది. ఇదే సమయంలో పోలీసులు రంగ ప్రవేశం చేయగా కొంత ఉద్రిక్తత నెలకొంది. చివరికి ఎలాంటి గొడవలు లేకుండా వివాదం ముగియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.కండ్లకోయ గ్రామంలో రెండు వర్గాల ప్రార్థన మందిరాలు పక్క పక్కనే ఉన్నాయి. ఓ దాంట్లో కార్యక్రమం జరుగుతుండగా అదే సమయంలో పక్కనే ఉన్న ప్రార్థన మందిరంలో ఆధ్యాత్మిక పాటలు రాసాగాయి. దాంతో ఓ వర్గం వారు వెళ్లి సౌండ్‌ను తగ్గించాలని కోరారు. ఒక గంట సమయం ఇస్తే అయిపోతుందని వారు సమాధానం ఇచ్చారు. ఈలోగా పోలీసులకు ఫిర్యాదు వెళ్లడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. సౌండ్ వస్తున్న ప్రార్థన మందిరం వారికి పోలీసులు నచ్చ చెప్పే ప్రయత్నం చేయడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. చివరకు ఇరు వర్గాల వారికి నచ్చజెప్పి శాంతింప చేయడంతో గొడవ సద్దుమణిగింది.

పదో తరగతి దాకా పెద్దగా పుస్తకాలు చదవలేదు

- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

నవతెలంగాణ-ముషీరాబాద్

పదో తరగతి దాకా పెద్దగా పుస్తకాలు చదవలేదని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. నగరంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికగా జరుగుతున్న పుస్తక స్ఫూర్తి కార్యక్రమంలో గోరటి వెంకన్న పాల్గొన్నారు. కవియిత్రి శిలాలోలిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న మాట్లాడుతూ... విరాట్ నవల తనని బాగా ప్రభావితం చేసిందన్నారు. ఆ పుస్తకం చదివితే మంది రచయితలు గుర్తొస్తారన్నారు. కృష్ణా రెడ్డి చాలా అద్భుతంగా అనువాదం చేసారని, ఇది నా జీవితంలో చాలా సందర్భాలలో ఉపయోగపడిందని తెలిపారు. గెలిచినప్పుడు, ఓడినప్పుడు ఇలా నన్ను నేను తరచిచూసుకునేలా చేసిందన్నారు. శిలాలోలిత మాట్లాడుతూ... సాహిత్యం అనేది కనబడని నీరు లాంటిదన్నారు. ప్రసాదమూర్తి మాట్లాడుతూ...పార్వెట్టా పుస్తకం బాగా నచ్చిందన్నారు. ఆడెపు లక్ష్మీపతి మాట్లాడుతూ... పెంకుటిల్లు బాగా నచ్చిన పుస్తకం అని, అది చాలా విషయాలను ఆ నవల నుంచి చాలా విషయాలను నేర్చుకున్నానన్నారు. చెంఘీజ్ ఖాన్ చరిత్ర బాగా ప్రభావితం చేసాయన్నారు. సిఎ.ప్రసాద్ మాట్లాడుతూ.. టాల్‌స్టాయ్ కథలు, శరత్ నవలలు బాగా ప్రభావితం చేసాయన్నారు. చొక్కాపు వెంకటరమణ మాట్లాడుతూ .. మాల్గాడి డేస్, రావి శాస్త్రి ఆరు సారాయి కథలు ఇంకా చాలా పుస్తకాలు ఇష్టమన్నారు. సునంద మాట్లాడుతూ.. బాలమిత్ర, చందమామ కథల పుస్తకాలు చదువుతూ పెరిగానన్నారు. స్వీట్ హోమ్ నచ్చిందని,.నీలిమేఘాలు చదివాక నన్ను నేను తెలుసుకున్నానన్నారు. రూప్ కుమార్ డబ్బీకార్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకూబ్ గోరటి వెంకన్నని సత్కరించారు. బుక్ ఫెయిర్ కార్యదర్శి ఆర్ వాసు ఉన్నారు.



ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న బుక్‌ఫెయిర్‌లో బుధవారం ఆసక్తిగా నవతెలంగాణ పత్రికను చదువుతున్న సందర్శకులు

CORRECTION OF NAME:

It is for general information that I, TABASUM BANU D/o.JAMEEL AHMED, R/o: H:No.1-1-309/1, Laxmi Avenue,Sri Ram Nagar, Kapra, Kushaiguda, Hyderabad, Telangana-500062, declare that my father name have been wrongly **written as "JAMEER AHAMED"** in my all educational certificates & documents. That actual name of my father is **"JAMEEL AHMED"** which may be amended accordingly.
It is certified that I have completed other legal requirements in this connection.

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE : AT BHONGIR
O.S.NO. 212 OF 2016
BETWEEN:
Ashok Kumar Aneja ...plaintiff
AND
Yegamati Kista Reddy and another ...Defendants

Notice
1.Panjala Srinivas S/o Anil Kumar, aged about 53 years, Occ: Business, R/o. H.No. 4-65/3, Street No.08, Habsiguda, Hyderabad
Defendant No. 2
Please take notice that the above named plaintiff filed the above suit for Decleration of title against the above named **defendants** and the above said case is posted to **20-01-2025** for appearance defendant No.2. In spite of this notice if you the above named **defendant No.2** fails to appear before the above said court on **20-01-2025 at 10:30** Am either in person or through an advocate you will be set ex-parte and the Hon'ble Court will be passed appropriate Orders
(By order of the court)
Sd/-
Ch. Narendra Prasad
P. Sreedhar
Advocates, Bhongir
Cell no. 9247121003

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : L.B. NAGAR
OS NO.2751 OF 2022
Between
Jala Sri hari ... Petitioners/Appellants
AND
Vinoothana Homes Pvt. Ltd. and others ... Respondents/ Respondents
To,
1. Vinoothana Homes Pvt. Ltd., Reg. Office at Flat No.204, Sri Sai Sampada Global Trust Banking Building, Habsiguda Main Road, Hyderabad-500007;
2. M. Surender Reddy, S/o.M. Rama Subba Reddy, Aged 61 years, Occ: Chairman of M/s. Vinoothna Homes Pvt. Ltd R/o Plot No. 213/1, Street NO.6, HMT Nagar Nacharam, Hyderabad.
3. G. Sridhar Reddy, S/o. G. Krishna Reddy, Aged 61 years, Occ: Managing Director Of M/s. Vinoothna Homes Pvt. Ltd R/o. House No.9-74/1, Babuji Nagar, Nacharam, Hyderabad.
4. Sri. Y. Sadhanadha Reddy, S/o Y. Sathi Reddy, Aged 56 years, Occ: Business, R/o H.NO. 1-45, Aushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District.
5. Sri.Aradanan, S/o G. Ratnaiah, Aged 59 years, Occ: Business, R/o.Plot No. 64, K.L.Appartments, Flat No. 302, Kista Reddy Colony, Uppal, Ranga Reddy District.
6. Sri.M.D.Rafeeq, S/o. Ekbal baig, Aged 34 years, Occ: Business, R/o.H.No. 7/8, Srinivas Colony, Uppal, Medchal-Malkajgiri District.
The plaintiff filed the above suit O.S. NO. 2751 of 2022 in the Court of the Hon'ble II Addl. Junior Civil Judge Medchal-Malkajgiri District, at L.B. Nagar, and the Hon'ble Court ordered notice by publication. You all, the Respondent 1 to 5, and 7 respectively in the above mentioned case are required to take notice that the above matter stands posted on 03.01-2025 before the Hon'ble II Addl. Junior Civil Judge Medchal-Malkajgiri District. at L.B.Nagar. Your are required to appear either in person or through advocate on the above mentioned date at 10.30AM; else the Hon'ble court will proceed with exparte in your absence.
// BY THE ORDER OF THE COURT //
M/s. Avadhani & Associates,
K. Vijaya Bhasker Reddy, V. Soubhagya Valli, Sanjay Kamle
Advocates

SUIT SUMMONS
IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
O.S.No.62 of 2024
Between:
M/S.Sreeven Enterprices ...Plaintiff
And
B.Ashwin Kumar and another ...Defendants
To
1.B.Ahwin kumar S/o. Baswapuram Ashok Kumar, R/o.H.no.13-6-433/81, Netaji Nagar Colony, Pillar No. 96, Ring Road, Mehadipatnam, Hyderabad Telangana-500008
2.M/S.SIRIMALLE CRICKET GROUND, Bakaram village, Moniabad Mandal, Ranga Reddy District, Telangana. .
WHEREAS the plaintiff has filed the above suit for Recovery of money against both of you, and as you are avoiding service of suit Summons addressed to you in the above suit. Therefore, please take summons in suit of O.S.No.62 of 2024 is now stands posted to 06/01/2024 at 10.30 a.m. for your appearance in the above Court. In default thereof, the matter will be decided exparte.
(By order OF THE COURT)
K.KALPANA
ADVOCATE
OFFICE I WIN IP SERVICES, FLAT NO.202, SIVA RAMA KRISHNA MANSION, ABOVE STATE BANK OF INDIA, ALLWYN COLONY, KUKATPALLY, HYDERABAD-500072. TELANGANA
MOBILE NO.9963550318

IN THE COURT OF HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD
O.P.No.741 of 2024
Between:
U.Rukmini and another ...Petitioners
AND
T.S.R.T.C., and others ..Respondents
To,
R.Shankar Naik, C/o. Bus Bhavan, Musheerabad, Hyderabad-500020.
...Respondent No.3
Take notice that the above petitioners have filed the case against you for grant of compensation for the death of deceased in motor accident and the case is posted to 21-01-2025 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.
(BY ORDER OF THE COURT)
M.RAJESH KHANNA
Advocate
Off: Flat No.226, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-500036
Cell:9848260446

IN THE COURT OF THE III ADDL.CHIEF JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD.
I.A.NO.1205 OF 2024
IN
O.S.No.371 OF 2015
Between:
M/s.Fiitjee Ltd.Rep.by its Authorised Representative ...Petitioners/Plaintiffs
And
Smt.Shobha & Others ...Respondents/Defendants/ Proposed Defendants 6 & 7
To
Smt.Ganga Bai, W/o. Vijay Kumar Agarwal, Occ: Housewife, R/o.Domalguda, Hyderabad.
Take notice that the above mentioned suit was filed seeking for damages against the defendants in the Suit. As Ram Dutt Ram Kumar Choudhary, who was defendant No.3 died, the Court had ordered notice to you to bring you on record, as Defendant No.6 being one of the Legal Representatives of the deceased defendant No.3 in I.A.No.1205 of 2024 and further directed to take out publication in I.A.No.2014 of 2024. As per the directions of the Court, the present notice is taken out. Take notice that the above suit is posted for your appearance on 7.1.2025 at 10.30 A.M. In case of your failure to appear on the said date, either in person or through a counsel, the matter will be decided in your absence by setting you exparte.
(BY ORDER OF THE COURT)
Sd/-
M/s.Rupendra Mahendra, K.Shyamala, K.Surekha, & K.Lakshmana Rao, Advocates,
C/o H.No.16-11-20/2, Saleem Nagar Colony-2, Malakpet, HYDERABAD-500 036.
Phone No.24547009
(Counsel for the Petitioners/ Plaintiffs) Ph. No.94902 34282

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT JUDGE- RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
I.A.NO.2065 OF 2024
IN
O.S.NO.212 OF 2024
BETWEEN:
Sri.Pudota Jaya Prasad Raju ...Petitioner/Plaintiff
AND
Sri.Panyala Srinath Reddy & Others ...Respondents/Defendants
To,
1).Sri.Panyala Srinath Reddy, S/o. P.Bhoopathi Reddy, Aged about 40yrs, Occ: Employee, R/o.H.No. 3-3-86, Bagh Ameer, Kukatpally, Rangareddy District
2).Smt.Garapati Indira, W/o.Sri. Manoj Kumar Baddapuri, Aged about 39yrs, Occ: House Wife, R/o.H.NO.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
3).Smt.Mounika Baddapuri, D/o. Sri.Bakkanna Baddapuri. Aged about 34yrs, Occ:House Wife, R/o.H.No.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
Defendant No.1 to 3 are represented by their GPA Holder Sri. Madhu Andem, S/o.Sri.Andem Ram Reddy, Aged about 46 yrs, Occ: Business, R/o.Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
4).Sri.Madhu Andem, S/o. Sri.Andem Ram Reddy, Aged about 46yrs, Occ: Business, R/o. Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
(RESPONDENT NOS. 1 TO 4/DEFENDANTS NO.1 TO 4).
Please take notice that the petitioners/Plaintiffs filled the above Petitions i.e., I.A.NO.2065 OF 2024 in O.S.212 of 2024 on the file of Hon'ble VI Addl. District Judge, Ranga Reddy District at Kukatpally against above mention Respondent No.1 to 4 /Defendant No.1 to 4 in the above said suit. The said I.As stands posted on 20-01-2025 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the IA No. 2065 of 2024 will be decided on merits.
//By Order of the Court//
V.SRINIVAS
P.SRINIVAS
PREETAM M, Advocates
Resi: H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34

CORRECTION OF NAME:

It is for general information that I, MOHAMMAD KHALEEL S/o.MOHAMMAD ABDUL MAJEED, R/o:H:No.3-5-100/1/2, Kothagudem Bazaar, Near Usama Masjid, Suryapet town and District, Telangana-508213, declare that names of mine and my father have been wrongly written as **"MAHAMAD-ABDHUL KHALEEL"** and Father's name as **"MAJEED"** in my all educational Certificates and documents. That actual names of mine and my father are **MOHAMMAD KHALEEL S/o. MOHAMMAD ABDUL MAJEED** respectively, which may be amended accordingly.
It is certified that I have completed other legal requirements in this connection.

CORRECTION OF NAME:

It is for general information that I, MOHD ABDUL FAROOQ S/o.ABDUL GAFFOOR, R/o:H:No:3-4-67, P.S.R Center, Near Aqsa Masjid, Suryapet Town & District, Telangana-508213, declare that names of mine and my father have been wrongly written as "MAHAMMAD ABDUL FAROOK JOHANI"or FAROOK JOHANIMA and Father's name as "GAFFUR" in my all educational Certificates and documents. That actual names of mine and my father are **MOHD ABDUL FAROOQ S/o.ABDUL GAFFOOR** respectively, which may be amended accordingly.
It is certified that I have completed other legal requirements in this connection.

IN THE COURT OF THE IInd ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.811 of 2012
Between:
Naval Kishore Jhawar ...Plaintiff
And
N.Arjun & Others ...Defendants
To,
1)S.Satyanarayan S/o.Not known to the plaintiff, Occ: Not known
2)S.Narsing Rao S/o. S.Satyanarayan, Occ: Business (Both 1 & 2) R/o.7-1-307/14/13, Subhash Nagar, Sanathnagar, Hyderabad
Whereas the above named plaintiff has instituted the suit against you for specific performance of agreement of sale in respect of house bearing No.3-2-386 situated at Chappal Bazar, Hyderabad and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed on 20-01-2025 at 10.30 a.m. to answer the suit claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in your absence.
// By Order of the Court //
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
Advocates
Unit No.C-405 & 406, 4 th Floor, UPASANA, Ahuja Estate, 4-1-970, Abids,Hyderabad,Ph.9246224332

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT JUDGE- RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
I.A.NO.2064 OF 2024
IN
O.S.NO.212 OF 2024
BETWEEN:
Sri.Pudota Jaya Prasad Raju ....Petitioner/Plaintiff
AND
Sri.Panyala Srinath Reddy & Others ...Respondents/Defendants
To.
1).Sri.Panyala Srinath Reddy, S/o. P.Bhoopathi Reddy, Aged about 40 years, Occ: Employee, R/o. H.No.3-3-86, Bagh Ameer, Kukatpally, Rangareddy District
2).Smt.Garapati Indira, W/o.Sri. Manoj Kumar Baddapuri, Aged about 39 years, Occ: House Wife, R/o.H.NO.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
3).Smt.Mounika Baddapuri, D/o. Sri. Bakkanna Baddapuri, Aged about 34 years, Occ: House Wife, R/o.H.No.2-78/F. Padmashali Vada, Gullkota, Adilabad, T.S.
Defendant No.1 to 3 are represented by their GPA Holder Sri. Madhu Andem, S/o.Sri.Andem Ram Reddy, Aged about 46 yrs, Occ: Business, R/o.Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
4).Sri.Madhu Andem, S/o.Sri. Andem Ram Reddy, Aged about 46 years, Occ: Business, R/o.Flat No.407, Sri.Tirumala Towers, Revenue Board Colony, Lane beside Konark Diagnostics, Gaddiannaram, Saroonagar, Ranga Reddy District.
(RESPONDENT NOS.1 TO 4/ DEFENDANTS NO.1 TO 4)
Please take notice that the petitioners/Plaintiffs filled the above Petitions i.e., I.A.NO.2064 OF 2024 in O.S.212 of 2024 on the file of Hon'ble VI Addl. District Judge, Ranga Reddy District at Kukatpally against above mention Respondent No. 1 to 4/Defendant No.1 to 4 in the above said suit. The said I.As stands posted on 20-01-2025 for your appearance. Therefore you should be present in person or through advocate on the aforesaid date at 10:30A.M. otherwise you will be set exparte on the said day and the IA No. 2064 of 2024 will be decided on merits.
//By Order of the Court//
V.SRINIVAS
P.SRINIVAS
PREETAM M, Advocates
Resi: H.No.8-2-268/C/10, Road No.3, Arora Colony, Banjara Hills, Hyderabad-34

నవతెలంగాణ
12
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | డిసెంబర్ 26, 2024 | www.navatelangana.com

పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

● బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగం



నవతెలంగాణ-బోడుప్పల్

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హుల కోసం పకడ్బందీగా సర్వే చేస్తున్నామని బోడుప్పల్ కమిషనర్ జీ.రామలింగం అన్నారు. బుధవారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో ఇందిరమ్మ లబ్ధిదారుల కోసం నిర్వహిస్తున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల కోసం ఇంటింటి సర్వే చేస్తున్నారని అన్నారు.

జవహర్ నగర్ నూతన కమిషనర్‌గా డాకు నాయక్

● శుభాకాంక్షలు తెలిపిన మేయర్ శాంతి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్



నవతెలంగాణ - జవహర్ నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్‌గా పని చేసిన ప్రవీణ్ కుమార్‌రెడ్డి, సెలవుపై వెళ్లడంతో నూతన కమిషనర్‌గా డాకు నాయక్ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన కమిషనర్‌ను జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయి, నాయకులు బింగి సతీష్ గౌడ్, కృష్ణ గౌడ్, పాల్గొన్నారు.

ప్రజల అభిరుచులకు అనుగుణంగా వంటకాలు అందించాలి



● బోడుప్పల్‌లో 'బాబాయ్ హొటల్' ప్రారంభోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజల అభిరుచులకు అనుగుణంగా ఆహారం అందించినప్పుడే హొటల్ వ్యాపారం అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. బుధవారం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన "బాబాయి హొటల్"ను నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజలకు నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన పదార్థాలను సరసమైన ధరలకు అందిస్తూ వారి మన్ననలు పొందినప్పుడే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు రాసాల వెంకటేష్ యాదవ్, చీరాల నర్సింహా, కొత్త చందర్ గౌడ్,బింగి జంగయ్య యాదవ్, సుమన్ నాయక్, కోష్నన్ రంగా బ్రహ్మన్న గౌడ్, బొమ్మకు శ్రీను, గుర్రాల వెంకటేష్ యాదవ్, జే. రాములు, కృప సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మన్నె సుబ్రమణ్యం మృతదేహానికి నివాళి



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు మన్నె సుబ్రమణ్యం పార్థివ దేహానికి కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత నివాళులర్పించారు. సుబ్రమణ్యం అకాల మరణం విషయం తెలుసుకున్న వారు బుధవారం ఏఎస్‌రావునగర్‌కు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుబ్రమణ్యం మృతి సమాజానికి తీరని లోటని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని కోరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి, ప్రసాద్, విఠల్ నాయక్ ,అజీజ్ ,పెద్ది శ్రీనివాస్ ,ప్రవీణ్ ,నర్సింహా కార్యకర్తలు ఉన్నారు.

అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న బండారి



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలోని కైలాసగిరి మల్లికార్జున స్వామి ఆలయంలో బుధవారం నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప కృప ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, స్థానిక నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు కే. అనుష, బి. కల్పన ఎంపిక



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం అంకుషాపూర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల మహేంద్ర హిల్స్ హ్యాండ్ బాల్ క్రీడా అకాడమీకి చెందిన బాలికలు కే. అనుష, బి. కల్పన జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్నేహలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు తమిళనాడులోని దిండిగల్ జిల్లా జే.టి.ఎస్ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించబడుతున్న 46వ జూనియర్ గర్ల్స్ నేషనల్ హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్-2024లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు. క్రీడాకారిణుల కఠిన సాధన, అంకితభావం ద్వారా ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఇది మా కళాశాలకు గర్వకారణమని, వారికి అన్ని విధాల సహకారం అందించామని తెలిపారు. ఈ విజయంతో తమ క్రీడా అకాడమీకి మరింత గుర్తింపు లభించిందని, రాబోయే రోజుల్లో మరింత మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కె. అనుష, బి. కల్పనలకు మహేంద్ర హిల్స్ క్రీడా అకాడమీ తరఫున అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. హ్యాండ్ బాల్ కోచ్ పద్మిని గుప్తాను ప్రత్యేక అభినందించారు.

ఏసు క్రీస్తు బోధనలను ఆచరించాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ సత్యమార్గాన్ని ఎంచుకోవాలని యేసుక్రీస్తు చెప్పిన బోధనలను పాటించినప్పుడే జీవితానికి సార్థకత ఉంటుందని ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లోని చర్చిలలో దార్ల విజయ్ ఎలిజిబెత్ ప్రేమహస్తం ప్రార్థన మందిరం, నాతరి రిబికా సురేష్ బేరిత్ ప్రార్థన మందిరాల్లో బుధవారం జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రేమహస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ అందజేశారు. అనంతరం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. యేసుక్రీస్తు కీర్తనలను ఆలపిస్తు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమాలలో క్రైస్తవ మతస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యలే గొంతుకగా మర్రి రాజశేఖర్‌రెడ్డి

● నిరంతరం పజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలను పరిష్కరిస్తూ. భరోసానిస్తూ అసెంబ్లీలో చురుకైన పాత్ర

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అసెంబ్లీలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పలు కీలక ప్రశ్నలు, వినతులు చేస్తూ, మల్కాజిగిరి ప్రజల పక్షాన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన గొంతుకను వినిపించారు. విద్య, ఆరోగ్యం, రవాణా, అభివృద్ధి వంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లగలిగారు.

అసెంబ్లీలో లేవనెత్తిన సమస్యలు..

ప్రభుత్వ పాఠశాలల సమస్యలు, రేషన్ డీలర్ల సమస్యలు, విదేశీ స్కాలర్‌షిప్‌ల జాప్యం, మల్కాజిగిరిలోని ఆర్‌యూబీల స్థితి, మెట్రో రైలు కనెక్టివిటీ సమస్యల పై ప్రస్తావించారు.

వినతులు..

మల్కాజిగిరి ప్రభుత్వ ఆస్పత్రి మెరుగుదలకు చర్యలు, కొత్త బస్ రూట్ల ఏర్పాటు, అల్వాల్‌లో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, వక్ఫ్ బోర్డు సమస్యల పరిష్కారం, గౌతమ్ నగర్‌లో జీఎల్‌ఎస్‌ఆర్ నిర్మాణం, ఆర్.కె.పురం ఫ్లైఓవర్ విస్తరణ.

ఎమ్మెల్యే మర్రి అసెంబ్లీలో ప్రసంగం

17వ తేదీన..

మల్కాజిగిరి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ (ఎస్ డి ఎఫ్) గురించి స్పష్టత కోరుతూ, ప్రభుత్వం తరఫున న్యాయమైన నిధుల కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు.

18వ తేదీన..

విదేశీ విద్యా స్కాలర్‌షిప్‌ల జాప్యంపై విద్యార్థుల సమస్యలను ప్రస్తావిస్తూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ విద్యార్థుల పట్ల సరైన న్యాయం జరగాలని కోరుతూ స్పీకర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

19వ తేదీన..

పీడీఎస్ వ్యవస్థలో రేషన్ డీలర్ల సమస్యలు, న్యాయమైన కమిషన్ పెంపును అభ్యర్థించారు. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు తీసుకురావడంలో ముందుంటూ, ప్రజా సమస్యల పట్ల తాను ఎప్పుడూ నియోజకవర్గంలోని సమస్యలను రివ్యూ చేసుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. తన వద్దకు వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నారు. ప్రజలకు నేనున్నాను అనే ఓ భరోసాన్ని కల్పిస్తున్నారు.



అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో రేషన్ డీలర్ల సమస్యలు, వారికి అందుతున్న కమిషన్ పెంపు, సాంకేతిక అంశాలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి (ఫైల్)



అల్వాల్ సర్కిల్ ప్రజలకు అందుబాటులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో ఎమ్మెల్యే మర్రి వినతి (ఫైల్)



వక్ఫ్ భూముల్లో సుమారు 100 సర్వే నంబర్‌లలో రిజర్వేషన్‌లను నిలిపివేస్తున్నట్లు ఇటీవల వక్ఫ్ బోర్డ్ సీఈవో ప్రకటించిన నేపథ్యంలో ఆ నిషేధిత జాబితా నుంచి పేద ప్రజల ఇండ్లను మినహాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి (ఫైల్)

సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఆపదలో ఉన్న పేద వారిని ఆదుకునేందుకు నిరంతరం కృషి చేస్తున్న సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నర్సింహ్మారావు, ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్‌లు కొనియాడారు. మున్సిపాలిటీ ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో సీనియర్ హొమియో కన్సల్టెంట్ డాక్టర్ మాణిక్ ప్రభు సహకారంతో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా హొమియో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..పేదల అనారోగ్య సమస్యలను పరిష్కరించేందుకు వైద్య, శిబిరాలు, సామాజిక సేవలు చేయడం గర్హనీయమన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, షస్‌లను పంపిణీ చేయటం అభినందనీయం అన్నారు. దాతలు ట్రస్టుకు ఆర్థిక సహాయాన్ని అందించి పేదలకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ తన వంతు ఆర్థిక సాయంగా రూ.5 వేల నగదు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు వై. సుందర్ రావు, ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్, సభ్యులు సోమయ్య, వీరారెడ్డి, బంగారు బాబు, దేవానంద్, అయిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈసీఐఎల్ చౌరస్తాలో మనుస్మృతి దహనం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మనుస్మృతిని దహనం చేశారు. అంతకు ముందు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈఆర్‌పీఎస్ నాయకులు సీహెచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ 1927 ఆగస్టు 25న మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టారని గుర్తు చేశారు. 1923 ముందు కులం కారణంగా దళితులు చెరువులు, బావుల్లోని నీటిని తోడుకోవటానికి అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు. దానిని దృష్టిలో పెట్టుకొని బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్ 1923లో ప్రత్యేక చట్టాన్ని తెచ్చి చెరువులు, బావులు, ఇతర వస్తువులను దళితులు సమానంగా వాడుకోవచ్చు అనే తీర్మానం చేసిందని తెలిపారు. అయినా 1924 వరకు ఆ తీర్మానం అమలు కాకపోగా, అగ్రవర్ణాలు దాన్ని నీరు కార్చేప్రయత్నం చేస్తుండడంతో అంబేద్కర్ ఆ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి మహద్ సత్యగ్రహాన్ని ప్రారంభించారని తెలిపారు. 2500 మందితో టిమహాత్ పట్టణంలో ర్యాలీ చేసి చైతన్య పరిచారని తెలిపారు. అయినా నాటి అగ్రవర్ణాలు కోర్టుకు వెళ్లి ఆ తీర్మానాన్ని నిలిపేశారని చెప్పారు. అయినా అంబేద్కర్ ఊరుకోకుండా ప్రజల అభిప్రాయాలను తీసుకొని ఆ వాటర్ ముట్టుకోవద్దన్న కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ మహద్ చెరువు పోరాటాన్ని ఉధృతం చేశారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటి రవి మాట్లాడుతూ.. రాజ్యాంగం ప్రకారం ఎన్నికల్లో పాల్గొని పార్లమెంటులో కూర్చొని, రోజూ అంబేద్కర్ పేరు తలిస్తే ఓర్వలేని వారు నిజమైన దేశద్రోహులు అన్నారు. ఇలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చైతన్య మహిళా సంఘం నాయకురాలు ఆలూరి సావిత్రి మాట్లాడుతూ.. మెజిస్ట్రేట్ మీరు సమావేశం నిర్వహించుకోవచ్చునీ, కానీ చెరువులో నీటిని ముట్టుకోవద్దని తీర్మానం చేయడంతో చిత్ పవన్ అనే బ్రాహ్మణుడి సలహా మేరకు మనుస్మృతి దహనం చేశారని చెప్పారు. నాటి కాలంలోనే స్త్రీలకు 33% రిజర్వేషన్స్ ఉండాలని కొట్లాడారని తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ.. దేశం అధోగతి కావటానికి కారణం, ఈ దేశంలోని కుల వ్యవస్థ ప్రధానం అన్నారు. కుల వ్యవస్థకు మనుస్మృతి కారణమని చెప్పి ఆనాడే అంబేద్కర్ తగులబెట్టాడని తెలిపారు. కానీ మనువాదుల్లో దాగివున్న ఆ మనుధర్మ భావజాలాన్ని మాత్రం వదులుకోవటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, ఎస్. సోమయ్య, కొన్నే వేణు, ముత్తయ్య, కే సత్యనారాయణ, పాండరయ్య, బాలరాజు పాల్గొని భారత రాజ్యాంగం వర్ధిల్లాలి మనుధర్మం నశించాలి అని నినాదాలు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి స్ఫూర్తిగ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి అధ్యక్షత వహించారు.

దమ్మాయిగూడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లు బుధవారం శంకుస్థాపన చేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ని 12వ వార్డులో రూ.10లక్షలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్, రూ.18 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ,వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ అనురాధ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాక్‌బాల్ టీం సభ్యులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ



నవతెలంగాణ-మేడ్చల్

రాక్‌బాల్ టీం జట్టు సభ్యులకు బుధవారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు, హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త రొండ మలారెడ్డి స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27న ఛతీస్‌ఘడ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రస్థాయి జట్టుకు పూడూరు గ్రామం నుంచి ఈటబోయిన గోపాల్ యాదవ్, నిమ్మల ప్రశాంత్ యాదవ్‌లు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు. జాతీయస్థాయిలో జరిగే మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. టీమ్ సభ్యులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాక్‌బాల్ పోటీలలో పురుషులతో పాటు మహిళలు రాణించాలని కోరారు.

సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మెదక్ నియోజకవర్గంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనులలో పాల్గొని, మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఏడుపాయల అమ్మవారి గుడి వద్ద జరిగిన సభకు మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరాజ్, రాము, ప్రవీణ్, ఝాన్సాయా, ఫరీద్, సాయి, విక్కీ, తదితరులు తరలి వెళ్లారు.

క్రిస్టియన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులుగా పాస్టర్ బక్క ఏలియా నియామకం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

గౌతమ్ నగర్ డివిజన్ ఇందిరా నెహ్రూ నగర్ (ఐఎన్)లోని హిల్ చర్చి పాస్టర్ ఏలియాను నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర గవర్నెన్స్ వింగ్ ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా బక్క ఏలియా మాట్లాడుతూ సమాజంలో పలువురికి తాను చేస్తున్న సేవలను గుర్తించి కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ శ్యామ్ పాల్, జాతీయ అధ్యక్షులు స్టీఫెన్‌లు నియామక పత్రాన్ని అందజేశారని తెలిపారు.

చిన్నారులకు స్టేషనరీ ఐటెమ్స్ అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

సెవెన్ రేస్ ఫౌండర్ డాక్టర్ సారా ఒంటరి మహిళలు, వికలాంగులు, పేద విద్యార్థులు, పేద ప్రజలు, వృద్ధులకు అండగా నిలుస్తూ వస్తున్నారు. ఈ మేరకు క్రిస్మస్‌ను పురస్కరించుకుని తన ఫౌండేషన్ తరుపున నేరెడ్‌మెట్‌లోని స్లమ్ ఏరియాలో ఉంటున్న పేద చిన్నారులకు నోట్ బుక్స్, స్టేషనరీ ఐటెమ్స్, టాయిస్, బట్టలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని డాక్టర్ సారా తెలిపారు.

స్వయం ఉపాధితో యువత కొత్త ఆలోచనలు..




మీ టూ యూ.. ఫ్రెష్ మీట్ ఫ్రమ్ యువర్ ఫేవరెట్ లోకల్ మీట్ స్ట్రెయిట్ టూ యువర్ డోర్ ఆన్‌లైన్ బిజినెస్ ప్రారంభం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఉద్యోగం కోసం నిరీక్షించకుండా తామే స్వయంగా ఉపాధి రంగాలను ఎంచుకోవాలనే ఆలోచనలతో మల్కాజిగిరిలోని యువకులు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకున్నారు. మల్కాజిగిరికి చెందిన జి.సాయిత్ ఆధ్వర్యంలో అతని ఫ్రెండ్స్ కలిసి మీటు ఫ్రెష్ మీట్ ఫేవరెట్ లోకల్ స్టోర్, స్ట్రెయిట్ టూ యువర్ డోర్ అనే కాన్సెప్ట్‌తో ఆన్‌లైన్‌లో ఎగ్స్, ఫ్రెష్ చికెన్‌ను ఆన్ లైన్‌లో బుక్ చేసిన వెంటనే డోర్ డెలివరీ చార్జి లేకుండా, ఓన్లీ మార్కెట్ రేటుతోనే కస్టమర్లకు అందించాలనే సరికొత్త ఆలోచనతో ఆన్ లైన్ బిజినెస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిత్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు రకరకాల పనులతో బిజీ షెడ్యూల్స్‌తో ఉండడంవల్ల, ఈజీగా ఆన్ లైన్‌లో ఆర్డర్ చెయ్, కొద్ది నిమిషాల్లోనే ఎగ్స్, చికెన్ డెలివరీనీ అందుకోండి అనే ఆలోచనతో మీటు అనే ఆన్‌లైన్ తామే ఏర్పాటు చేసుకొని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన, ఫ్రెష్ చికెన్‌ను ప్రజలకు అందించాలనే దృక్పథంతో మల్కాజిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేశామన్నారు. యాప్ స్టోర్, గూగుల్ ద్వారా స్కాన్ చేసి మీటు నుండి మల్కాజిగిరిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఫ్రెష్ చికెన్‌ను ఆర్డర్ చేసుకుంటే, డోర్ డెలివరీకి ఎలాంటి అమౌంటు లేకుండా చికెన్‌ను కస్టమర్లకు అందించడం జరుగుతుందని తెలిపారు.



ఓరుగల్లు సాహిత్య, సాంస్కృతిక, విప్లవ పోరాటాల వారసత్వాన్ని పునికిపుచ్చుకున్నారు. చదువుతో పాటు క్రీడలు, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ కనబరిచారు. ఉన్నత చదువులు అభ్యసించి ఇరవై ఏండ్లుగా వైద్య వృత్తిలో ఉంటూనే పలు సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. ఆమే వర్తమాన రచయిత్రి డా.సంధ్య విప్లవ్. కవిత్వం, కథలు, నవల, జీవితచరిత్ర, నాటకం, ఏకపాత్రాభినయం మొదలగు అనేక సాహిత్య ప్రక్రియలలో తనదైన ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఆమె పరిచయం ఆమె మాటల్లోనే...



ఈ రోజే ఆవిష్కరణ

ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో ఈరోజు డా.సంధ్య విప్లవ్ రచించిన మరో పుస్తకం వెలువడనుంది. తాను జీవించిన కాలంలో ఒక నూతన ఒరవడిని సృష్టిస్తూ ప్రగతిశీల భారత దేశ ప్రగతిలో తనదైన ప్రత్యేక పాత్ర పోషించిన తన కన్నతల్లి జీవిత చరిత్ర 'అరుణిమ' ఆవిష్కరణ జరగబోతోంది. అలాగే ఆమె 'త్రికాల' నవల సాహిత్య విమర్శ కార్యక్రమం కూడా నిర్వహించబడుతోంది. అరుణిమ, త్రికాల.. వందల ఏండ్ల సామాజిక అణచివేత చరిత్రకి భిన్నంగా భారత దేశ మహిళలు తమ చరిత్రని తామే ఎలా పున:నిర్మించుకున్నారో తెలిపే నవలలు. నేటి యువతరం తెలుసుకోవలసిన అనేక అంశాలు ఈ రెండు నవలల్లో మనం చూడొచ్చు.

సాహిత్యంలో కొత్త నీరు డా. సంధ్య విప్లవ్


నా బాల్యం ఎంతో అపురూపంగా సాగింది. అమ్మ నాన్న ఇద్దరూ ఉద్యోగస్తులు కావడం వల్ల మంచి స్కూల్లో చదువుకునే అవకాశం లభించింది. అమ్మమ్మ, తాతయ్య, బంధు మిత్రుల ఆలనా పాలనతో మంచి వాతావరణంలో పెరిగాను. అలాగే నా పాఠశాల విద్య మొత్తం మిషనరీ స్కూల్ అయిన ఫాతిమా గర్ల్స్ హైస్కూల్‌లో కొనసాగింది. దర్గా, కాజీపేట్ పరిసరాలల్లో పెరగడం వల్ల విభిన్న మతాల, కులాల మధ్య మత సామరస్య సానుకూల వాతావరణంలో ఎదిగాను. మనుషులందరితో కలిసి మెలిసి బతకడం నేర్చుకున్నాను. నా స్కూల్లో వాతావరణం చదువుతో పాటే అనేక రంగాలలో ప్రావీణ్యం పొందడానికి అవకాశం ఇచ్చింది. అందుకే క్రీడలు, సాంస్కృతిక రంగాలలో రాణించగలిగాను. అనేక పోటీలలో పాల్గొని బహుమతులు పొందాను.

తాతయ్య ప్రభావంతో...

మా తాతయ్య కె.బి.మంగ్య నాయక్, గొప్ప కమ్యూనిస్టు ఉద్యమకారుడు. ఆయన వరంగల్ ఆజంజాహీ మిల్ కార్మిక నాయకుడు కూడా. మార్క్సిజం, సోవిట్ యూనియన్ గురించిన సాహిత్య పుస్తకాలు బాగా చదివేవారు. చిన్నతనం నుండి తాతయ్య ప్రభావం నాపై బాగా ఉండేది. అలా తాతయ్య ప్రభావంతో ఏడో తరగతిలో ఉన్నప్పుడు శ్రీ శ్రీ మహా ప్రస్థానం మా స్కూల్ లైబ్రరీలో చదివాను. అప్పుడు పడిన శ్రీ శ్రీ ప్రభావం ఇప్పటికీ నాలో ప్రగతిశీల ఒరవడిని కొనసాగిస్తూనే ఉందని చెప్పాలి. అలాగే మా అమ్మకు నవలలు చదివే అలవాటు ఉండేది. తను స్త్రీవాద సాహిత్యం బాగా చదివేది. అలా చిన్నతనం నుండే ఫెమినిస్ట్ భావజాలంతో పెరిగాను. అందుకే నేను ఏ రచన ఎంచుకున్నా స్త్రీ వాద కోణం నుండే మొదలుపెడతాను.

ఉరకలెత్తించే సాహిత్యం

నేను రాయడానికి స్ఫూర్తి శ్రీ శ్రీ అనే చెప్పాలి. ఎందుకంటే మహాప్రస్థానం చదవడానికి కూడా లయబద్ధంగా ఉంటూ జీవధారని ఉరకలెత్తిస్తుంది. అలాంటి ఉరకలెత్తించే సాహిత్యం నేను



తెలంగాణ మలిదశ ప్రజా ఉద్యమ పోరాటాన్ని ఆవిష్కరిస్తూ రాసాను. అదే 'నా తెలంగాణా నేల గ్రహణం వీడిన వేళ' అనే దీర్ఘ కవిత. అదే స్ఫూర్తితో తెలంగాణ 60 ఏండ్ల పోరును, పీడిత వర్గ ప్రజల గోడును ఆవిష్కరిస్తూ 60 ఇంగ్లీష్ కవితలు రాసాను. ఆ పుస్తకమే నీల్‌కమల్ పబ్లిషర్స్ ప్రచురించిన తెలంగాణ ది ఎపిక్ సాగ ఆఫ్ సాయిల్ అండ్ సాల్ వేషన్.

నా రచనలు

స్కూల్ దశలో స్కూల్ మ్యాగజైన్‌లో నా మొదటి కవిత అచ్చయింది. 2014లో నా తెలంగాణ నేల గ్రహణం వీడిన వేళ 2016లో తెలంగాణ ది ఎపిక్ సాగ ఆఫ్ సాయిల్ అండ్ సాల్ వేషన్, 2022లో ఆద్యంతం వన జీవన విధ్వంసం దీర్ఘ కవిత, దాల్చ (అసాధారణ బహుజన మహిళా కథలు 2023), త్రికాల నవల – 2024, అరుణిమ జీవిత చరిత్ర నవల – 2024, THE BEAT GOES ON ఇంగ్లీష్ నవల (అముద్రితం)



స్ఫూర్తిదాయక రచనలు రావాలి

సమాజంపై సాహిత్యం చాలా బలమైన ప్రభావం చూపిస్తుంది. అందుకే రచయితలు సమాజానికి అవసరమైన రచనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేను, నా దు:ఖం, నా బాధలు, నా కన్నీరు, కష్టాలు అని రాయడం తగ్గించాలి. ఈ ప్రపంచం విసిరే సవాళ్ళను సమర్థవంతంగా ఎదురు కోవడం ఎలాగో తెలిపే స్ఫూర్తిదాయక రచనలు చెయ్యాలి. అప్పుడు సమాజంలో కచ్చితంగా మార్పు వస్తుంది. మహిళా సమానత్వం సాధ్యమవుతుంది.

సహకారం అవసరం

ఏ మహిళ అయినా ఏ రంగంలో రాణించాలన్నా కుటుంబ సహకారం చాలా అవసరం. లేదంటే చాలా కష్టం. 'నా తెలంగాణ నేల' పుస్తకం బాలింత దశలో రాసాను. తెలంగాణ తల్లుల గర్భ శోకం తలుచుకుంటూ ఒడిలో బాబుని ఎత్తుకుని దు:ఖంతో రాసిన దీర్ఘ కవిత్వం అది. వైద్య వృత్తిలో ఇరవై ఏండ్లుగా పనిచేస్తున్నాను. ఇప్పుడు పిల్లలు కొంచెం ఎదగడంతో కాస్త సమయం దొరికింది. ఆ సమయాన్ని రచనలకి కేటాయిస్తున్నాను. మా అమ్మ బతికి ఉన్నప్పుడు నన్ను ఎంతగానో ప్రోత్సహించేది. పెండ్లి తర్వాత నా భర్త సహకారం నిత్యం ఉంటుంది. అలాగే నా పిల్లలు కూడా చాలా ప్రోత్సహిస్తారు. వాళ్ళే నా క్రిటిక్స్ కూడా. వీరందరి సహకారం వల్లనే ఉద్యోగం చేస్తూ కూడా ఇన్ని రకాల ప్రక్రియల్లో రచనలు చేయగలుగుతున్నాను.

రాయాల్సింది చాలా వుంది

రచయితగా నా కర్తవ్యం పెద్దదే అని చెప్పాలి. అదీ భిన్న ఆస్తిత్వాల సమాహారం. నా కుటుంబం, అట్టడుగు వర్గ ప్రజలు ముఖ్యంగా స్త్రీలు భరించిన అణచివేత, దురాచారాల గురించి చాలా రాయాల్సి వుంది. వాళ్ళ త్యాగాలు, వాళ్ళ



బలిదానాల పునాదులపై ఆధునిక స్త్రీ తన చరిత్రను తిరగ రాసుకునే దశకి చేరుకుంది. అభివృద్ధి పేరుమీద జరుగుతున్న ఆదివాసి జీవన ఆస్తిత్వ విధ్వంసం గురించీ, మెగా ప్రాజెక్టుల నిర్మాణం కోసం జరుగుతున్నా జీవ వైవిధ్య, జన, వన, జీవన విధ్వంసం గురించి రాయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. నేను రచించిన ఆద్యంతం, దాల్చ, త్రికాల, అరుణిమ పుస్తకాలు చదివితే నేను సమాజం పట్ల ఎంత నిబద్ధతతో, సమర్ధవంతంగా రాస్తున్నానో తెలుసుకోవచ్చు.

ప్రపంచానికి చాటి చెప్పాలి

రచనలు చేస్తున్నా ఓ తల్లిగా కుటుంబం నా మొదటి ప్రాధాన్యత. ఏమాత్రం సమయం దొరికినా యూనివర్సల్ భాష అయిన ఇంగ్లీష్‌లో రాయాలి. తద్వారా భారతీయ స్త్రీ చరిత్ర పున:నిర్మాణం ఎలా జరుగుతోందో ప్రపంచానికి చాటిచెప్పాలని ఉంది.ఇప్పటి వరకు నేను చేసిన రచనలకు గాను 2018లో సాహిత్య రత్న పురస్కారం భారతీయ దళిత సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ నుండి, అన్విక్షికి ఉగాది నవల పోటీ 2023లో త్రికాల నవలకి ప్రోత్సాహక బహుమతితో పాటు అంపశయ్య నవీన్ ఉత్తమ మొదటి నవల పోటీ 2023లో త్రికాల నవలకి మొదటి బహుమతి అందుకున్నాను.

- సలీమ



దేశంలోనే మెదక్ చర్చికి గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

రూ.5 కోట్లు, ఏడుపాయలలో బీటీ రోడ్లు, డివైడర్లు, హైమాక్స్ లైట్ల ఏర్పాటుకు రూ.35 కోట్లు, గిరిజన తండాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.45.32 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం కోసం రూ.7.44 కోట్లు, శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న మెదక్ చర్చి అభివృద్ధికి రూ.29.18 కోట్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రూ.203 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లాల్లోని స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.100 కోట్ల చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్, ఎంపీలు రఘు నందన్‌రావు, సురేష్‌షెట్కార్, ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్‌రావు, సంజీవరెడ్డి, మదన్‌మోహన్ రావు, మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, గ్రంథాలయ చైర్మెన్ సుహాసినిరెడ్డి, కలెక్టర్ రాహుల్‌రాజ్, మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనతో గేట్లకు తాళాలు..

సీఎం రేవంత్‌రెడ్డి మెదక్ చర్చిలో జరుగుతున్న శతాబ్ది ఉత్సవాలకు హాజరవుతున్న సందర్భంగా చర్చి గేట్లను మూసేసి తాళాలేశారు. రద్దీ ఎక్కువైతే బందోబస్తుకు ఇబ్బంది కలుగుతుందని పోలీసులు భక్తులు చర్చిలోపలికి వెళ్లకుండా నియంత్రించారు. దీంతో కొందరు భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రిస్మస్ పండగతో పాటు వందేండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మెదక్ చర్చిని సందర్శించేందుకు భక్తులు అధికంగా వచ్చారు. సీఎం వచ్చిన సమయంలో గేట్లు మూసి నియంత్రించడంతో బయటే ఉండిపోయిన వాళ్లు పోలీసులపై మండిపడ్డారు.

ఉచ్చు బిగుస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

విషయం తెలిసిందే. అయితే, కేటీఆర్‌ను ఈనెల 30 వరకు అరెస్టు చేయరాదంటూ ఈనెల 20న హైకోర్టు.. ఏసీబీకి ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో, దర్యాప్తును కొనసాగించటానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో, తాజాగా దాన కిషోర్ నుంచి స్టేట్‌మెంట్‌ను నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. దాని ఆధారంగా ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా పేర్కొనబడిన కేటీఆర్‌తో పాటు సీనియర్ ఐఏఎస్ అరవింద్‌కుమార్, చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలకు ఒకట్రెండ్రోజులలో నోటీసులు జారీ చేసి వారిని విచారించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది. మరోవైపు, ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేటీఆర్‌పై పీఎంఎల్‌ఏతో పాటు ఫెమా ఉల్లంఘనల కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు.. తాము కూడా ఇందులో పేర్కొనబడిన నిందితులను విచారించటానికి సన్నాహాలు చేస్తున్నారని సమాచారం.

ఎన్నికల నిబంధనల సవరణలపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్

న్యూఢిల్లీ : ఎన్నికల నిర్వహణా నిబంధనలు 1961కి సవరణలు చేయడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును కాంగ్రెస్ పార్టీ ఆశ్రయించింది. మంగళవారం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను పార్టీ నాయకులు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఈ పిటిషన్ వేశారు. ఎన్నికల నిర్వహణా నిబంధనలు 1961లోని రూల్ 93లోని సబ్-రూల్ (2)ను సవరించినట్టు ఈ నెల 20న కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. గతంలో ఈ రూల్ ద్వారా ఎన్నికలకు సంబంధించిన పత్రాలను ఎలాంటి మినహాయింపు లేకుండా అనుమతి ఇచ్చారు. అయితే తాజాగా ఈ రూల్‌ను ఎన్నికల పోలింగ్ బూత్‌ల్లో సీసీటీవీ కెమెరా ఫుటేజు, వీడియో రికార్డింగులను, ఎన్నికలకు సంబంధించిన రికార్డులను పరిశీలించేందుకు ప్రజలకు గల హక్కును నియంత్రిస్తూ ఈ సవరణలు తీసుకువచ్చారు. ఒక అభ్యర్థికి పోలింగ్ బూత్‌ల సీసీటీవీ కెమెరా ఫుటేజు, వీడియో రికార్డింగులను అందచేయాలని ఇటీవల పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశించిన తరువాత ఈ సవరణలు చేశారు.

సేంద్రీయ సేద్యంతో చరిత్ర సృష్టించారు



నవతెలంగాణ-కౌడిపల్లి

సేంద్రీయ సాగు రైతులతో సమ్మేళనం చాలా సంతోషకరంగా ఉందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రానికి హెలికాప్టర్ ద్వారా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, ఆయన సతీమణి డాక్టర్ సుదేశ్ ధన్కర్ చేరుకున్నారు. ఆయనతో పాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉన్నారు. మొదట విజ్ఞాన కేంద్రంలో మొక్క నాటి అక్కడే ఏర్పాటు చేసిన సేంద్రియ ఎరువులకు సంబంధించిన స్టాల్స్‌ను ఉపరాష్ట్రపతి పరిశీలించారు. అనంతరం కేవికేలోని వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయ సాగుపై దాదాపు 800 మంది రైతులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడారు. మెదక్ జిల్లాలో 655 మంది రైతు కుటుంబాలు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారని జగదీప్ ధన్కర్ అన్నారు. వారంతా మూడు రోజుల పాటు ఢిల్లీకి రావాలని కోరారు. ఊరు చిన్నది అయినా తనకు మార్గదర్శకమన్నారు. మెదక్ జిల్లాలో సేంద్రియ వ్యవసాయం చేసిన రైతులు, గ్రామపంచాయతీ సభ్యులు తనకు ప్రత్యేక అతిథులని, వారికి ఢిల్లీలో ఆతిథ్యం ఇస్తానన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి లాల్ బహదూర్ శాస్త్రి, జైజవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదంతో వాజ్‌పేయి, జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ నినాదంతో ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు.

3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

రాబోయే కొద్ది కాలంలోనే భారత్ ప్రపంచంలో మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించబోతుందని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2001లో అప్పటి ప్రధాని వాజ్ పేయి నేతృత్వంలో కిసాన్ దివస్‌ను ప్రకటించారు. అది త్వరలో రజతోత్సవం జరుపుకోబోతుందన్నారు. దేశంలోని 730 పై చిలుకు కృషి విజ్ఞాన కేంద్రాలు, 150 పై చిలుకు ఐకార్ సంస్థలు ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోని ఇంధన, సహజ వనరులను అవసరం మేరకే వినియోగించుకోవాలన్నారు. గ్రామీణ వ్యవస్థలో తమ గ్రామాల్లో పండించిన పండ్లు, కూరగాయలను ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకుని అక్కడే వినియోగించుకోవాలన్నారు. దేశంలో అనేకమంది వ్యవసాయ శాస్త్రవేత్తలు ఉన్నా అనుకున్న విధంగా సాగులో మార్పులు రావడం లేదన్నారు. దేశంలో దాదాపు 10 కోట్ల మంది రైతులు ఉన్నారని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ ఫలాలు రైతులకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యతను మరవద్దన్నారు. ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీలపై ఆధారపడకుండా సోలార్ ఎనర్జీపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులతో చర్చించి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు.

ఆర్గానిక్ సాగు దిశగా అడుగులు : గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ఆర్గానిక్ సాగు చేస్తున్న 800 మంది రైతులు ఈ సమ్మేళనంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. రైతులు ఆర్గానిక్ సాగు దిశగా అడుగులు వేయడం బాగుందన్నారు. ఏకలవ్య కేవికె సంస్థ ఆర్గానిక్ సాగు దిశలో రైతులకు మేలైన సహకారం అందిస్తుండడం పట్ల అభినందించారు. రాబోయే రోజుల్లో మరింత సేంద్రియ సాగు విస్తృత పరిచేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇక రూపాయి పోటు..

(మొదటిపేజీ తరువాయి)

పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరగనున్నాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువ బలహీనంగా ఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరుగుతోంది. ఈ పరిణామాలు భారత్‌లో అధిక ధరలకు ఆజ్యం పోయనున్నాయి. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం మరింత ఎగిసిపడనుంది.

వడ్డీ రేట్లు పెరగొచ్చు..

హెచ్చు ద్రవ్యోల్బణ కట్టడికి ఆర్బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సి రావొచ్చు. ఇప్పటికే హెచ్చు వడ్డీ రేట్లతో అన్ని రకాల రుణాలు ప్రియమయ్యాయి. రూపాయి దెబ్బతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున రాబోయే ఆర్‌బిఐ ఎంపీసీ సమీక్షల్లో వడ్డీ రేట్లు పెంచడానికి మెండుగా అవకాశాలున్నాయి. అదే జరిగితే అన్ని రకాల రుణాలు మరింత భారం కానున్నాయి. ప్రస్తుత వాయిదా చెల్లింపుల (ఇఎంఐ) విలువ పెరగనుంది. దీంతో గృహ, వాహన అమ్మకాలపై ఒత్తిడి పెరగనుంది. అధిక ధరలు, హెచ్చు వడ్డీ రేట్లు ప్రజల కొనుగోలు శక్తిని హరించనున్నాయి. దీంతో వస్తు డిమాండ్‌పై ప్రతికూల ప్రభావం పడనుంది.

ఐదేండ్లలో 100కు పడొచ్చు..

ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడిచిన ఐదేండ్లలో 20 శాతం క్షీణించగా.. వచ్చే ఐదేండ్లలోనూ ఇదే స్థాయిలో పతనం కావొచ్చని పలు రిపోర్టులు చెబుతోన్నాయి. 2030 నాటికి అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 100కు పడిపోవచ్చని దిక్వింట్ ఓ కథనంలో వెల్లడించింది. 2019లో డాలర్‌తో రూపాయి విలువ 70గా ఉంది. గడిచిన ఐదేండ్లలో మోడీ 2.0 హయంలో 20 శాతం పతనమై 85కు దిగజారింది. మోడీ 3.0 నేతృత్వంలోని 2029 డిసెంబర్ నాటికి 100కు దిగువకు పతనం కావొచ్చని అంచనా. 2025 డిసెంబర్ నాటికి 87-88 మధ్య ఉండొచ్చని.. 2027 నాటికి రూ.95కు క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2029 నాటికి మూడో సారి మోడీ ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కానుంది.

విదేశీ అప్పు చెల్లింపులు భారమే..

భారత్‌లోకి వచ్చి.. పోయే విదేశీ కరెన్సీ ఆదారంగా లెక్కించే కరెంట్ ఖాతా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారీ లోటును ఎదుర్కోవచ్చని స్వయంగా కేంద్ర ఆర్థిక శాఖ అంచనా వేసింది. డాలర్ విలువ పెరగడం.. రూపాయి అమాంతం బక్కచిక్కడంతో ప్రపంచ దేశాల నుంచి భారత్ తీసుకున్న అప్పులపై అధిక వడ్డీలు చెల్లించాల్సి ఉంటుంది. దిగుమతులు, అప్పులు, వడ్డీలకు చేసే విదేశీ చెల్లింపులతో భారత మారకం నిల్వలు వేగంగా కరిగిపోనున్నాయి. ఈ పరిణామాలకు తోడు హెచ్చు ద్రవ్యోల్బణం రూపాయిని, దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువను మరింత పటిష్టం చేస్తామని.. ఎట్టిపరిస్థితుల్లోనూ పడనివ్వమని 2013 ఎన్నికల ప్రచార సమయంలో నరేంద్ర మోడీ చేసిన ప్రచార అర్భాటానికి.. వాస్తవ పరిస్థితులు అత్యంత భిన్నంగా ఉన్నాయి. మోడీ అధికారంలోకి రాకముందు డాలర్‌తో రూపాయి విలువ 60 దిగువన ఉంది. రానున్న రోజుల్లోనూ రూపాయి విలువ పతనాన్ని మోడీ ఆపలేరోమోనని ఇటీవలి పలు పరిణామాలు రుజువు చేస్తున్నాయి.

కజకిస్థాన్‌లో కుప్పకూలిన విమానం

(మొదటిపేజీ తరువాయి)

ప్రయాణికులు, ఐదుగురు సిబ్బందితో కలిపి మొత్తం 72 మంది ఉన్నారు. వీరిలో 29 మందిని ప్రాణాలతో బయటపడినట్టు కజకిస్థాన్ ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడించారు.

అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి బయల్దేరిన ప్రయాణికుల విమానం రష్యా రిపబ్లిక్ చెచెన్యా రాజధాని గ్రోజ్నీ వైపు వెళ్తుండగా ప్రమాదానికి గురైంది. గ్రోజ్నీలోని దట్టమైన మంచు కారణంగా దానిని దారి మళ్లించారు. ఈ క్రమంలోనే అక్టౌ ఎయిర్‌పోర్ట్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తూ ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దాంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదానికి ముందు ఎయిర్‌పోర్ట్‌పైన విమానం పలుమార్లు గిరగిరా తిరిగి, నేల కూలిందని స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ దృశ్యాలు నెట్టింట్లో వెలుగులోకి వచ్చాయి. అయితే ఈ ప్రమాదానికి పక్షి కారణమన్న కథనాలు వస్తున్నాయి.

యుద్ధాలు వద్దు..శాంతే ముద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఆయుధ శబ్దాలు ఆగిపోవాలి. న్యాయసమ్మతమైన, చిరకాల శాంతి కోసం రెండు దేశాలు సంప్రదింపులు జరపాలి' అని ఆకాంక్షించారు.

క్రిస్టమస్ రోజున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు జరిపిన నేపథ్యంలో పోప్ ఇచ్చిన సందేశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఉక్రెయిన్ ఇంధన గ్రిడ్‌ను లక్ష్యంగా చేసుకొని రష్యా జరిపిన దాడిలో అనేక మంది గాయపడ్డారు. లెబనాన్, మాలీ, మొజాంబిక్, హైతీ, వెనిజులియా, నికరాగ్వువా సహా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో కొనసాగుతున్న రాజకీయ, సామాజిక, సైనిక ఘర్షణలకు స్వస్తి చెప్పాలని 88 సంవత్సరాల పోప్ ఫ్రాన్సిస్ ఉద్బోధించారు. యుద్ధాల గురించి, పాఠశాలలు, ఆస్పత్రులపై జరుగుతున్న బాంబు దాడులను గురించి ఆలోచించాలని ఆయన ఈ సందర్భంగా క్రైస్తవులను కోరారు.

గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న సైనిక దాడులను పోప్ ఇటీవల తీవ్రంగా విమర్శించారు. ఇజ్రాయిల్ చర్యను క్రూరత్వంగా ఆయన గత వారం అభివర్ణించారు. హమాస్ చేతిలో బందీలుగా ఉన్న మిగిలిన ఇజ్రాయిలీలను విడుదల చేయడం కోసం ఇజ్రాయిల్-హమాస్‌లు కాల్పుల విరమణ పాటించాలని కోరారు. గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని అంటూ చర్చలు, శాంతి స్థాపనకు మార్గం సుగమం చేయాలని పోప్ సూచించారు.

అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న జరిగే దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చాయి. వామపక్ష పార్టీల శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశాయి. అమిత్‌షా వ్యాఖ్యలపట్ల రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు, ఎంఎల్ఏలు, రాష్ట్ర నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి.

ఆర్బీఐ ఖజానా..కేంద్రం భోజ్యం

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ ఏడాది మరింత కేంద్ర భక్తిని చాటుకుంది. ఆర్థిక సంవత్సరం 2022-23కు గాను ఏకంగా రూ.2.1 లక్షల కోట్ల రికార్డ్ డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ మేరకు గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ఆర్బీఐ కేంద్ర బోర్డు డైరెక్టర్లు ఈ ఏడాది మేలో సమావేశమై డివిడెండ్ నిధులను ప్రభుత్వానికి బదిలీ చేసే విషయమై ఆమోదం తెలిపారు. ఇంతక్రితం 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.87,420 కోట్ల డివిడెండ్‌ను అందించింది. దీంతో పోల్చితే రెండు రెట్ల (140 శాతం) పైగా పెంచడం విశేషం. ఆర్థిక సంవత్సరం 2024-25 తాత్కాలిక బడ్జెట్‌లో ఆర్బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో రూ.1.02 లక్షల కోట్లు సమకూరుతాయని కేంద్రం అంచనా వేసింది. మరోవైపు ఈ ఏడాది రూ.75,000-1,20,000 కోట్ల మేర ఆర్బీఐ డివిడెండ్ ప్రకటించవచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. ప్రభుత్వం సహా ఆర్థిక నిపుణుల అంచనాలు మించి ఆర్బీఐ రికార్డ్ స్థాయిలో డివిడెండ్ ప్రకటన ఆశ్చర్యానికి గురి చేస్తోంది. పెట్టుబడులపై వచ్చే మిగులు ఆదాయం, కరెన్సీ ముద్రణ కోసం తీసుకునే చార్జీ, తమ వద్ద డాలర్ల విలువలో హెచ్చుతగ్గులపై వచ్చే ఆదాయం, బ్యాంక్‌లకు ఇచ్చే రుణాలపై వచ్చే వడ్డీ తదితర ఆదాయాల నుంచి ఆర్బీఐ ప్రతీ ఏడాది డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తుంది.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కీలక దశకు చేరుకుంది. 1-1తో సమవుజ్జీలుగా కొనసాగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో పైచేయి సాధించేందుకు బాక్సింగ్ డే సమరానికి రంగం సిద్ధం చేసింది. చివరి రెండు టెస్టుల్లో ఎదురులేని ప్రదర్శన చేసిన ఉత్సాహంలో ఆతిథ్య ఆస్ట్రేలియా కనిపిస్తోంది. పెర్త్ టెస్టు తర్వాత ఆ జోష్‌తో పంచ్ ఇవ్వాలనే పట్టుదలతో టీమ్ ఇండియా ఉంది. భారత్, ఆస్ట్రేలియా ఆధిపత్యం కోసం నాల్గో టెస్టుకు సై అంటున్నాయి. మెల్‌బోర్న్‌లో బాక్సింగ్ డే టెస్టు సమరం నేటి నుంచి ఆరంభం.

పంచ్ కొట్టేదెవరు?

- నేటి నుంచి భారత్, ఆసీస్ బాక్సింగ్ డే టెస్టు
- సిరీస్‌లో ఆధిపత్యంపై ఇరు జట్లు ఫోకస్

ఉదయం 5 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..







నవతెలంగాణ-మెల్‌బోర్న్

సుమారు దశాబ్దం తర్వాత భారత్‌పై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సాధించే అవకాశం ఆస్ట్రేలియాను ఊరిస్తోంది. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లో విజయాలు సాధిస్తే సిరీస్ ఆసీస్ సొంతమవనుంది. మెల్‌బోర్న్ లేదా సిడ్నీ టెస్టుల్లో ఓ విజయం భారత్‌ను విజేతగా నిలుపగలదు. కానీ, ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్లో చోటు కోసం ఇతరులపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇటు సిరీస్, అటు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌పై కన్నేసి నేడు టీమ్ ఇండియా మెల్‌బోర్న్ టెస్టులో బరిలోకి దిగుతోంది. మెరుగైన వాతావరణం నేపథ్యంలో బాక్సింగ్ డే టెస్టులో ఫలితం ఖాయం. దీంతో ఇరు జట్లు ఆధిపత్యం కోసమే నాల్గో టెస్టుకు సిద్ధం అవుతున్నాయి. భారత్, ఆస్ట్రేలియా కీలక బాక్సింగ్ డే టెస్టు నేటి నుంచి ఆరంభం కానుంది. భారత కాలమానం ప్రకారం ఆట ఉదయం 5 గంటలకు మొదలవనుంది.

ఆ రెండు కీలకం!

పెర్త్ టెస్టులో సూపర్ విక్టరీ సాధించిన భారత్.. ఆడిలైడ్, బ్రిస్బేన్‌లో తేలిపోయింది. గబ్బాలో ఆఖర్లో మెరుగైనా.. వరుణుడు సైతం రోహిత్‌సేనకు సాయం చేశాడు. భారత్ రెండు సమస్యలను అధిగమించాలి, అప్పుడే ఆసీస్‌పై పైచేయి సాధ్యపడుతుంది. టాప్ ఆర్డర్ బ్యాటర్లు బాధ్యతగా పరుగులు చేయాలి. బౌలర్లు ఓ ఎండ్‌లో బుమ్రాకు మంచి సహకారం అందించాలి. ఈ రెండు అంశల్లో మెరుగైతే.. మెల్‌బోర్న్‌లో భారత్‌ను ఎవరూ ఆపలేరు. విరాట్ కోహ్లి పెర్త్‌లో సెంచరీ బాదినా.. ఆ తర్వాత మూడు ఇన్నింగ్స్‌ల్లో తేలిపోయాడు. రోహిత్ శర్మ సైతం రెండు టెస్టుల్లోనూ నిరాశపరిచాడు. యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ గత రెండు టెస్టుల్లో అంచనాలను అందుకోలేదు. టాప్ ఆర్డర్‌లో కెఎల్ రాహుల్, లోయర్ ఆర్డర్‌లో నితీశ్ కుమార్ నిలకడగా పరుగులు రాబడుతున్నారు. కోహ్లి, రోహిత్, యశస్వి, గిల్‌లు ఇప్పుడైతే మెరిస్తే భారత్ కష్టాల నుంచి గట్టెక్కగలదు. బంతితో బుమ్రా అసమాన ప్రదర్శన చేస్తున్నాడు. ప్రత్యర్థి శిబిరంలోని 20 వికెట్లలో సింహభాగం పడగొడుతున్నాడు. ఉడతా సాయానికి సైతం సిరాజ్, ఆకాశ్, నితీశ్ తడబడుతున్నారు. నిలకడగా లైన్ అండ్ లెంగ్త్‌తో బ్యాటర్లపై ఒత్తిడి పెంచటంలో విఫలం అవుతున్నారు. పిచ్ నుంచి స్పిన్‌కు అనుకూలత లేకపోయినా.. విపరీత ఎండలతో రవీంద్ర జడేజా మెల్‌బోర్న్‌లో మాయ చేయాలనే ఉత్సుకతతో ఉన్నాడు.

జట్టు సమతూకం ఎలా?

టీమ్ ఇండియా తుది జట్టులో సమతూకం లోపిస్తుంది. ప్రధానంగా పేస్ విభాగంలో ఈ లోటు సుస్పష్టం. ఫాస్ట్ బౌలర్లకు అనుకూలించే పరిస్థితుల్లో జస్‌ప్రీత్ బుమ్రాకు మరో ఎండ్‌లో కనీసం సహకారం కొరవడింది. ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్ అంచనాలను అందుకోవటం లేదు. పేస్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి బ్యాట్‌తో అద్భుతం చేస్తున్నాడు. కానీ బంతితో నితీశ్ ఇంకా మెరుగు పడాల్సి ఉంది. నితీశ్ స్థానంలో స్పెషలిస్ట్ పేసర్‌ను ఎంచుకోవాలా? లేదా పగుళ్లు ఏర్పడే అవకాశం ఉన్న పిచ్‌పై రెండో స్పిన్నర్‌ను తీసుకోవాలా? అనే మీమాంస టీమ్ మేనేజ్‌మెంట్‌లో కనిపిస్తుంది. వాషింగ్టన్ సుందర్‌ను స్పిన్ ఆల్‌రౌండర్‌గా ఆడించే ఆలోచన సైతం ఉంది. కానీ తొలి మూడు టెస్టుల్లో నిలకడగా రాణించిన ఆటగాళ్లలో నితీశ్ ఒకడు. అటువంటి ఆటగాడిని తుది జట్టు నుంచి తప్పించటం సముచిత నిర్ణయం కాబోదు. రోహిత్, గంభీర్ ద్వయం ఈ సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని జట్టుకు ఏ విధంగా సమతూకం సాధిస్తారనేది ఆసక్తికరం.

కంగారూ హుషారు

తొలి టెస్టు ఓటమి నుంచి పుంజుకున్న ఆస్ట్రేలియా.. ఆడిలైడ్, బ్రిస్బేన్‌లో మెప్పించింది. బౌలింగ్ విభాగంలో పేసర్లు సమిష్టిగా రాణించటం ఆసీస్‌కు అదనపు బలం. ఏ ఒక్క పేసర్‌పై కంగారూలు ఆధారపడటం లేదు. పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్‌లు నిలకడగా వికెట్లు పడగొడుతున్నారు. జోశ్ హాజిల్‌వుడ్ గాయపడినా.. స్కాట్ బొలాండ్ వికెట్ల వేటలో రాణిస్తున్నాడు. బ్యాటింగ్ విభాగంలో ఆసీస్ కాస్త బలహీనంగా కనిపిస్తోంది. ట్రావిశ్ హెడ్ అసమాన ఇన్నింగ్స్‌లతో ఆసీస్ శిబిరం పైచేయి సాధిస్తోంది. మెల్‌బోర్న్‌లోనూ భారత బౌలర్లకు ట్రావిశ్ హెడ్ తలనొప్పి కొనసాగితే.. ఆతిథ్య జట్టుకు పండుగే!. స్టీవ్ స్మిత్, మార్నస్ లబుషేన్ ఫామ్‌లోకి రావటం రోహిత్‌సేనకు మరిన్ని చిక్కులు తీసుకురానుండగా.. యువ ఓపెనర్ శామ్ కొంటాస్ దూకుడుపై ఆసీస్ ధీమాగా కనిపిస్తోంది. ఉస్మాన్ ఖవాజా, మిచెల్ మార్ష్ సైతం మెరిస్తే ఆసీస్‌కు ఎదురుండదు. లోయర్ ఆర్డర్‌లో అలెక్స్ కేరీ, టెయిలెండర్లు విలువైన పరుగులు భారత్‌కు సవాల్‌గా మారింది. మెల్‌బోర్న్‌లో ఏం జరుగుతుందో చూడాలి.

పిచ్, వాతావరణం

మెల్‌బోర్న్ ఇటీవల కాలంలో పేస్ బౌలర్లకు బంగారు గనిగా తయారైంది. పిచ్‌పై 6మిమి పచ్చిక ఉంచుతున్నట్టు క్యూరేటర్ వెల్లడించాడు. కానీ, బాక్సింగ్ డే రోజున మెల్‌బోర్న్‌లో సూర్యుడు భగభగ మండనున్నాడు. ఇక్కడ ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 40 డిగ్రీల వరకు ఉండవచ్చు. దీంతో పిచ్‌పై పగుళ్లు కాస్త ముందుగానే ఏర్పడనున్నాయి. పేసర్ల స్వర్గధామం అయినప్పటికీ.. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునేందుకు మొగ్గు చూపనుంది. రెండో రోజు ఆటకు వర్షం అంతరాయం కలిగించే ప్రమాదం ఉండగా.. మూడో రోజు ఆహ్లాదకర వాతావరణ పరిస్థితులు ఉండనున్నాయి!.

తుది జట్లు (అంచనా) :

భారత్ : యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రోహిత్ శర్మ (కెప్టెన్), రవీంద్ర జడేజా, నితీశ్ కుమార్ రెడ్డి/వాషింగ్టన్ సుందర్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా : ఉస్మాన్ ఖవాజా, శామ్ కొంటాస్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిశ్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లయాన్, స్కాట్ బొలాండ్.

బుమ్రా 1 నేనొక్కడే!

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్



దుబాయ్ : భారత పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా మరో రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. ప్రపంచ టెస్టు క్రికెట్‌లో గత 40 ఏండ్లలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బుమ్రా.. బ్రిస్బేన్ టెస్టులో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల ప్రదర్శనకు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్నాడు. ప్రపంచ అగ్ర బౌలర్‌గా నిలువటం బుమ్రాకు ఇది కొత్త కాదు. కానీ, ఈ సారి అగ్రస్థానానికి మరో ప్రత్యేకత సైతం ఉంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన భారత పేసర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా రికార్డు సృష్టించాడు. 904 రేటింగ్ పాయింట్లతో బుమ్రా నం.1 బౌలర్‌గా కొనసాగుతున్నాడు. గతంలో భారత్ నుంచి స్పిన్నర్ అశ్విన్ 904 రేటింగ్ పాయింట్లు సాధించాడు. అశ్విన్ రికార్డును తాజాగా బుమ్రా సమం చేశాడు. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లోనూ సూపర్ ఫామ్ కొనసాగితే రేటింగ్‌లో సరికొత్త రికార్డు నమోదవటం లాంఛనమే. గత వారం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్ 789 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానంలో నిలిచాడు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో జో రూట్, హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్, ట్రావిశ్ హెడ్‌లు టాప్-4లో ఉండగా.. యశస్వి జైస్వాల్ ఐదో స్థానంలో నిలిచాడు. జట్టు ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా (124), భారత్ (111) టాప్-2లో కొనసాగుతున్నాయి.

తిలక్ వర్మ మెరిసేనా?

నేడు సౌరాష్ట్రతో హైదరాబాద్ ఢీ



అహ్మదాబాద్ : విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ కెప్టెన్ తిలక్ వర్మ పరుగుల వేటపై దృష్టి సారించనున్నాడు. టీ20 ఫార్మాట్‌లో భీకర ఫామ్‌లో ఉన్న తిలక్ వర్మ..50 ఓవర్ల ఆటలో తొలి రెండు మ్యాచుల్లో పరుగుల ఖాతా తెరువలేదు. గ్రూప్-సిలో నేడు సౌరాష్ట్రతో కీలక మ్యాచ్‌లో తిలక్ వర్మ ఫామ్‌పైనే ఫోకస్ కనిపిస్తోంది. యువ ఆటగాడు అవనీశ్ రావు నిలకడగా రాణిస్తుండగా.. సీనియర్ బ్యాటర్లు తన్మయ్ అగర్వాల్, అభిరాత్ రెడ్డి బాధ్యతగా ఆడుతున్నారు. టాప్ ఆర్డర్‌లో తిలక్ వర్మ రాణిస్తే హైదరాబాద్‌కు బ్యాటింగ్ కష్టాలు ఉండవు. సివి మిలింద్, రోహిత్ రాయుడు, అజయ్ దేవ్ గౌడ్‌లు అంచనాలను అందుకోవాల్సి ఉంది. సౌరాష్ట్ర తరఫున కెప్టెన్ జైదేవ్ ఉనద్కత్, షెల్డన్ జాక్సన్, చిరాగ్ జాని, రుచిత్ అహిర్‌లు ఫామ్‌లో ఉన్నారు. హైదరాబాద్, సౌరాష్ట్ర మ్యాచ్ ఉదయం 9 గంటలకు ఆరంభం కానుంది. ఇక నేడు హైదరాబాద్ వేదికగా గ్రూప్-ఈలో బెంగాల్-త్రిపుర, బిహార్-ఢిల్లీ, కేరళ-మధ్యప్రదేశ్ తలపడనున్నాయి.

అమెరికా క్రికెట్ బోర్డు చైర్మెన్‌తో టీడీసీఏ భేటీ



హైదరాబాద్ : అమెరికా (యుఎస్ఏ) క్రికెట్ బోర్డు చైర్మెన్ పిసికె వేణు రెడ్డితో తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) వ్యవస్థాపక అధ్యక్షులు, శాట్ మాజీ చైర్మెన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌లో సమావేశం అయ్యారు. అమెరికా జాతీయ జట్టులో తెలుగు క్రికెటర్లు, ముఖ్యంగా పాలమూరు జిల్లా మూలాలు కలిగిన ఆటగాళ్ల ప్రాతినిథ్యం ఉండటం ఎంతో సంతోషం. తెలంగాణ గ్రామీణ క్రికెటర్లలో ఎంతో ప్రతిభ దాగి ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటేందుకు అవకాశాలు దక్కటం లేదు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు యుఎస్ క్రికెట్ బోర్డు ముందుకు రావాలని వేణును అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు టీడీసీఏ ముందుకు రావటం హర్షనీయం. సమాన అవకాశాలు, పారదర్శకతతోనే విజయాలు సాధ్యపడతాయి. టీడీసీఏకు అవసరమైన సహకారం అందించేందుకు ఆలోచన చేస్తామని ఈ సందర్భంగా వేణు రెడ్డి తెలిపారు.

నవచిత్రం

యూనిక్ కాన్సెప్ట్‌తో 'లైలా'



విశ్వక్‌సేన్

హీరో విశ్వక్‌సేన్ తన అప్ కమింగ్ సినిమా 'లైలా'లో అందరినీ సర్‌ప్రైజ్ చేయబోతున్నారు. 'లైలా' వంటి యూనిక్ క్యారెక్టర్‌లో అబ్బాయి, అమ్మాయిగా రెండింటినీ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు.

ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకుడు. ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ని షైన్ స్క్రీన్స్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా మేకర్స్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో విశ్వక్‌సేన్ అద్భుతమైన స్టైలిష్, రిచ్ అవతార్‌లో కనిపించారు. అతని బోల్డ్ ఎక్స్‌ప్రెషన్స్ పాత్ర కాంప్లెసిటీ మల్టీ-డైమెన్షనల్ నేచర్‌ని సూచిస్తూ, చాలా ఇంపాక్ట్ క్రియేట్ చేసింది.

ఈ చిత్రంలో అమ్మాయి పాత్రను పోషించడానికి ఆయన బ్యూటీఫుల్‌గా మేక్ఓవర్ అయ్యారు. ఇందులో చాలా వేరియేషన్స్ చూపించబోతున్నారు. ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఫిబ్రవరి 14.. ప్రేమికుల రోజున ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. 'ఇప్పటివరకు విశ్వక్‌సేన్ చేసిన చిత్రాలతో పోలిస్తే ఇదొక డిఫరెంట్ సినిమా. అలాగే పాత్రల పరంగా కూడా ఆయనొక యూనిక్ క్యారెక్టర్‌ని చేయబోతున్నారు. ఈ పాత్ర ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిస్తుందని కచ్చితంగా చెప్పగలం' అని మేకర్స్ అన్నారు. ఈ చిత్రానికి రైటర్: వాసుదేవ మూర్తి, సంగీతం: లియోన్ జేమ్స్, సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి.

శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల సాయం




సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో బాధిత శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల రూపాయలను అందజేయనున్నట్లు నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. ఈ సంబంధిత చెక్కులను నిర్మాత, టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజుకు ఆయన అందజేశారు. బుధవారం అల్లుఅరవింద్‌తోపాటు నిర్మాతలు దిల్‌రాజు, రవిశంకర్, సుకుమార్ కిమ్స్ ఆస్పత్రిలో ఉన్న శ్రీతేజ్‌ని పరామర్శించారు.

ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'శ్రీతేజ్ ప్రస్తుతం కోలుకుంటు న్నాడు. వెంటిలేషన్ తీసేశారు. ఆ బాబు త్వరలోనే మనందరి మధ్య తిరుగుతాడని ఆశిస్తున్నా. బాబు కుటుంబానికి అల్లుఅర్జున్ తరఫున కోటి రూపాయలు, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, రవిశంకర్ తరఫున రూ.50 లక్షలు, దర్శకుడు సుకుమార్ తరఫున రూ.50 లక్షల రూపాయలను సాయంగా అందిస్తున్నాం' అని తెలిపారు.

'శ్రీతేజ్ హెల్త్ కండిషన్ బాగుందని డాక్టర్లు చెబుతున్నారు. బాబు కుటుంబానికి అల్లుఅరవింద్, 'పుష్ప2' నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ రూ.2 కోట్ల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగాం. సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రిని కలిసి చర్చిస్తాం. హీరోలు, దర్శకులు, నిర్మాతలందరం నేడు(గురువారం) సీఎంని కలవబోతున్నాం. ఎఫ్‌డీసీ చైర్మన్‌గా అటు ప్రభుత్వానికి, ఇటు పరిశ్రమకు వారధిగా అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాను' అని దిల్‌రాజు చెప్పారు.

కాశ్మీర్‌లో షూటింగ్




నాని

నాని నటిస్తున్న నూతన చిత్రం 'హిట్ : ది థర్డ్ కేస్'. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు.

క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నాని అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. క్రిస్మస్ విషెస్ తెలియ జేస్తూ మేకర్స్ ఓ కొత్త పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కాశ్మీర్‌లో జరుగుతోంది. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌తో పాటు టాకీని కూడా చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది.

ఈ సినిమా వచ్చే ఏడాది మే 1న థియేటర్లలోకి రానుంది. నాని, శ్రీనిధి శెట్టి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని, డీవోపీ: సాను జాన్ వర్గీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్ వెంకటరత్నం (వెంకట్), లైన్ ప్రొడ్యూసర్: అభిలాష్ మాంధదపు.

టచ్‌లో ఉండు..



ప్రదీప్ మాచిరాజు, చంద్రిక రవి


హీరో ప్రదీప్ మాచిరాజు తన రెండవ చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'తో అలరించ డానికి రెడీ అవుతున్నారు. డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు.

మాంక్స్ అండ్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో దీపికా పిల్లి నాయికగా నటిస్తోంది.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, ఫస్ట్‌సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. క్రిస్మస్ సందర్భంగా మేకర్స్ ప్రదీప్ మాచిరాజు, చంద్రిక రవి నటించిన సెకండ్ సింగిల్ 'టచ్‌లో ఉండు..' సాంగ్‌ని విడుదల చేసారు.

ఈ పాటలో చంద్రిక రవి లైవ్లీ, కలర్‌ఫుల్ సెట్టింగ్‌లో ప్రదీప్ మాచిరాజుతో కలిసి డ్యాన్స్ చేస్తూ గ్లామర్‌ను యాడ్ చేసింది. ప్రదీప్ తన డైనమిక్ డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకున్నాడు. చంద్రబోస్ రాసిన మాస్ లిరిక్స్ అలరించాయి. లక్ష్మీ దాస, పి రఘు ఎనర్జిటిక్ వోకల్స్ ఈ పాటను ఫ్యాన్స్ అఫ్ మాస్ హిట్ చేశాయి. ఆకట్టుకునే రిథమ్, వైబ్రెంట్ డ్యాన్స్ మూమెంట్స్‌తో ఈ సినిమా థియేటర్లలో విడుదలకు ముందే మ్యూజిక్ సెన్సేషన్‌గా మారుతోంది అని చిత్ర బృందం తెలిపింది.

'డ్రింకర్ సాయి' రిలీజ్‌కి రెడీ



ధర్మ, ఐశ్వర్య శర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ జంటగా నటించిన సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ట్యాగ్ లైన్. ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మించారు. కిరణ్ తిరుమలశెట్టి దర్శకుడు. ఈ నెల 27న ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.

ప్రొడ్యూసర్ ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ,సినిమా బాగా వచ్చింది. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీవసంత్ మంచి సాంగ్స్ ఇచ్చారు. చంద్రబోస్ లిరిక్స్‌కు పేరొచ్చింది. ధర్మ, ఐశ్వర్య జోడి బాగుందంటూ రెస్పాన్స్ వస్తోంది. కథగా చూస్తే ఇందులో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి' అని తెలిపారు. 'ఏదో కమర్షియల్ ఎలిమెంట్స్ కోసం చేసిన సినిమా కాదు. మేం ఒక కథను నమ్మి జెన్యూన్‌గా తెరకెక్కించాం' అని డైరెక్టర్ కిరణ్ తిరుమలశెట్టి చెప్పారు. హీరో ధర్మ మాట్లాడుతూ, 'ప్రభాస్‌కి నేను పెద్ద అభిమానిని. ఆయన మాకు ఆల్ ది బెస్ట్ చెప్పి, ఈ సినిమా సక్సెస్ కావాలని మనస్ఫూర్తిగా చెప్పారు. ఇది నాకెంతో సంతోషాన్నిచ్చింది' అని అన్నారు.

అది దా సారు..



రామ్‌కిరణ్

రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం 'స:కుటుంబానాం'. హెచ్.ఎన్.జి సినిమాస్ పతాకం పై, హెచ్.మహాదేవ గౌడ, హెచ్.నగరత్న నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఉదయ్ శర్మ దర్శకుడు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా నుంచి 'అది దా సారు' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించిన ఈ పాటకు మణిశర్మ అద్భుతంగ కంపోజ్ చేశారు. ఈ పాటలో మేఘా ఆకాష్ లుక్ సరికొత్తగా కనిపిస్తోంది. ఈ పాట ఆద్యంతం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ పాటకి భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. బీట్‌కి తగ్గట్టుగా ఆయన డిజైన్ చేసిన స్టెప్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. భాను మాస్టర్‌కి ఈ సాంగ్ మంచి పేరు తెస్తుంది. ఈ సినిమాలో రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం, సత్య, శుభలేఖ సుధాకర్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.

రచయిత చిన్నికృష్ణకు మాతృవియోగం



చిన్నికృష్ణ

ప్రముఖ సినీ రచయిత చిన్నికృష్ణ ఇంట విషాదం నెలకొంది. ఆయన తల్లి లక్ష్మీ సుశీల (75) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు. ఆమె స్వగ్రామం తెనాలిలో అంత్యక్రియలు జరిగినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన్నికృష్ణకు తన తల్లితో అనుబంధం ఎక్కువ. అమ్మ ప్రేమ గొప్పతనాన్ని తెలుపుతూ ఆయన ఎన్నో కవితలు రాశారు.

ఎమోషనల్ థ్రిల్లర్



పూర్ణ

పూర్ణ ప్రదాన పాత్రలో పి19 ట్రాన్స్‌మీడియా స్టూడియోస్ పతాకంపై పటోళ్ళ వెంకట్ రెడ్డి సమర్పణలో సురేష్ రెడ్డి కొవ్వూరి నిర్మించిన ఎమోషనల్ థ్రిల్లర్ 'డార్క్ నైట్'. జి.ఆర్.ఆదిత్య దర్శకుడు. త్రిగుణ్ (ఆదిత్ అరుణ్), విదార్థ్, సుభాశ్రీ రాయగురు ముఖ్య పాత్రధారులు. నిర్మాత సురేష్ రెడ్డి కొవ్వూరి మాట్లాడుతూ, 'ఎమోషనల్ థ్రిల్లర్స్ 'అవును 1,', 'అవును 2' చిత్రాలలో పూర్ణ నటన అద్భుతంగా ఉంటుంది. వాటికి అతీతంగా ఇందులో ఆమె నటన హైలెట్‌గా నిలుస్తుంది. తమిళ రచయిత, దర్శకుడు జి.ఆర్.ఆదిత్య అతీంద్రియ అంశాలతో, ఊహించని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే విధంగా ఈ చిత్రాన్ని మలిచారు. మ్యూజిక్ డైరెక్టర్ మిస్కిన్ నేపథ్య సంగీతంతో థ్రిల్లింగ్ విజువల్స్‌కు ఊపిరి పోసారు. ప్రస్తుతం డబ్బింగ్ జరుగుతోంది' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.